సుమధుర మాలికలు

అబ్దుల్ కరీం
(టీచర్)



అబ్దుల్ కరీం (టీచర్)
కల్వకుర్తి
జిల్లా : మహబూబ్ నగర్

Designed & Printed at :
EXCELLENT XEROX
9866670582, 9885915566, 900084410

"నా మాట"

సుమదుర మాలికలు ఎందరో మహానుబావుల అనుభవాలు, సమాజ శ్రేయస్సును సంబందించిన సూక్తులు నా అనుభవాలు పద్యమాలికలు, సందేశాలు, పండుగల వివరములు, ఆయుర్వేద మూలికలు, హిందు మత సంప్రదాయం, ముస్లీం మత సంప్రదాయం, క్రైస్తవమత సంప్రాదాయం, హదీస్ వెలుగులు, మహానీయుల మంచిమాటలు, మస్ నూన్ దుఆయే మంచి పద్యాల భావనలు పత్రికల నుంచి సేకరించిన మంచి సందేశాలు సంగ్రహంగా వ్యాఖ్యానించాను జానపద మాలికలు, వివిద మతాల గురువు పూజా మందిరాలు, సామెతలు అన్ని మతాలు సమానం ఎవరిమతం వారికి ప్రియమైనది. అందరి దేవుడు ఒక్కడే ఎవరి మతాన్ని విమర్శించరాదు వారి వారి మతముల గురించి గొప్పలు చెప్పుకోవడం తప్పుకాదు మతమార్పిడి వారి వారి ఇష్టంపై ఆదార పడుతుంటుంది.

సమాజంలో మంచిని ఆశించి మార్పు రావలయునని "సుమదుర మాలికలు" మీ ముందు ఉంచినాను. దీనిని చదివి ఆచరించిన వారికి నా కృతజ్ఞతలు.

ప్రతులు : 1000
ప్రథమ ముద్రణ : జూన్ 2012
వెల : రూ. 20/-

అబ్దుల్ కరీం (టీచర్)
ఇంటినెంబర్ : 1-48/1
కల్వకుర్తి
జిల్లా : మహబూబ్ నగర్
Ph.No. 9440164079
9440106016

అంకితం

ఉపాధ్యాయుడనైన నేను మా తండ్రి గారి కోరిక మేరకు ఉత్తమమైన ఉద్యోగం ఉపాధ్యాయ వృత్తి చేపట్టాలనేదే, విద్య నేర్పించి ఉపాధ్యాయ వృత్తిని 35 సం॥ లు నిజాయితిగా చేయు అదృష్టం కలిగించిన మా తల్లిదండ్రులకు అంకితం

విషయసూచిక

S.No.	విషయము	పేజి నెం.
1.	సూక్తి మాలికలు	4
2.	మంచి మాటలు	14
3.	సుమదుర బావాలు	22
4.	మానవ సత్సంభందాలు	42
	హిందు సాంప్రదాయం	**44**
5.	గీతా సారం	44
6.	దైవ ప్రార్థన	45
7.	పండుగలు	46
8.	మహర్ధశ	51
9.	మత గురువులు	56
	క్రైస్తవ సాంప్రదాయం	**62**
10.	మానవుడు నాలుగు కోరికలు	62
	ఇస్లాం సాంప్రదాయం	**65**
11.	ఇమాన్ మరియు ఇస్లాం	65
12.	ఇస్లాం వెలుగు	65
13.	నమాజుల పట్టికలు	68
14.	రసూలే కరీం కి దుఆయే	73
15.	పండుగలు	74
16.	హజ్ యాత్ర	78
17.	ఫాతేహా, సూరాలు	85
18.	అధ్యాత్మిక స్థలాలు	87
19.	హదీస్ వెలుగు	104
20.	పద్య మాలికలు	105
21.	ఆయుర్వేద మూలికలు	121
22.	జానపద మాలికలు	126
23.	సామెతలు	134

బిస్మిల్లాహిర్రహ్మాన్ నిర్రహీం

(భగవంతుని పేరు స్మరించి మొదలు పెట్టడం జరుగుతుంది దయగలవాడు మరియు కరునామయుడు)

1. సూక్తి మాలికలు

- చక్కగ మాట్లడ దలుచుకున్నవాడు చక్కగ వినడం నేర్చుకోవాలి.
- నీవు ఎంత ఎత్తుకైన ఎదుగు, కాని ఇతరుల భుజాలపై కాళ్ళుంచి పైకి పోవద్దు
- ఉపాధ్యాయుడు తనింకా నేర్చుకుంటె తప్ప యధార్థంగా చదువు చెప్పలేడు.
- తనకైతాను విధ్యార్థి కాలేనివాడు ఎప్పటికి ఉపాధ్యాయుడు కాలేడు
- వాయువు, నీరు, వెలుగు వలె విజ్ఞానం అందరికి అందుబాటులో ఉండాలి.
- ఓటమి అనునది వాయిదాపడిన గెలుపు
- దయగల హృదయం దైవనిలయం.
- మనిషి తనవిధికి తానే అధిపతి
- మనలోని సహజ శక్తులే మన అనారోగ్యానికి నిజమైన ఔషదాలు
- దూరదృష్టి వున్నవాడే తనదారిని సరిగా గుర్తుపడతాడు.
- ఆసక్తి పరిశోదిస్తుంది జ్ఞానం కనిపెడుతుంది.
- పాండిత్యాన్ని పెంపోదించెదాని కంటె శీలాన్ని తీర్చిదిద్ద కలిగించే నిజమైన విద్య
- అందమైన భార్యనగవంటిది గుణవతి అయిన భార్య నిధి వంటిది.
- దైవ సృష్టిలో స్త్రీత్వానికీగల అనన్య ప్రాధాన్యత దేవి రూపంలో గోచరిస్తుంది.
- స్త్రీని అబలగా భావించే వాళ్ళు మూర్ఖులు అంతేకాక స్త్రీని కేవలం కామినిగా భావించే వాళ్ళు పరమ మూర్ఖులని చెప్పవచ్చు

- స్త్రీ మాతృమూర్తి దేవి రుపానికి ప్రపంచంలో ప్రతి చిహ్నాము అందుకే భరత మాతగా గుర్తించబడినది.
- స్నేహితులు, శత్రువులు, తోటి మానవులు అందరి పట్ల న్యాయంగా, ధర్మంగా సమానంగా ప్రవర్తించుట అన్ని సద్గుణాలలోను ఉత్తమ మైనది.
- వృత్తిని సాక్షాత్తు దైవంలా భావిస్తే ఆవృత్తే మిమ్మల్ని దైవం లాకాపాడుతుంది.
- ప్రేమ కావాలని అడగదు ఇస్తుంది ప్రేమ భాదలను సహీస్తుందే కాని ఎన్నడు ప్రతీకారాన్ని తలపెట్టదు.
- సుఖ సంతోషాలకు మూలం సుద్గుణమే కనుక సద్గుణ వంతుడవై ఉండు.
- మన ఆశలు అడియాశలైనపుడు మనం సహనముతో వ్యవహరించాలి.
- మనం నమ్ముకోవలసినది అదృష్టాన్ని కాదు శ్రమను
- జీవితం అదేపనిగా ఆలోచించేవారికి విషాదంగాను, హాయిగా అనుభవించే వారికి ఆనంద నిలయంగా కనిపిస్తుంది.
- ఎన్నిమతాలున్నా అసలైన మతం మానవత్వం మాత్రమే.
- తన సంపదను ఎలా వినియోగిస్తున్నాడో తెలుసు కొన్న తర్వాతనే ఆ సంపదను చూచి గర్వపడే వ్యక్తిని అభినందించాలి.
- కార్య సాధకులంటే ఏపనినైన మనస్ఫూర్తిగా చేసేవాడు.
- నీ ఆత్మ తప్ప నీకు మరో మంచి గురువు లేడు.
- మేధావి అంటే మరెవరోకాదు ప్రతి విషయాన్ని స్పష్టంగా చూడగలిగిన వాడే మేధావి.
- ఉత్తమ వ్యక్తిని రూపొందింప జేయడమే విద్యపరమార్గం.
- మనం విమర్శల ద్వార అభివృద్ధి చెందవచ్చు కాని ప్రశంసలవలన నాశనం అవుతాం
- మనిషి జీవితాంతం విద్యార్థిగానే ఉండాలి.

- సమస్తప్రాణుల సుఖ దుఖ్ఖ: లను తనవిగా తలచేజ్ఞాని మాత్రమే ఉత్తముడు.
- ప్రశంస వల్ల మంచివారు మరింత మంచి వారుగా చెడ్డవారు మరింత చెడ్డవారుగా మారుతారు.
- మన స్వభావము ప్రేమ కలదిగాను, క్షమించేది గాను, పరులను స్నేహమిచ్చి ఓదార్పు నిచ్చేదిగా ఎదుటివారి కన్నీరు తుడిచేదిగాను ఉండాలి.
- సజ్జనుల సాంగత్యం ఎంతముఖ్యమో వారిసలహాలను, సూచనలను పాటించడంకూడ అంతేముఖ్యం
- తన మతం ఒక్కటే సుస్థిరంగా నిలిచి ఇతర మతాలు నశించాలని బావిస్తే అలాంటి మందబుద్ధుల అవివేకానికి నా సంతాపాన్ని ప్రకటిస్తున్నాను.
- ఆత్మవిశ్వాసం ఆత్మాభిమానం లేని వాడు మనిషిగా ఎదగలేడు.
- ఈ ప్రపంచంలో ప్రతి జీవిభగవత్స్వరూపమని తెలుసుకోవాలి.
- దీనుల కోసం ఎవని మనసు క్షోభిస్తుందో అతడే మహాత్ముడు.
- సత్యం, పవిత్రత నిస్వార్థతలు ఉన్నవారిని అణగ దొక్కగల శక్తి ఎవరికి లేదు.
- వెయ్యి మంది పుజారులకన్న ఒక ఉపాధ్యాయుడు మిన్న
- ఓటమికి బయపడవద్దు గెలుపుకు గర్వపడవద్దు
- కీర్తివంతుడు అయినంత మాత్రమున ప్రతిభావంతుడు కాడు
- సత్యము తల్లి, జ్ఞానము తండ్రి ధర్మము తోడబుట్టినవాడు, దయస్నేహితుడు, శాంతి భార్య, క్షమ పుత్రుడు ఈ ఆరుగురు నాకు చుట్టములు.
- కుమారిని యైదేండ్ల వరకు భగవంతునిగా తదుపరి పదియేండ్లవరకు సేవకునిగా పదారవయేడు రాగానే స్నేహితునిగా చూడ వలయును.
- శిశువులు : 5 సం॥ నుండి 20 సం॥ వరకు విధ్యనభ్యసించును
- యవ్వనం : గృహస్థ సంసారం ముసలి తనంలో అధ్యత్మిక చింతన కలిగి ఉండాలి.

- ఉత్తమం కేతి (వ్యవసాయం) మద్యమం, వ్యాపారం కనిష్టీ చాకిరి, (ఉద్యోగం).
- వినయం ముందుకు పోవడానికి తోడ్పడుతుంది అంహంభావం వెనక్కితోస్తుంది
- ఒక మంచితల్లి వందమంది ఉపాధ్యాములతో సమానం
- శాంతంగా నిబ్బరంగా ఉండగలగడమే నిజమైన శక్తికి నిదర్శనం
- విలువలతో విధులను సద్గుణాలతో సంస్కారంతో మనిషి తనను తాను సింగారించు కోవాలి. ,
- నిజాయితీగా పనిచేసేవారికి కాలం అనకూలపడి తీరుతుంది.
- నిన్ను కన్న అమ్మను వదిలి రాతి బొమ్మలో అమ్మను కొలవడం వృథా.
- జీవితం సుఖ ధుఃఖాల అందాల కలయిక జీవితం అనేయుద్ధంలో గెలవడానికి ధైర్యాన్ని మించిన ఆయుధం లేదు.
- అహంకారం గర్వం మనిషి పతనానికి దారి తీస్తుంది.
- వంచన మోసాలకు తావులేని జీవనం సత్యానిష్ఠతో కూడని ధార్మిక జీవనం తపస్సుకంటె ఎన్నో రెట్లుమిన్న
- ధ్యానం వలన దైవంతో సంబంధం పటిష్ట మవుతుంది స్మరణవల్ల మనసు ప్రశాంతంగా ఉంటుంది.
- ఆకలితో ఉన్నవ్యక్తిని ఆదుకోవడం భగవంతుని సేవతో సమానం వ్యక్తి ఇతరుల యెడ ఔదార్యం కలిగి ఉండాలి.
- ఉపాధ్యాయుడు నిరంతరం విద్యార్థిగా ఉండాలి.
- ఉత్తమవ్యక్తిత్వాన్ని రూపొందించేదే ఉత్తమ విద్యా
- విద్య అంటేనే దేహనికి వ్యాయం మనసుకు సంతోషం
- విద్య సుఖంలో ఆభరణం వంటిది కష్ట కాలంలో రక్షణ వంటిది.
- శ్రమ నీ ఆయుధం అయితె విజయం నీ బానిస అవుతుంది.

- తక్కువ మాట్లాడడం ఎక్కువపని చేయడం ఉత్తముల లక్షణం
- ప్రజల అవసరాలకు, ఆశయాలకు తగినట్లుగా ఉండేదే అసలైనవిద్య
- పంచిపెట్టినకొద్ది పెరిగేది మంచి తనం ఒక్కటే
- విద్యనుదాచుకోవద్దు పదిమందికి పంచు అది మరింత రాణిస్తుంది.
- ప్రపంచంలో అన్ని భాషలు గొప్పవేకాని మాతృభాష అన్నిటి కంటె గొప్పది
- శాంతంగా నిబ్బరంగా ఉండగలగడమే నిజమైన శక్తికి నిదర్శనం
- విలువలతో విదులలో సద్గుణాలతో, సంస్కారంతో మనిషి తనను తాను సింగారించుకోవాలి.
- నిజాయితీగా పనిచేసే వారికి కాలం అనుకూలపడి తీరుతుంది
- నిన్ను కన్న అమ్మను వదిలి రాతి బొమ్మలో అమ్మను కొలవడం వృదా
- మనిషి మనసులో వినయం ఎంత పెరిగితే జీవితం లో అంత ఎదుగ గలుగు తాడు
- మనకు ఏమి తెలియదను కొని ప్రయత్నించడమే విజ్ఞానికి రాచబాట
- జీవితం సుఖదు:ఖాల అందాల కలయిక, జీవితం అనేయుద్ధంలో గెలవడానికి ధైర్యాన్ని మించిన ఆయుదం లేదు.
- ఇంద్రియ వ్యామోహం, ఎంతటి విద్వాంసుడీకైన తప్పకుండా లాగిపడేస్తుంది. నిగ్రహసాధనకై ప్రయత్నించాలి.
- అనారోగ్యమైన సెక్స్ వల్ల శారీరక మానసిక ఒత్తిళ్ళు పెరిగి సామాజిక సమస్యలు వస్తాయి వాటితో పాటు హెచ్ఐవి హెపటైటిస్ వంటిజబ్బులు రావచ్చు.
- తాను చేయవలసిన పనిని సరిగా చేయనిచో తనకు రావలసినది సరిగా రాదు
- ఇంటికి వచ్చిన శత్రువైనను తగిన విదముగా అతిథి సత్కార్యము చేయవలయును, శరణుకోరి వచ్చిన వారికి అతిథి సత్కారము మరింత ప్రయత్నం చేయవలయును.
- విద్యతో సమానమైన నేత్రము లేదు. సత్యముతో సమానమగు వ్రతము లేదు. కోరికలతో సమానమైన సుఖములేదు.

- మనిషి ఇతరుల తప్పులపై దృష్టి సారిస్తాడు కాని తాను చేసే తప్పులను గుర్తించడని చెప్పడానికి ఈసామెత "అన్నిటిని చూసేకన్ను తనను తాను చూసుకోలేదు".
- ఇష్టమైన వృత్తిని చేపట్టడం అందరికి సాధ్యం కాకపోవచ్చు కాని చేపట్టిన వృత్తిని ఇష్టంతో శ్రమ చేస్తే గుర్తింపు తప్పక లభిస్తుంది.
- మానవునకు రూపం అలంకారం, రూపానికి గుణం అలంకారం, గుణానికి జ్ఞానం అలంకారం, జ్ఞానానికి సహనం అలంకారం.
- ఆలోచింపకుండ పలుకరాదు. బాగుగా ఆలోచించి చెప్పవలయును అందున మనం చెప్పనది ఎక్కడ ఫలవంతమగునో అక్కడే చెప్ప వలెను
- ఆకాశానికి అలంకారం చంద్రుడు, స్త్రీలకు అలంకారం భర్త, భూమికి అలంకారం రైతు ప్రతిమానువునికి అలంకారం చదువు
- లోకంలో అత్యాశతో సమానమైన రోగం లేదు క్రోదంతో సమానమైన శత్రువు లేదు దారిద్ర్యం వంటి దు:ఖం లేదు జ్ఞానం కంటే మించిన సుఖం లేదు
- మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే సంతృప్తి ఉండాలి. సంతృప్తిగా ఉండాలంటే కోరికలను నియంత్రించు కోవాలి.
- కొందరు కొన్ని అలవాట్లు మానుకోవాలనుకుంటారు కాని మనసు వాటిపైనే లాగు తుంటారు. అలాంటి. సందర్భములో ఏదైనా ఒక ఉపయోగ కరమైన పనిలో మనసు లగ్నం చేస్తే వేరే ప్రలోభాలకు లొంగకుండా ఉండవచ్చు.
- మానవ జాతిని మార్చాలని ప్రతివారు చుస్తారు కాని తమను తాము మార్చు కోవాలని మాత్రం చూడరు.
- ఏ పరిస్థితులలో ఉన్న నీ కర్తవ్యం నీకు గుర్తుంటే జరుగవలసిన పనులు అవే జరిగి పోతాయి
- ఉదయం ఆలోచించు మధ్యాహ్నం ఆచరించు రాత్రినిదురించు
- ఆత్మవిశ్వాసం లేకపోవడమే అపజయాలెన్నింటికో ప్రదానకారణం

- జయాప జయాలి రెండు కాళ్ళవంటివి కాళ్ళు కదిపి తేనే ముందుకు పోవాడానికి జయాప జయాలు తప్పని సరి
- ఆరోగ్యముతో జీవించి యుండగానే భగవంతుని ద్యానించడం అలవరచుకోవాలి.
- మేడి పువ్వులనైన గానవచ్చును. తెల్లకాకి నైన గానవచ్చును నీళ్ళలోపల చేపల యడుగునైన గొనవచ్చును స్త్రీలయొక్క హృదయం తెలియరాదు.
- భార్యావియొగమును, జనులచే అపవాదమును ఋణశేషమును చెడ్డవాని వద్ద కొలువును, దారి ద్ర్యకాలమందు స్నేహితులును వచ్చుటయు నీయైదును శరీరమును నిప్పులేకయే దహించును
- ఆయుష్షు ద్రవ్యము ఇంటిగుట్టు మంత్రము, ఔషదము సంగమము దానము, మానము, అవమానము, ఈ తొమ్మిదియును బుద్ధి మంతులగు వారిచే ఒరులకు దెలియనీయక దాచదగినవి.
- పరులను దూషించువాడు కృషి (పని) చేయనివాడు అతిలోభము గలవాడు దీర్ఘ క్రోదముగల వాడు వీరునలుగురు కర్మచండాలురు వీరికంటె జాతిచండాలురు ఉత్తములు.
- పుత్రుని మైదేండ్లవరకు రాజువలె పిమ్మట పదేండ్ల వరకు దాసునివలె పదియా రెండ్ల మొదలుకొని స్నేహితుని వలె చూడవలయును.
- కుల విద్యవలన జీవనము సేయుట ఉత్తమం, కృషి వల్లను వర్తకము వల్లను జీవించారు మద్యమము, కొలువు గొలిచి జీవించుట అధమము దొంగతనము చేత జీవించుటకంటే చావుమంచిది.
- విద్య వివేకం బావిలోని నీళ్ళవంటివి వాడిన కొద్ది ఊరుతూ ఉంటాయి.
- ఎవరైతే తమస్వార్థమును విడిచిపెట్టి ఇతరుల పనిని చేయుదురో వారు ఉత్తములు తమ స్వార్థమును చూచు కొనుచు ఇతరుల పనిని పూర్తి చేయువారు మద్యములు తమ స్వార్థము కొరకు ఇతరుల పనిని నాశనము చేయువారు రాక్షసులు (అధములు) కాని ఏ ఉపయోగము లేకుండా ఇతరుల పనిని నాశనము చేయువారు ఎవరో తెలుసు కొన లేకున్నాము

- ఎవరికి విద్య, తపస్సు, దానము, జ్ఞానము శీలము గుణము మరియు దర్మము లేదో వారు మానవరూప ములో నున్న మృగాలు.
- విద్యతల్లివలె రక్షించును, తండ్రి వలె హితమును కలిగించును, భార్యవలె దు:ఖమును పోగొట్టి ఆనందమును కలిగించును, ధనమును ఇచ్చును దిక్కుల యందు కీర్తిని వ్యాపింప జేయును.
- నిరంతరం వ్యవసాయం చేయటంవలన కరువు ఉండదు, జపం చేయుటవలన పాపం ఉండదు మౌనంగా ఉండుట వలన తగవులు ఏర్పడవు మేల్కొని ఉండుటవలన భయం ఉండదు.
- ఋణశేషం, శత్రుశేషం, అగ్నిశేషం ఉండరాదు.
- ఒకరు మరొకరికి హాని చేస్తుంటే చూసి నవ్వడం చాలతేలిక ఆదేహాని తనకు జరిగితే భరించడం చాలకష్టం నిరంతరం నేర్చుకుంటూ ఉంటే తప్ప ఉపాధ్యాయుడు నిజంగా మరొకరికి విద్యనేర్పలేడు.
- అన్ని వ్యాపారాలు నమ్మకాల మీద లేక ఊహగానాల మీద నడుస్తాయి వాస్తవాలకు అనుగుణంగ నడవవు
- ఆచార్యులకు అభివాదము చేయుచు ప్రతినిత్యము పెద్దలకు సేవచేయడానికి ఆయుస్సు, యశస్సు బలము వృద్ధి చెందును
- నిత్యం తల్లి, జ్ఞానం తండ్రి ధర్మము తోడబుట్టినవాడు దయస్నేహితుడు శాంతి భార్య క్షమా కుమారుడు ఈ యారుగురు బందువులు
- శరీరము అనత్యము సంపద శాశ్వతము కాదు, మృత్యువెల్లప్పుడు దగ్గర నుండును కాబట్టి ధర్మసంగ్రహమే చేయదగినది
- దనా పేక్షకలవారికి గురువు బందువులు లేరు కామాతురులకు నెఱవు సిగ్గులేదు, విద్యాపేక్షగలవారికి సుఖమును నిద్రయును లేదు. ఆకలి గొన్న వారికి రుచి పక్వములు లేవని తెలియవలెను.
- ఈ లోకంలో చెడ్డ కుమారుడు ఉంటాడు కాని చెడ్డతల్లి ఉండదు.

- మౌనంగా ఉన్నప్పుడు పోట్లాట ఉండదు
- సాహిత్యం సంగీతం, మొదలైన కళలు లేని వాడు తోక కొమ్ములు లేనటువంటి పశువు
- సత్సాంగత్యము బుద్ధిమాంద్యమును తొలగించును, మాటల యందు సత్యమును నింపును గౌరవమును కలిగించును, పాపములను తొలగించును దిక్కుల యందు కీర్తిని వ్యాపింపచేయును అనగా సత్యం గత్యము సర్వార్థ సాధకమని భావము.
- లోభముతో (ఆశతో) కూడి యున్న మానవుడు తల్లిని, తండ్రిని కుమారుని సోదరుని స్నేహితుని, యజమానిని సహోదరుని కూడ చంపగలడు.
- ఆటంకాలకు శ్రమకు భయపడి నీచులు ఏకార్యమును మొదలు పెట్టరు. కార్యాన్ని మొదలు పెట్టి నిఘ్నలు కలిగితే వదిలేస్తే వారు మధ్యములు ధీరులు తెలివిగలవారు కాబట్టి ఎట్టివిఘ్నులు కలిగిన ధైర్యంతో గొప్ప ప్రయత్నం చేసి మొదలు పెట్టినదానిని వదలక పూర్తి చేస్తారు.
- బుద్ధిమంతులైన వారు పర స్త్రీలను తల్లులవెలను, పరుల సంపదను మట్టి పెల్లలవలే చుస్తారు.
- పట్టుదల అన్నికష్టాలను జయిస్తుంది అందుకే ప్రతిమనిషికి పట్టుదల ఉండాలి అప్పుడే ఆవ్యక్తి అనుకున్నది సాదించగలుగుతాడు.
- ఇతరుల చెప్పుడు మాటలు విని నమ్మిన వారికి హాని తలపెట్టడం మూర్ఖత్వం ఎదుటివారిని మర్యాద పూర్వకంగా పలకరించడం వారికి గొప్పగౌరవాన్నిచ్చి మాట్లాడడం సంస్కారవంతుల లక్షణం అలాగే ఎవరైన మనకం సహయపడినపుడు కృతజ్ఞత పూర్వకంగా చిరునవ్వుతో ద్యాంక్స్ అన్నచో అదివారికెంతో సంతోషానిస్తుంది - మానవునకు వస్త్రము, శరీరము వాక్కు విద్య, వినయము అను 5 వకారాలతో మానవునకు గౌరవం నీయగలవు
- ఆమరణ సమయములో తల్లి, భార్య కుమారుడు స్నేహితుడు బందువు ఎవరునూ సహాయపడరు కేవలము ధర్మ మొక్కటే మిగిలి యుండును.
- బుద్ధి హీనుడు కూడ బుద్ది మంతుని స్నేహం వలన తన బుద్ధిహీనతను పోగట్టుకొని బుద్ధిమంతుడు కాగలడు

- చెడ్డ నడవడి కలవాడు లంచం తీసుకునే బుద్ధికలిగి ఉంటాడు గర్వంతో తమ అవసరాలకు వచ్చిన వాటిని చుట్టుతిప్పుకుంటాడు భవిషత్తులో ఈయనకు అవమానాలు తప్పవు.
- సజ్జనుడు తాను ఇతరుల వల్ల మానసిక వేదన పొందిన ఇతరులకు కీడు తలపెట్టుడు తిరిగివారికి వెంటనేమేలు నేచేకూర్చుతాడు మంచిగందపు చెక్కను అరగదీసినపుడు అది అరిగి పోతుంది అరిగిపోయినప్పటికి తనపరిమళాన్ని చల్లదనాన్ని వెదజల్లి జనులకు సంతోషాన్ని కల్గిస్తుంది.
- అన్నిమాతాలపట్ల సాంప్రదాయాల పట్ల విశ్వాశాల పట్ల మనం సమానమైన గౌరవం కలిగి ఉండాలి ఇతర మతవిశ్వాశాలు కలిగిన వాళ్ళను మన స్వంతసోదరుల వలే ప్రేమించాలి. ఇతరులు మనను ఏవిదంగా గౌరవించాలని భావిస్తామో అదే విదంగా మనము ఇతరులను గౌరవించాలి.
- సరళజీవనాన్ని ఉన్నతమైన ఆలోచనా విదానాన్ని అలవరచుకుందాం అధికవ్యయాన్ని వారిద్దాం మితవ్యయాన్ని పాటించుదాం. మనకంటె దురదృష్టవంతులైన పౌరులతో మనకున్న దాన్ని పంచుకుందాం.
- ఒక అవకాశము చేజారిపోతే కన్నిళ్ళు పెట్టుకోకు నీదృష్టి స్పష్టంగా ఉండేటట్లు చూసుకుంటే మరోక అవకాశం చేజారి పోకుండా ఉంటుంది చిన్నభాదలేకుండా ఆనందమే ఉండదు
- మృదువుగా తీయగా మాట్లాడండి మహత్ముల సత్సంగాత్యములో జీవించండి మితముగా భుజించండి మీ యొక్క ఆరోగ్యముపట్ల శ్రద్ధ వహించండి విశ్వమానవ సౌభాతృత్వము వహించి సోదరభావము పెంచుకోండి చిన్నగ మాట్లాడండి
- రహస్యముగా దాచుకొన్న ధనం, విద్య, మానవులకు అందం విద్య ఆది కీర్తిని సుఖాన్ని ఇస్తుంది విద్యయే గురువు విదేశాలలో బందువు దైవం భూమ్మిద విద్యకు సాటి అయిన ధనం లేదు పాలకుల చే పూజింప బడేది విద్య విద్యరాని వాడు వ్యర్థుడు.

2. మంచి మాటలు

- అందరిలోనూ మంచినే చూడడం మనం నేర్చుకుంటే మనలోని మంచి పెరుగుతుంది.
- అత్యాశకు పోకుండా చేయాల్సింది చేసే వాడు సంతోషంగా ఉంటాడు.
- అనుభవం ఉంటేనే గొప్పవాడు కాదు దాన్ని వినయోగించే తీరును బట్టి గొప్పవారు అవుతారు
- అనుభవం వలన వచ్చిన జ్ఞానమే అసలైన జ్ఞానం
- అవకాశాలు నీ కోసం అగవు నీవే వాటిని చేజిక్కించు కోవాలి.
- అవును, కాదు అనడం కష్టం చూద్దాం అనడం సులభం
- ఆడంబరాలకు పోవద్దు ఉన్నవాటిని పోగొట్టుకొని లేనివాడివిగా మారోద్దు
- ఆనందం పంచుకుంటే పెరుగుతుంది విచారం పంచుకుంటె తగ్గుతుంది.
- ఆనందంతో చిరునవ్వుతో కష్టాన్ని ఎదురించే వాడే ఘనుడు.
- ఆషామాషీగా ఎక్కువ చదవడం కన్న ఆలోచనాత్మకంగా కొద్దిగా చదవడం మిన్న
- ఇతరులకోసం జీవించే వారే నిజంగా జీవించి ఉంటారు.
- ఇతరులనుండి నీవు ఏమి ఆశిస్తావో దానినే నీవు ఇతరులకు చేయడం నిజమైన మానవ ధర్మం
- ఇతరులు మనం చెప్పినట్లు చేయాలని ఆశించడమే మనం చేసేమొదటి తప్పు
- ఉదారస్వభావులు తాము సంపాదించినది తామే అనుభవించక ఇతరుల కోసం కొంతనైనా వినియోగిస్తారు.
- ఎంతకాలం జీవించామన్నది కాదు లెక్క ఎంత గౌరవంగా, ఎంత సంతోషంగా జీవించామన్నది లెక్క

- ఎప్పటిపని అప్పుడు పూర్తి చేసుకుంటే మనసు ఉత్తేజపడుతుంది మరోపనికి కార్యోన్ముఖుణ్ణి చేస్తుంది.
- ఎప్పుడు ఒకరికి ఇవ్వడం నేర్చుకో అంతేకాని తీసుకోవడం కాదు అలాగే ఒకరికి సేవ చేయడం నేర్చుకో అంతేకాని ఒకరి పై పెత్తనం చేయడం కాదు.
- ఎప్పుడు మీ సొంత విషయాలే చూచుకో కండి ఇతరుల విషయాల్ని కూడకాస్త చూడండి
- ఎవరికి సహాయం చేయకపోయిన ఫరవాలేదు కాని ఎవరికి అపకారం తలపెట్టకు
- ఎవరూ నీకు ప్రావీణ్యాన్ని సంపాదించి పెట్టలేరు నీకై నీవేదాన్ని సంపాదించు కోవాలి.
- ఏ ఆదర్శాలనైతే పెట్టు కుంటావో అవి ఆచరణ యోగ్యమైనవిగా ఉండాలి.
- ఏ వృత్తిలోనైన విజయాన్ని సాధించడం శక్తి సామర్థ్యం తెలివి తేటలు ఆధారపడి ఉంటాయి.
- ఏదైన దురలవాటును వీలైనంత త్వరగా వదిలించు కోకపోతే అది అవసరంగా మారుతుంది.
- ఏదైన మంచి సాదించాలను కొన్నప్పుడు శ్రమించేభావం విమర్శలను భరించే సహనం ఉండాలి.
- ఏమి సహాయం చేయకపోవడం కంటే ఎంతోకొంత సహాయం చేయడం మేలు
- ఒక అబద్ధాన్ని కాపాడటానికి అనేక అబద్ధాలు ఆడవలసి వస్తుంది.
- ఒక వయసు దాటాక, నోటి కేది ఇష్టమో కడుపుకది కష్టం
- ఒక్కసారి నమ్మకాన్ని వమ్ము చేసిన వాడిని ఇంకెప్పుడూ నమ్మకు
- ఓటమి అనేది కృంగిపోవలసినది కాదు. మరింత మెరుగైన స్థితికి చేరుకోవడానికి పనికి వచ్చె నిచ్చెన అది.
- కష్టనష్టాలకు భయపడరాదు. అవి అప్పుడప్పుడు ఎదు రౌతుంటాయి

- కష్టాలను చిరునవ్వుతో ఆనందంతో అనుభవించడంలోనే నిజమైన ఆనందం అనుభూతి ఉన్నాయి.
- కాలం ఆగదు కనుక ఉన్నప్పుడే ఉపయోగించు కోవాలి.
- కొంతలోక జ్ఞానం, కొంత ఓర్పు కొంత హస్యచతురత ఉంటే ఈ జీవితంలో మనం ఎంతగానో సంతోషంగా ఉండవచ్చు.
- కొద్దిపాటి నిర్లక్ష్యం కూడ ఒక్కొక్క సారి పెద్ద పెద్ద సమస్యలను సృష్టిస్తుంది.
- కోపంగా ఉన్నప్పుడు నీవు ఏపని చేయవద్దు. అప్పుడు అన్ని పొరపాట్లె చేస్తారు.
- కోరకుండానే పరులను కష్టాలలో ఆదుకోవడం ఉత్తముల స్వభావం.
- గర్వం శత్రువుల్ని పెంచుతుంది మిత్రుల్ని పారద్రోలుతుంది.
- గొప్ప సంపద కంటే మంచి పేరునయం
- చక్కగా ఆలోచించడం, మితంగా మాట్లాడటం మితంగా తినడం అలవర్చుకోవాలి.
- చక్కగా మాట్లాడ దలచు కున్న వాడు ముందు చక్కగ అనడం నేర్చుకోవాలి.
- చాలమంది డబ్బును తెలివిగా సంపాదిస్తారు మూర్ఖంగా ఖర్చు పెడతారు.
- చుట్టు ఉన్న చీకటిని నిందిస్తూ కూర్చోకు చిరుదీపం వెలిగించు.
- చెడ్డ మిత్రులకన్నా మిత్రులు లేకపోవటమే నయం
- చేయ కుండానే చేశాననేవాడు అధముడు, కొద్దిగా చేసి కొండంత చేశానని చెప్పేవాడు గర్వపోతు. ఎంతో చేసి కొంచెమే చేశానని చెప్పేవాడు సజ్జనుడు.
- చేసేమంచేదో ఇప్పుడే చేసెయ్ తిరిగి అవకాశం రాకపోవచ్చు
- జన్మనిచ్చిన తల్లిదండ్రులను పూజనీయులుగా చూడలేని వారు దైవారాధన చేయడం శుద్ధ దండుగ
- జీవితం ఒక తరంపాటే ఉంటుంది మంచి పేరు చిరకాలం ఉంటుంది.
- జీవితాన్ని ఇచ్చిన తల్లిదండ్రులకు జ్ఞానవంతునిగా చేసిన ఉపాధ్యాయులకు మించి గౌరవించ తగిన వారు లేరని తెలుసుకో

- డబ్బు మీద అమిత ప్రేమ అన్ని అనర్థాలకు మూలం
- డబ్బుతో ఏమైన చెయ్యగలం అనకొనేవాళ్ళు డబ్బు కోసం ఏమైన చేస్తారు.
- తనకై తాను మంచి విద్యార్థి కాలేని వాడు ఎన్నటికి మంచి ఉపాధ్యాయుడు కాలేడు
- తప్పులైతే అందరుచేస్తారు-త్యాగాలు మాత్రం కొందరే చేస్తారు.
- తెలియని దానిని తెలిసినట్లు నటించబోకు
- తెలివిగల వ్యక్తికి తప్పనిసరిగా ఎల్లప్పుడు ఉండేలక్షణం ప్రతివిషయాన్ని తెలుసుకోవాలనే ఆతృత
- తెలివైన నమ్మకమైన మిత్రుని కంటే మంచి సంబంధమేది లేదు.
- తోటి వారితో మంచిగా జీవించు నీ మంచితన్నాన్ని తోటి వారికి పంచు మంచి తనం నిన్ను ఎల్లప్పుడు కాపాడుతుంది.
- దేనినైన ఆశించబోయే ముందు అందుకు కావలసిన అర్హతను సంపాదించుకో
- నిజం చెప్పడానికి ఎంతో దైర్యం ఉండాలి అలాగే నిజం ఒప్పు కోవడానికి కూడ అంతకు మించిన దైర్యం ఉండాలి.
- నిజాయితీతో కూడిన శ్రమలోనే గౌరవం ఉంది.
- నిరంతర కృషి అడుగు జాడలలోనే అదృష్టం నడిచి వస్తుంది.
- నీ తప్పును నీ తెలివి తక్కువ పనులను నీ ముందు ని వేదించు వాడేనిజమైన స్నేహితుడు.
- నీ మెదడులో ఉన్నదాన్ని ఆచరణలో పెట్టెశక్తినే మహామేదస్సు అంటారు.
- నీకు సహాయం చేసిన వారికి కృతజ్ఞతలు చెప్పడం మరిచిపోకు
- నీ కోసం వచ్చే వ్యక్తులకోసం నిర్ధిష్ట సమయం పాటించక పోవడమంటే అది నీ నిజాయితీ లేనితనానికి నిదర్శనం.
- నీతిగా సంపాదించు మంచి కొరకు వినియోగించు

- నీవు అధికారివైతే అప్పుడపుడు చూచి చూడనట్లు ఉండు. సేవకుడివైతే వినీవిననట్లు ఉండు.
- నేటి పనిని రేపటికి వాయిదా వెయ్యొద్దు
- నేను ఒక్కడ్ని ఏమి చేయగలనని చేతులు ముడుచుకొని కూర్చోవటం కంటే ఎదో కొంచెం చేయ్యగల్గితే అదే సంఘానికి కొండంత కావచ్చు.
- నేర్చుకోడానికి వయసు ఎప్పుడు అడ్డురాదు.
- పని మూడు రుగ్మతలను నిర్మూలిస్తుంది అవి విసుగు, దుర్గుణం, దారిద్ర్యం
- ప్రాణం కన్న ప్రియమైనది ఈ లోకంలో మరేదీ లేదు. మానవుడైన వాడు తన ప్రాణాన్ని ఎంత ప్రేమగా చూసుకుంటాడో ఇతరుల పట్ల కూడ అంతే ప్రేమగా ఉండాలి.
- పిల్లలకు తల్లి దండ్రులిచ్చే అతిపెద్ద బహుమానమెమిటంటే వారిద్దరు అన్యోన్యంగా ఉండటమే.
- పువ్వులోని సువాసన మనిషిలోని ప్రతిభ ఎంత దాచిన దాగదు.
- పుస్తకం మొత్తం తొందర తొందరగా చదివేకంటె అర్థం చేసుకొని అరపేజి చదవడం మేలు.
- పొదుపు సకల సద్గుణాలకూ మూలం
- ప్రేయసీ ప్రియులు తమని తామేకాక మరెన్నో ప్రేమించినపుడే వారిరువురి ప్రేమ చిరస్థాయిగా ఉంటుంది.
- బద్దకస్తుడు తినేందుకు జీవిస్తాడు విజ్ఞుడు జీవించేందుకు తింటాడు
- బాధ అనుభవించిన వారే జాలిచూపగలరు.
- బిడ్డ ఎడ్పువిని తల్లి ఎలా పరుగెడుతుందో ప్రజలు ఆపదల్లో ఉన్నప్పుడు నాయకులు అలా పరుగెత్తాలి వారే నిజమైన ప్రజా సేవకులు.
- మంచి మనిషి ఆలోచన ఎప్పుడువృధాకాదు

- మనకు ఇష్టంలేని వ్యక్తులను గురించి ఆలోచించేందుకు నిమిషం కూడ వృధా చేయవద్దు
- మనల్ని నమ్మిన వారిని మోసగించడం పాపం కంటెదారుణం.
- మనసు పసిపిల్ల వంటిది కారణం చూసిందల్లా అది కావాలంటుంది.
- మనిషి ఎలాంటివాడో తెలుసుకోవాలంటే అతనికి అధికారం ఇయ్యి
- మనిషి జ్ఞానం కోసం అన్వేషించాలి తప్ప జ్ఞానం అతనికోసం అన్వేషించదు
- మనిషి రెండు విషయాలను దాచిపెట్టలేడు. ఒకటి తాను తాగి ఉన్నవిషయాన్ని రెండు తాను ప్రేమించిన విషయాన్ని
- మనిషికి అవసరంలో ఆదుకున్న మిత్రుడికన్న ప్రియమైనది ఏది ఉండదు.
- మనష్యుల మధ్య మనష్యులకోసం బ్రతకడమే మంచితనం
- మాట ఇవ్వటానికి తొందరపడవద్దు ఇచ్చినమాట నెరవేర్చటానికి వెనుకడవద్దు
- మానవుడికి జ్ఞానం నాలగు రకాలుగా సంప్రాప్తమవుతుంది, ఒకటి గురువు భోదన ద్వార, రెండు తనంతట తాను తెలుసు కోవడం ద్వార మూడు సహచరుల ద్వార నాలుగు అనుభవం ద్వార
- మానవుడు ఆరంగుళాల నాలుకను అదుపులో వుంచుకోలేక ఆరడుగుల శరీరాన్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారు
- మానవుడు కృషిచేసి అభివృద్ధి చెందడానికి పుట్టాడుకాని సోమరితనంతో ఎందుకు కొరగాకుండా పోవటానికి కాదు.
- మానవుని కష్టాలన్నిటికి కారణం అతని అజ్ఞానం క్రమ శిక్షణ రహిత్యం
- మీతండ్రి తాతల నుంచి వారసత్వంగా వచ్చిన దాన్ని నువ్వు మళ్ళీ సంపాదించక పోతే అదినీకు దక్కదు
- మీకు వీలయినంత వరకూ ఎప్పుడు చిరునవ్వులు చిందిస్తూ ఉండండి. అది కారుదౌక అయిన ఔషదం.
- మూర్ఖుని ప్రశంసలకన్నా బుద్ధి మంతులు మందలింపుమిన్న

- మేధావి అంటే మరెవరో కాదు. ప్రతిచిన్న పెద్దవిషయాన్ని స్పష్టంగా చూడగల వాడే మేధావి.
- యువకుడిగా ఉన్నప్పుడు ఏమీ నేర్చుకోని వ్యక్తి వృద్ధు డయ్యాక విచారించాల్సి ఉంటుంది.
- యోగా అంటే శరీరాన్ని శక్తిమయం జీవితాన్ని ఆసక్తిమయం చేసుకోవటమే
- యౌవనం సంపూర్ణ ఆనంద సంభరం వృద్ధాప్య సంపూర్ణ జాగ్రత్తల సమాహారం
- రహస్యం నీకు బానిస పెదవి దాటనంత వరకే
- వచ్చిన వాడు మిత్రుడైనా, శత్రువైనా, చిరుదరహాసం తో స్వాగతం పలకడం ఉత్తమలక్షణం.
- వయస్సులో ఉన్నపుడే మంచి పనులు చేయి ఆలస్యం అయితే కాలం నీచేతిలో ఉండదు.
- విజ్ఞానం సంపాదించువారు ధన్యులు. బంగారంను సంపాదించటం కంటే విజ్ఞానలను సంపాదించడం మంచిది.
- విద్య అనేది శాస్త్రాలను వివరించేందుకే పరిమితం కారాదు. ఒకపరిపూర్ణమైన మానవుని తీర్చిదిద్దేది అసలైన విద్య
- విద్యవల్ల వినయం, వినయం వల్ల వ్యక్తిత్వం, వ్యక్తిత్వం వల్ల ధనం, ధనం, వల్ల ధర్మం ధర్మంవల్ల సుఖం వరుసగా లభిస్తాయి.
- విద్యార్జన జ్యోతివంటిది అదిప్రతిదాన్ని రాణింపజేస్తుంది
- విధుల నిర్వాహణ మార్గమే పేరు ప్రతిష్టల సంపాదనకు దారి తీస్తుంది
- వినయ సంపన్నుడైనవాడు తనను గురించి తానుఎప్పుడు చెప్పుకోడు.
- విమర్శప్రేమ పూర్వకమైనదై ఉండాలి.
- వివాహ వార్షికోత్సవమంటే ప్రేమ విశ్వాసం భాగస్వామ్యం సహనం, ఓర్పుల సంగమాన్ని పండుగ చేసు కోవడమే.
- వివాహం విటమిన్ల వంటింది. దైనందిన అవసరాలను వాటిద్వార భర్తి చేస్తాం

- వివేకం కలవాడు ముందు ఆలోచించి తర్వాత మాట్లాడుతాడు. అవివేకి ముందు మాట్లాడి తర్వాత ఆలోచిస్తాడు
- వివేకి సలహాల కోసం చూస్తే మూర్ఖుడు పొగడ్తల కోసం పడిచస్తాడు.
- శ్రమతో సంపాదించిన సంపదను అను భవించడమంత మాధూర్యం మరోకటి లేదు.
- సంతృప్తి పడే వ్యక్తి ఎన్నటికి పేదవాడు కాడు అలాగే అసంతృప్తి చెందే వ్యక్తి ఎన్నటికి సంపన్నుడు కాలేడు.
- సంపద ఉప్పునీరు లాంటిది. ఎంత తాగితే అంత దప్పిక పెరుగుతుంది.
- సక్రమ మార్గంలో చేసిన పని ఏదైనా సత్ఫలితాలను ఇవ్వకుండా ఉండదు.
- సజ్జనులు ఏది న్యాయమో చూస్తారు అల్పులు ఏది లాభమూ అని ఆలోచిస్తారు
- సరిగా చేయని పనిని రెండోసారి చేయాలి
- సహాయం చేస్తే మరిచిపో సహాయం పొందితే గుర్తుంచుకో
- సిగ్గు పడాల్సింది నేరం చేసినప్పుడు శిక్ష అనుభవించేటప్పుడుకాదు
- సోమరితనం కనిపించని పెద్ద అంటు రోగం వంటిది దాన్ని దరి చేరనీయకు
- స్నేహం ఆనందాన్ని పెంచుతుంది, విచారాన్ని పంచుకుంటుంది.
- స్నేహితుణి నిలుపుకోడానికి, శత్రువుని జయించడానికి మాత్రమే మోసాలు చేయి స్వార్థం ఒక పుష్పక విమానం ఎన్ని కోర్కెలు తీరినా ఇంకా ఒక కోర్కెకు స్థానమంటుంది.
- స్వేచ్ఛ అంటే అర్థం భాద్యత, అందుకే చాలమంది భయపడ్తారు
- స్వేఛ్ఛలేని జీవితం ఆత్మలేని శరీరం లాంటిది.
- హృదయపూర్వకంగా తాను చేసిన తప్పును అంగీకరించిన వ్యక్తి భవిష్యత్తులో తప్పులూచేయడానికి సిద్ధంకాడు.
- ఉపాధ్యాయులు దైవ స్వరూపులే పిల్లలకు అత్యంత ఆవశ్యకములైన దైర్యం ఉత్సాహం, న్యాయం, సమ్మతి, అంగీకారభావం, మెప్పు అందిస్తూ చక్కని సంఘ నిర్మాణం చేసే ఆధ్యాపకుడు సాక్షాత్తు దైవమే.

3. సుమధుర భావాలు

పరోపకారం మానవులకి అత్యవసరం :

సూర్యడి వల్ల తామర పువ్వులు చంద్రుడి వల్ల కలువ పువ్వులు వికసిస్తాయి మరి ఆపువ్వులు రోజూ మాకు సహాయం చేయండి అని సూర్యచంద్రుల్ని కోరుతున్నాదా మేఘాలు ఎవరు అడిగినా అడగకపోయినా వాన నీరు అందిస్తూనే వున్నాయి అంటె తమవంతు కర్తవ్యాన్ని నిర్వర్తిన్నూ పరులకి ఉపకారం చేస్తున్నాయి అలాగే శక్తిసామర్థ్యాలు ఉన్న వాళ్ళు ఉదాసీనం వహించకుండా ఇతరులకి సహయం చేయ్యాలి అలాచేసే వాళ్ళె మంచివాళ్ళు

ఇతరులు పోట్లాడుకుంటు ఉంటే ఆపటానికి ప్రయత్నించకపోగా, ఒక వినోద క్రీడగా తిలకిస్తు వుంటాం. అటువంటి ప్రవృత్తి బంధువుల పట్ల కూడ కనబరచటం దారుణం. మన బందువులల్లో వైర్యం ఏర్పడినప్పుడు చూస్తూ వూరుకోకూడదు అడ్డుపడి పోట్లాడైనాసరే అతగాదా ఆపేప్రయత్నం చెయ్యాలి అలాచేయ్యని వాడు నిజంగా క్రూరుడే.

మానవుడు అదృష్ట దురదృష్టాలను నమ్మకూడదు ప్రజలు అను కొన్నది సాధించ లేనప్పుడు 'దురదృష్టంగా' భావిస్తారు సాధించకలిగితే 'అదృష్టం' అనుకుంటారు కాని వాస్తవానికి ఆపదలైన సుఖాలైన విజయమైన తనుచేసే ప్రయత్నం మీదా తన ఆత్మవిశ్వాసం మీదా ఆధారపడి వుంటాయి తప్ప 'భాగ్య దేవత' మీద కాదు జరిగే కీడుకీ మేలుకీ మానవుడే కారకుడు.

సంపగి పువ్వు సువాసనను వెదజల్లుతూ అందర్నీ ఆకర్షిస్తుంది అయితే తుమ్మెద అన్నిపువ్వుల మీదా వాలి సంపెంగపైవాలదు. సంపెంగ అంటె తుమ్మెదకు ఇష్టం లేదు అలాగే మానవులలో ఒకడికి ఇష్టమైనది మరొకడికి అసహ్యంగా వుంటుంది ఒకరికి ఇంపుగా ఉన్నది మరోకరికి కంపుకావచ్చు ఇది తెలుసుకొని సంఘంలో జాగ్రత్తగా మసలు కోవాలి.

నోరు మంచిదైతే ఊరు మంచిదవుతుంది గొప్పగుణం కలవాళ్ళకి, ధీరత్వంగల వాళ్ళకి ప్రభువుల కీ పౌరుషంగా మాట్లాడటం తగదు. పౌరుషంగా మాట్లాడటం అనేది విషం కన్నా, అగ్నికన్నా భయంకరమైనది.

ఎంతటి మేలి వజ్రమైనా సానపెడితే కాని తళతళమని ప్రకాశించదు నేల ఎంతటి సారవంతమైనదైనా దున్నకుండా ప్రయోజనం ఉండదుకదా! అలాగే ఎంతటి అజ్ఞాని అయినా చదువు నేరిస్తే విజ్ఞాన వంతుడవుతాడు. కృషి పట్టుదల వుంటే చాలు ఎవడైన వివేకి కావచ్చు సహజమైన ప్రతిభ వున్న సాధన లేనిదే ప్రయోజనం వుండదు.

నమ్మకం :

నమ్మకం కుదిరి స్నేహం చేసినా మరి ఎక్కువగా నమ్మటం కూడ మంచిదికాదు ఎందుకంటె పూర్తిగా నమ్మి మనలోపాలు, రహస్యాలు చెప్పా మనకోండి. ఎప్పుడైన పరిస్థితులు మారి అతడు మనకు శత్రువు కావచ్చు అప్పుడు మన లోపాల్ని రహస్యాల్న బయటపెట్టి మనకి అపకీర్తి తెస్తాడు.

మంచి వారు ఎవరు :

అధికారం ఉన్న గానీ గర్వ పడకుండ పూర్వంలాగే ప్రవర్తించే వాడే మంచివాడు గొప్పవాడు అవుతాడు అప్పుడ వికసించిన తామర పువ్వులా అందరిని ఆకట్టు కొంటాడు ఒకవేళ ఆపదలు వచ్చిన సంపద పోయినా నిరాశ చెందనివాడు ధైర్యం కోల్పోవని వాడు గొప్పవాడవుతాడు గండశిలలో హృదయాన్ని దిటవు చేసుకొని ఆపదని ఎదుర్కోనేతత్వాన్ని అలవాటు చేసుకోవాలి. ఇవి సత్పురుషుల సహజ గుణాలు.

శత్రువు మనకు అసలైన ఆప్తుడు :

శత్రువు ఎప్పుడు మనం చేసే దోషాలను పరిశీలిస్తుంటాడు, మనం ఎక్కడ ఎప్పుడు ఎలాతప్పు చేశామో తెలియజేస్తుంటాడు మనం ఎవరినైనా అవమాన పరిచేలా చేసినా, మాట్లాడినా వాటిని వేలెత్తి చూపి ప్రచారం చెస్తూంటారు, ఈ విధంగా మనల్ని అనుక్షణం వెంటాడుతూ ఉండేశత్రువు ఉండటంవల్ల మనం చాలా జాగ్రత్తగా వుంటాం. అపనిందలు అపకీర్తి రాకుండా ప్రవర్తిస్తాం కాబట్టి శత్రువుని ఆప్తుని గానే భావిస్తే సరి చిక్కులే ఉండవు.

ఏ పనులు ఎప్పుడు చెయ్యకూడదు :

వరదకి గురైన చేను వెంటనే సాగుకి పనికి రాదు. సాగుచేస్తే ఫలితం దక్కదు కరువు కాటకాలువచ్చి దీనావ్యవస్థలో ఉన్నప్పుడు బంధువుల ఇళ్ళకి వెళ్ళి అక్కడ తిష్టవేయరాదు. అలాచేస్తే చుట్టాల ముందు అవమానాలు పడతాం మన రహస్యాల్ని ఇతరులకి ఎట్టి పరిస్థితుల్లోను చెప్పకూడదు దానివల్ల చిక్కులు ఎదురవుతాయి పిరికివాడికి అధికారం ఇవ్వకూడదు.

ఈ పని మనం చెయ్యలేం :

అసలు పని ప్రారంభించక పోవడం నీచమానవుడి లక్షణం కొందరు పనిని ప్రారంభిస్తారు, ఏ కొంచెం ఆటంకం వచ్చినా చిక్కు వచ్చినా నిశ్చల బుద్ధిని కోల్పోయి మధ్యలో ఆపేస్తారు. అది మధ్యమ మానవుడి లక్షణం వీరిద్దరి పట్ల ప్రయోజనం ఉండదు. ఎన్నిఅడ్డంకులు వచ్చినా స్థిరసంకల్పముతో పట్టు దలతో పని వదలకుండా సాదించి తీరుతారు. అటు వంటి వాళ్ళే ఉత్తమ మానవులవుతారు ప్రజ్ఞానిధులు అనిపించుకుంటారు.

సంఘీ భావం :

మనచుట్టూవున్న జంతువులు, కీటకాలు, మొక్కల్లో నుంచి కూడ మనం కొన్ని గుణాలు అలవరచుకోవాలి. కాకిమంచి ఉపాయంతో అన్నికాలాలకు కావలసిన వస్తువుల్ని ముందుగానే సేకరించి భద్ర పరచుకుంటుంది. చీమ కూడ అలానే చేస్తుంది ఎప్పుడు జాగ్రత్తగా వుంటూ ప్రమాదాలు రాకుండ చూస్తుంది. మొక్కలు తన ఆహారాన్ని సంపాదించి పెట్టుకొంటాయి. ఆలసత్వం, సోమరితనం దగ్గరికి కూడా రానివ్వదు. ఈ గుణాలను మానవుడు అలవరచుకోవాలి.

జీవిత సత్యం స్నేహబంధం :

అవసరం వచ్చినపుడు ఆపదలు సంభవించినప్పుడు బంధువులిన్న ఆదుకోవాలి స్నేహితుల్ని ఆదరించాలి. మనం మంచి స్థితిలో ఉన్నాంగదా అని ఇతరుల్ని తక్కువగా చూడకూడదు. ఎప్పుడు ఎవరితో ఏ అవసరం వస్తుందో చెప్పలేం. ఈ సత్యాన్ని గ్రహించి పరస్పర సహకారంతో మెలగాలి.

పుస్తకాల విలువ :

పుస్తకాలు తరతరాలుగా పండితులు తర్వాతి తరానికి భద్రంగా దాచి ఉంచిన జ్ఞాన భాండాగారాలు ఎందరో మేధావులు అపారమైన విజ్ఞానాన్ని సేకరించి అజ్ఞాన సంపదని పుస్తకాలలో భద్రపరిచారు. అంటే పూర్వీకులు మనకి అందించిన వారసత్వపుజ్ఞాన సంపద పుస్తకాలు ఈ సంపద భూమి ఉన్నంతకాలం శాశ్వతంగా ఉండేదేకాని తరిగి పోయేది కాదు కాబట్టి పుస్తకాలు సేకరించడం, చదవడం, భద్రపరచి తర్వాత తరానికి అందించటం మన విధి.

దుష్టులతో స్నేహం :

మంచిగంధం చెట్టును విషంగల పాము ఎప్పుడు కౌగిలించు కుంటూనే వుంటుంది. అయితే ఆ విషం చెట్టుకి అంటదు. చందనం చెట్టు తన సుగంధాన్ని పోగొట్టుకోదు. అలాగే మనం దుష్టులతో స్నేహం చేయవలసి వస్తే భయపడకూడదు. ఆ దుష్టుడి లక్షణాలను అలవాటు చేసుకోకుండా చందనం వృక్షం లాగా నేర్పుగా మెలగాలి.

చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకొనే మానవ మనస్తత్వం :

మానవుడు సంపద సుఖాలు ఉన్నప్పుడు ఒళ్ళు తెలీదు కళ్ళునెత్తి కెక్కుతాయి సంపదపోయినప్పుడో ముసలితనం వచ్చినప్పుడో 'అయ్యో' నేనేమి పుణ్యకార్యాలు చెయ్యలేక పోయానే అనిదిగులు చెందుతాడు. కానిప్రయోజనం ఉండదు. కాబట్టి ఏ సమయంలో చెయ్యవలసిన పనిని ఆ సమయంలోనే చెయ్యాలి.

మంచి రోజులు వస్తాయి :

సజ్జనులు ఆపదలు సంభవించినపుడు కృంగి, కృషించిపోకుండా మళ్ళీ మంచి రోజులు వస్తాయనే ధైర్యంతో జీవించాలి. కష్టాలు వచ్చినప్పుడే గుండో దిటవు చేసుకోవాలి మళ్ళీ సుఖాలు వస్తాయన్న ఆశ ఉండాలి.

పగ అనేది దీర్ఘకాలం ఉండరాదు :

పగను కలిగి ఉన్నవాడు పామున్న ఇంట్లో నివసించడం వంటిది. అంటే ఎప్పుడు కాటు వేస్తుందో నన్న భయంతో జీవిస్తుంటాం.

విరోధం మరింత విరోధాన్ని పెంచుతుంది కాబట్టి ఒక వేళశత్రుత్వం ఏర్పడితే దాన్ని త్వరగా పోగొట్టు కొనేప్రయత్నం చెయ్యాలి. పగ అనేది దీర్ఘకాలం ఉండరాదు.

నాలుక దాటిన మాట నగరాలు దాటతాయి :

ఒక కొత్త విషయం లేదా రహస్యం మనకి తెలిసినప్పుడు మరోకరికి చెప్పాలనపిస్తుంది సరేఎవరికో చెప్తాం చెప్పిన తార్వాత "ఇది ఎక్కడ అనవద్దు రహస్యం" అని మరీ చెప్తాం అయితే అవతలి వ్యక్తీ మనలాగే మరోకరికి చెప్పి ఎవరి తోను చెప్పకేం అంటాడు ఆరహస్యం కాస్తా బహిరంగమవుతుంది. దానివల్ల చిక్కులు ఏర్పడుతాయి కాబట్టి రహస్యం అసలు చెప్పక పోవడమే ఉత్తమోత్తమం ఎందుకంటే నాలుక దాటిన మాటలు ప్రచారమై పోతాయి కాబట్టి నాలుకని స్వాదీనంలో ఉంచుకోవాలి.

అక్కరలేని పనులకి వెళ్ళరాదు :

తను చేయవలసిన పనిని చెయ్యాలి తన విధిని నిర్లక్ష్యం చేసి ఇతరుల విషయంలో ఎక్కువగా జోక్యం చేసుకోవటం మంచిదికాదు తనకు అక్కరలేని పనుల్లో ఆసక్తి చూపడం వల్ల ప్రయోజనం లేకపోగా నష్టమే ఎక్కువ. తనపనికి ఆటంకం కలుగుతుంది మన జోక్యం సఫలం కాకపోతే నిందకు గురికావలసి వస్తుంది కాబట్టి అక్కరలేని పనులకు వెళ్ళరాదు.

అపకీర్తి :

సూర్యుడు తనకాంతిచే లోకాని కంతటికి వెలుగు పంచుతాడు అటువంటి వాడుకూడ ఒక్కొక్కసారి చిన్న మబ్బుతునక చేత కప్పబడి తాత్కాలికంగానైనా వెలుగును కోల్పోతాడు అలాగే ఎంత పేరుగల గొప్ప వాడైన ఒక చిన్న చెడ్డపనివల్ల అపకీర్తి పొందుతాడు.

పరోపకారం చేసేగుణం :

అగరు వత్తి తనను కాల్చుకొని ఇతరులకు సువాసనను, ఉల్లాసాన్ని కలుగజేస్తుంది అదేవిధంగా మానవుడు కూడ ఏవ్యక్తి కోరినా, ఏసమయంలో కోరినా ఆ వ్యక్తికి సహకరించి, సుఖాన్ని కలుగ జెయ్యాలి, తనుబాధ పడైనా సరే పరోపకారం చేసేగుణం అలవరచుకోవాలి.

కోరికలకు హద్దు ఉండాలి :

ఒక కోరిక తీరగానే తృప్తి చెందం మరో మరో కోరిక పుడుతుంది. నీటి కోసం గొయ్యి తవ్వినపుడు 'జల' ఊరుతూనే వుంటుంది. అలాగే కోరికలు ఒకదాని తర్వాత మరొకటి ఊరుతునే ఉంటాయి. ఆ కోరికలవల్ల మనసు వికలమవుతుంది ప్రశాంతత చేకూరదు. కోరికలు తీరే దాకా నిద్రపట్టదు కోరికలు తీర్చుకోవటానికి ఎన్ని అక్రమాలైనా చేస్తాం కాబట్టి కోరికలకు హద్దు ఉండాలి.

సుఖ దు:ఖాలు :

ఎంతటి సంపద వున్నా అధికారం ఉన్నా కొన్నాళ్ళు సుఖాలు అనుభవిస్తే మరికొన్నాళ్ళు దు:ఖాలు అనుభవించక తప్పదు. పున్నమి నాడు లోకమంత పండు వెన్నెల పరుచుకొంటుంది కాని- అమావాస్య రాగానే ఆ వెన్నెల ఉండదు. అంతా చీకటిమయమే! అలాగే దు:ఖమున్నప్పుడే సుఖానికి విలువ ఉంటుంది. ఎప్పుడు సుఖాలే ఉండవు ఎల్లప్పుడు కష్టాలే ఉండవు.

పట్టుదల :

దేవతలు అమృతం కోసం మధించారు వెంటనే ఫలితం కలుగలేదు పైగా విషంకూడ పుట్టింది. అయినా చలించలేదు. పట్టువదల లేదు దీక్షగా పనిని కొనసాగించి విజయం సాధించారు అలాగే మనకి కూడ పట్టుదల ఉండాలి. ఒడిదుడుకులు ఎదురైనా నిరుత్సాహం చెందకూడదు. కృషి పట్టుదల ఉంటే ఏమైన సాధించవచ్చు.

అతివినయం - మిధ్యా వినయం :

కొందరు అనేక సార్లు ప్రతిజ్ఞలు, ప్రమాణాలు నమస్కారాలు చేస్తుఉంటారు. మరి కొందరు మనకి అనుకూలమైన ఆనందాన్ని కలిగించేవిధంగా చక్కటి మాటలు చెప్తారు. అంటే అతి వినయం మిధ్యా వినయం ప్రదర్శిస్తారు ఇటువంటి చేష్టలను బట్టి వాళ్ళని సజ్జనులుగా భావించకూడదు. ఈకపట స్వభావం దుష్టులకు ఉంటుంది కాబట్టి వారిపట్ల మెలకువగా ఉండాలి.

అతి చనువు :

మరీ అతి మంచికూడా ఒక్కొక్క సారి పనికిరాదు. చనువుగా ప్రవర్తిస్తేమనల్ని చులకన భావంతో చూస్తారు మన వ్యక్తిత్వాన్ని మంచి మరీ కలవిడిగా ఉంటే భార్యా, కొడుకులు కూడ మనల్ని తక్కువగా చూస్తారు. మన హద్దుల్లో ఉంటూ తగిన విధంగా ప్రవర్తిస్తే నే మనమాటకి విలువ వుంటుంది అతిచనువు అనర్థదాయకం. చనువుగా వుండొచ్చుకాని మనిల్ని లోకువగా చూసేటంత చనువు పనికి రాదు.

మనిషికి - పశువుకీ తేడా :

సాటి లేనిదాన గుణం, విద్యారసికత లేని వాడిబ్రతుకు ఎందుకు? గడ్డి ఏరుకొని తింటూ పశువు జీవించటం లేదా? అప్పుడు పశువుకీ మనిషికీ తేడా ఉండదు. ఉన్నంతలో ఇతరులకు సహాయం చెయ్యాలి కళలపట్ల అభిరుచి ఉండాలి వాడే మానవుడు అనిపించు కుంటాడు.

అసూయ :

తెలివి తేటలు లేని వాడు, ధనవంతులకి ధన నాశనం జరగాలనీ అగౌరవం కలగాలని కోరుకుంటు వుంటాడు. ఇతరుల నాశనం కోరుకుంటూ రోజులు గడపటం అజ్ఞాని లక్షణం దానికంటే తన ఉన్నతి కోసం పాటుపడటం అన్ని విధాలా మంచిది.

ఆర్భాటం-ఆడంబరాలు :

మనకి లేక పోయినా, లేక ఉన్నవి నచ్చక పోయిన ఇతరుల్ని అడిగి బట్టలు వస్తువులు ఆభరణాలు అరువుగా తెచ్చుకుంటాం అలా తేవడం సరికాదు దానివల్ల అనర్థాలు సంభవిస్తాయి. ఒక వేళ తప్పని సరై తెస్తే వాటిని వాడిన వెంటనే తిరిగి ఇచ్చెయ్యాలి ఆర్భాటం ఆడంబరాలకోసం అరువు తేవడం తగదు.

మానవసేవే మాధవ సేవ :

సాటి మానవుడని మెచ్చుకోవాలి. సానుభూతి చూపాలి. దీనులపట్ల దయకలిగి ఉండాలి దేవుడు ఎక్కడో లేడు దీనులలోనే ఉంటాడు మానవత్వం కలిగి వుండటమే అసలైన దైవారాధన అవుఉంది. దీనుల్ని ఆదుకోవడమే దైవత్వం.

సజ్జనుల-దుర్మార్గులతో :

సజ్జనులె వరో గుర్తించి వాళ్ళ తోనే సంభాషిస్తు వుండాలి దానివల్ల మంచి పేరు వస్తుంది. మనస్సుకు ప్రశాంతత చేకూరుతుంది. అటువంటి సజ్జన గోష్టివల్ల మనసు చెడు పనులవైపు పోదు. మంచి ఆలోచనలు కలుగు తాయి. దుర్మార్గులతో కబుర్లు చెప్తూ కాలక్షేపం చేస్తే ఎన్నో అనార్థాలు సంభవించడమే కాదు కాలం కూడవ్యర్థమవుతుంది.

నీచత్వం జాతిని కులాన్నిబట్టి కాదు :

తక్కువ జాతిగా పిలువబడే వాళ్ళంతా నీచులనీ, దుర్మార్గులనీ మోసగాళ్ళనీ భావించడం ఒక ఆచారమైంది. అది చాల తప్పు పెద్దవారుగా గొప్పవారుగా చలామణి అవుతున్న వాళ్ళలో ఎంత మంది ద్రోహులున్నారో? దుర్మార్గులున్నారో? మోసగాళ్ళున్నారో ఎప్పుడైన పట్టించుకున్నారా? మనిషి ప్రవర్తనను బట్టి నీచత్వం పెద్దతనం ఆధారపడి వుంటుంది తప్ప జాతిని బట్టి కులాన్ని బట్టికాదు.

కాలం విలువ :

గడిచిపోయినక్షణం మళ్ళీ తిరిగి రమ్మంటే వస్తుందా? కాబట్టి కాలాన్ని నిరుపయోగంగా వ్యర్థంగా గడపకూడదు దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కదిద్దుకోవాలి. దీప ఆరిపోయిన తర్వాత చీకట్లో ఏమీ చెయ్యలేం గదా! అలాగే కాలాన్ని సద్వినియోగం పరచుకోవాలి. ప్రతిక్షణం ఎంతో విలువైనదిగా గుర్తించి నడుచుకోవాలి. కాలం మనకోసం ఆగదు. మనమే కాలాన్ని సరిగా వాడుకోవాలి.

మంచివాడిగా :

చెడ్డపేరు సంపాదించడం కష్టమైంది కాదు చాల తేలిక ఒక్కగడియలో ఎవర్నోతిట్టిగాని కొట్టిగాని దొంగతనం చేసిగాని అపకీర్తి సంపాదించవచ్చు కాని మంచి వాడిగా పేరు తెచ్చు కోవడమే చాలకష్టం. దానికి ఎంతో నేర్పు ఓర్పు ఉండాలి. చంచలత్వం పనికిరాదు నిశ్చలత్వం ఉండాలి దీనికి కొంత సమయం కూడ పట్టవచ్చు అయితేనేం మంచి వాడిగ పేరుపొందవచ్చు.

తీర్పుచెప్పాలన్నా-న్యాయం చెప్పాలన్నా :

అందరికి తీర్పు చెప్పేస్తే మన మాటకి విలువ ఉండదు. కామాంధుడికీ, దుర్మార్గుడికి, మూర్ఖుడికి ఉన్నతాధికారికి, కోపంతో మతిలేనివాడికి గర్వం ఉన్నవాడికీ, తాగుబోతుకీ, క్రూరుడికీ తీర్పు చెప్పకూడదు. ఇటువంటి వాళ్ళ గొడవల్లో జోక్యం చేసుకోకూడదు.

అవసరం-అనవసరం :

జల్లెడ అసలైన పదార్థాన్ని క్రిందికి జారవిడిచి అవసరమైన పొల్లును గ్రహిస్తుంది అక్కర లేనిదానిని కాపాడుకోవడంలో ఆసక్తి కనబరుస్తుందన్నమాట మనిషికూడా ఒక్కొక్కసారి అంతే! అవసరమైన వాటికై ఆసక్తి కనబరచకుండా అనవసరమైన విషయాలపై మక్కువ చూపుతాడు ఏదికావాలో ఏది అక్కరలేదో తెలుసు కొని మెలగాలి.

విజ్ఞత :

గుడ్లగూబకి పెద్ద పెద్ద కళ్ళు ఉంటాయి కాని వెలుతురు చూడలేదు అలాగే ఎంతపెద్ద చదువు చదివిన విజ్ఞత లేనప్పుడు అతడు గుడ్లగూపతో సమానం విజ్ఞత అనేది వెలుతురు వంటిది. ప్రకాశింప చేస్తుంది. విచక్షణాజ్ఞానం సంస్కారం లేని చదువు నిరర్థకం.

ఉత్తముడి లక్షణాలు :

చెవికేవలం బంగారు కుండలాలు ధరించినంత మాత్రాన ప్రకాశించదు. శాస్త్ర విజ్ఞానాన్ని వినటం వల్ల చెవితరిస్తుంది. బంగారు కంకణం వల్ల చెయ్యి వెలిగిపోదు, దానగుణం వల్లనే ప్రకాశిస్తుంది. శరీరానికి సుగంధద్రవ్యాలు అలంకారం కాదు, పరోపకార బుద్ధీ మాత్రమే శరీరానికి సార్థకం. జ్ఞానదాన పరోపకార గుణాలవల్ల మాత్రమే కీర్తిపొంది ఉత్తముడవుతాడు.

సకలనీతి సమ్మతము :

ఇతరుల్ని మెచ్చుకొని పదిమందికి చెప్పేటప్పుడు నిదానం వహించాలి. జాగ్రత్తగా ఉండాలి. కొంతకాలం తర్వాత వాళ్ళ ప్రవర్తన నచ్చక పోయినంత మాత్రాన పొగడిన నోటితోనే తిట్టగూడదు మొన్నటి వరకు పొగిడి ఇవ్వాళ తిడుతున్నాడు అని లోకం కృతఘ్నుడిగా ముద్రవేస్తుంది నచ్చినప్పుడు పొగడటం, నచ్చకపోతే తిట్టడం అనేవి మంచిదికాదని పొగిడేటప్పుడు భాగా పరిశీలించి పొగడాలి.

ఉచిత సలహాలు :

మనమీద గౌరవంతో, ప్రేమతో ఎవరైనా అడిగినప్పుడు మనం వివరించి చెప్పాలి, తగిన సూచన ఇవ్వాలి. అయితే అడగనివాడికి, తెలుసు కొనలేని వాడికి వివరించి చెప్పటం వ్యర్థం.

అంతరాత్మ మనకి సాక్షి :

మనం ఒక మంచి పనిని ఇష్టమున్న పనిని చేపడతాం, గిట్టని వాడు ఎవడోవచ్చి దానివల్ల లాభం లేదనో, మంచిది కాదనో అడ్డు పుల్ల వేస్తాడు, అంత మాత్రాన మనం చేసేపనిని ఆపకూడదు, మనం అంతరాత్మ మనకి సాక్షి ఎవరు నిరుత్సాహపరచినా చేయవలసిన పనిని అంతరాత్మ ప్రకారం తప్పక చెయ్యాలి.

బడాయితనం :

ఒక మేలు చేసి సహాయం చేసి దానిని గురించి గొప్పగా చెప్పుకోవడం మంచిదికాదు, వినేవాళ్ళు దానిని సహించరు సరిగా 'బడాయితనం' అని ఈసడిస్తారు మనం చేసిన పనిని గురించి మనం గొప్పలు పోకూడదు మనమే 'డబ్బా' కొట్టుకుంటే మంచి చేసిన అపకీర్తి దక్కుతుంది.

రసజ్ఞత లేని చదువు :

ఉప్పులేని కూర ఎంతబాగా వండినా నిష్ప్రయోజనమో అలాగే ఎన్ని శాస్త్రాలు చదివినా, ఎన్నెన్ని డిగ్రీలు సంపాదించిన రసజ్ఞత లేకపోతే ఆ చదువు వ్యర్థం.

స్త్రీని గౌరవించాలి :

స్త్రీ రూపము మాతృరూపం, ప్రతి స్త్రీ ఒక తల్లి మన తల్లి ఎంత గౌరవిస్తామో ప్రతి స్త్రీని అలాగే గౌరవించాలి, తల్లి, చెల్లి, అక్క, బార్య ఇతర ఏ రూపంలో వున్న స్త్రీని గౌరవించాలి.

వరకట్నాన్ని నిరసన :

పెళ్ళి కొడుకు వెళ్ళి చేసుకొనేది. అమ్మాయి తండ్రి సమర్పించే కట్నమనే అప్పరసనా! పైగా సంప్రదాయం.

సహకారం అవసరం :

బంగారం ఆభరణాలుగా చెయ్యాలంటె 'వెలిగారం' అవసరం తప్పదు. అదేవిధంగా ఎంతటినేర్పరి అయినా మేధావి అయినా అతని పనులు ఆలోచనలు సక్రమంగా నిర్వహింపబడాలంటే గౌరవం కలగాలంటే మరొకరి తోడ్పాటు తప్పని సరిగా ఉండాలి. అతగాడు ఉపకారం చేసే వాడు అయివుండాలి మరొకరి సహకారం అవసరం.

పొగడ్తల వల్ల అహంకారం :

మనం చేసిన పనిలోని మంచి చెడులను తెలిపి సూచనలిస్తూ జాగ్రత్తసుమా అని హెచ్చరిస్తుంటారు కొందరు అటువంటి హెచ్చరికలు మేలు చేకూరుస్తుంది వాళ్ళే నిజానికి ఆప్తులు కొందరు మనం ఏం చేసినా ఎప్పుడు శభాష్ బాగుంది. అని తెగపొగడుతూ ఉంటారు. ఆ పొగడ్తలవల్ల అహంకారం రావచ్చు అధిక విశ్వాసం కలగవచ్చు అది అభివృద్ధికి ఆటంకంగా మారుతుంది. అందుకని ఎప్పుడూ, స్తోత్రపారాల మీదనే ఆసక్తి చూపకూడదు.

ఉత్తమమైన ధర్మం :

ఇతరులు మనల్ని అవమానిస్తే కోపం వస్తుంది. కాని మనం ఇతరుల్ని అవమానిస్తాం ఇతరులు మనకు అన్యాయం చేస్తే నిందస్తాం. కాని మనం మాత్రం ఇతరులకి అన్యాయం చేస్తాం ఏపని ఇతరులు చేసినప్పుడు మనకి ఇష్టంగా ఉండదో ఆపనిని మనం ఇతరులకి మళ్ళీ చెయ్యవద్దు.

ఆడంబరాలపై భ్రమ :

ఖరీదైన వస్త్రాలు ధరించడం ఆడంబరంగా ఉండటం వాటిని చూసి గొప్పవారిగా కీర్తించ వద్దు. వాళ్ళ వేషభాషలూ ఆభరణాలు కాదు గమనించాల్సింది. వాళ్ళు మనసు గ్రహించాలి. వాళ్ళ ప్రవర్తన గమనించాలి. పైపైడాబులు చూసి మొస పోవద్దు నేతి బిరకాయ పేరును బట్టి నెయ్యివుంటుందనుకోవడమూ ఎంత నిజమో వేశ భాషల్ని బట్టి గొప్పదనం ఉంటుందను కోవడం అంతేనిజము.

స్త్రీ ఒకసెక్స్ వస్తువు కాదు :

పరాయి స్త్రీని చూడగానే కామ వాంఛలు తలెత్తుతాయి చూపులతో తినేస్తారు. కోరికలు తీర్చుకోవాలని తహతహలాడతారు అంతే తప్ప పరాయి స్త్రీని సోదరిగా చూడలేడు. అటు వంటి వారు నిజంగా పాపాత్ముడే తన సోదరీమణులు, తల్లి కూడ స్త్రీలేగదా అన్న తెలివి ఉండదు.

భార్యపై అమానుషత్వం :

భర్తబాగా తప్ప తాగి వస్తాడు. ఊరికే తిడుతూ కొడుతూ తన ఆధీక్యతను ప్రదర్శిస్తాడు. అటువంటి భర్తను సహిస్తు నోరు మూసుకొని ఉండనక్కర్లేదు ముందుగా అతడి ప్రవర్తనని మార్చే ప్రయత్నం చెయ్యాలి మారలేదు. చివరికి అతనిని పరి మార్చవలసిందే-దేహశద్ధితో శిక్షించ వలసిందే అటువంటి అమానుషత్వంగల వాడికి భార్యఎందుకు అడవికి పంపండి అక్కడ మృగాల మధ్య బతుకు తాడు.

సత్యం-అబద్ధం :

అబద్ధం చెప్పకూడదు నిజమే అయితే మేలు కలిగించే అబద్ధం చెప్పటంవల్ల మీరు చెప్పేది నిజమే కావచ్చు కాని దానివల్ల ప్రణులకు భయాన్ని కీడును కలిగిస్తే అది అబద్ధంతో సమానమే ప్రాణ భయంలోను వివాహ సమయంలోను అబద్ధమాడటం సత్యంతో సమానమే.

పేదరికం :

ధనవంతుల్లో చాలమంగి గర్వంతో మిడిసి పడి 'నన్ను మించిన వారెవ్వరు? అను కుంటారు. ఈ శరీరం సంపద, సంసారం అన్ని శాశ్వతమని విర్రవీగి ఇతరుల్ని హింసిస్తారు. పేదవాడు ఆవిదంగా హింసించకుండా అందరినీ తనతో సమానంగా చూసి ఆదరిస్తాడు దానికి కారణం దారిద్ర్యం కాబట్టి ధనవంతుడికి దారిద్ర్యం ఉండాలి.

మానవతా దృక్పథం :

దేవుని పేరిట ఎంత డబ్బయినా ఖర్చు చేస్తారు ఎంతో ఆర్భాటం చేస్తారు కాని దు:ఖిస్తున్న పేదలకి ఒక్క మెతుకు కూడ వెయ్యరు.

పిల్లల భవిష్యత్తు :

పూర్వం తల్లి తన బిడ్డను ఒడిలో పెట్టుకొని ఉత్సాహాన్ని ఉత్తేజాన్ని కలిగించే వీరుల కథలు చెప్పి మంచి పౌరునిగా తీర్చిదిద్దేది. నేటి తల్లి పిల్లలను అంతటి ఓర్పు భాద్యత లేకుండా టివిలకు వదిలి ప్రేమకథల్ని చూపస్తోంది. అంటే టి.వి ల ప్రభావం ఎంత ఉందో టి.వి. లలో ప్రేమ పేరుతో అశ్లీలం ఎంతవస్తోందో పెద్దలే టి.వి.లకి కట్టు బడితే పిల్లల భవిష్యత్తు ఏమిటి.

భార్య గొప్పధనం :

భర్త విస్తరాకువంటి వాడు దానిపై బరువు వంటిది భార్య. బరువు లేకపోతే ఆకు ఎగిరిపోతుంది స్థిరంగా ఉండదు అలాగే భార్య లేకపోతే మగవాడు స్థిరత్వాన్ని కోల్పోతాడు. మగవాడు దారితప్పకుండా సక్రమ ప్రవర్తన లోఉండే దైవమే భార్య. నిజానికి జీవితానికి అర్థం పరమార్థాం పెళ్ళి ఆ పెళ్ళి ద్వారా లభించే భార్య జీవితాన్ని చక్కదిద్దె దేవత.

సప్త వ్యసనాలు :

మనిషి పతనానికి మూలం మానవుడు జాగ్రత్తగా ఉండవలసిన సప్త వ్యానాలు.

1. పర స్త్రీల పట్ల వ్యామోహం సంసారం నాశనం చేస్తుంది.
2. మద్యపానం, జూదం-మతిభ్రమణ కలుగుతుంది. ఆరోగ్యం నాశన మవుతుంది.
3. వేట : హింసాత్మకమైనదిగా ఉండరాదు.
4. ధనాశ : ఎటువంటి నీచానికైన పాల్పడుతుంది.
5. ఇతరుల్ని నిందించటం : మిత్రులు ఏర్పడరు కలహాలు సంభవిస్తాయి.
6. అనుచిత దండన : న్యాయబద్ధంగా శిక్షించటాన్ని అలవరచు కోవాలి.
7. పౌరుష మాటలు : పౌరుషమైన మాటలు పనికి రాదు.

సంపద :

సంపద ఎప్పుడు చంచలమైనది గాలిలో దీపంవంటిది సంపద. అందుకని డబ్బున్నప్పుడు తాను అనుభవించాలి ఇతరులకు ధానం చెయ్యాలి. లేకపోతే సంపదకు అర్థం ఉండదు.

ఫలాయవాణి :

ఈ లోకం వచ్చే పోయే బాటసారులకి నిలయం. మనమంతా బాట సారులం మన జీవితం తీర్థస్థలం వంటిది. అంటే విలువైనది. ఈ జన్మ కారాగారం అనుకోవడం ఉచితం కాదు. భగవంతుని వల్ల మనకి ఈ జన్మ అనే గొప్పవరం లభించింది. దానిని మనం సద్వినియోగం చేసుకోవాలి. నిరాశా నిస్పృహలతో ఆత్మ హత్య చేసుకోవడం పరిష్కారం కాదు జీవితం నుంచి పారి పోకూడదు. బతకటం నేర్చుకోవాలి.

రాజకీయం :

ఏకాస్త అవకాశం దొరికినా చాలు-ఎవ్వరికి తెలియకుండా డబ్బుకాజే సేవాడు. ప్రజల బాగు కోసం కాక తనబాగు కోసం తపించేవాడు ఓటుకు డబ్బు ఇచ్చి కొనేవాడు నాయకుడు కాలేడు. అలాగే ఓటును అమ్ముకునే దుస్థితి ఉంటే మనం నోటికి తాళం వేసుకోవల్సిందే తప్పునాయకుల్ని ఏమి అడగలేం.

ఐకమత్యం :

మన శరీరం ఒక సంఘం అవమవాలు భిన్న జాతీయులు, భిన్నకులస్థులు శరీరానికి ప్రతికులస్థుడూ ఈ సమాజానికి ముఖ్యమే. అందరు సమిష్టిగా వుంటెనే ఐకమత్యంగా వుంటేనే సమాజం అభివృద్ధి చెంది సంతోషాన్నిస్తుంది.

స్వార్థానికి దూరం :

స్వార్థానికి ఆమడదూరంలో ఉండాలి లేక పోతే స్వార్థపూరిత బావాలు మనిషి ఆలోచనలను, దురాశవైపుగా పరుగులు తీస్తాయి ఆలోచన రహిత కోరికలతో సుఖపడలేడు చివరకు ఈర్ష్య అసూయ ద్వేషాలతో తనకు తాను దహించుక పోతాడు.

అందరూ బాగుండాలను కొనేవాడికి అందరిలో తనూ ఉంటాడు. కాబట్టి అతనికి తృప్తి సంతోషం కలుగుతాయి అష్టైశ్వర్యాలు ఉండేవాడికన్నా ఆయురా రోగ్యాలు ఉండేవాడే గొప్ప వాడు.

కార్యసాధన :

మనం తలచిన కార్యాన్ని సాదించాలన్న, విద్యార్థులు విద్యలో అభివృద్ధి సాదించాలన్న మూడు అంశములను పాటించాలి.

1. ఆత్మవిశ్వాసం
2. ఏ కాగ్రత
3. పట్టుదలతో శ్రమించుట

పైమూడింటిని సాధించినచో మనం తలచిన కార్యాన్ని సాధించగలము. కార్యసాధనకు సామ, దాన, భేద దండోపాయాలు నాలిగింటిలో ఎక్కడ ఎక్కువ ఏది

అవనరవమా తెలునుకొని దానిని ఉవయెాగించాలి మెత్తగా ఎదుటి వారిని వశపరచుకోవడం సామోపాయం ఏదైనా ఇస్తానని ఆశ పెట్టి పని చేయించు కోవడం దానోపాయం ఎదుటి వారిలో చీలికలు తెచ్చి బలహీన పరచి గెలుపు సాదించడం భేదోపాయం సామ, దాన, భేదోపాయాలు వనికిరానప్పుడు చివరికి సాహనంతో దండోపాయాన్ని ప్రయోగించాలి. కనుక సమయాను కూలంగా ఉపాయంతో పనిని సాను కూలపరచుకోవాలి.

గర్వం ఎవరికీ ఉండరాదు

ఏపనికైనా గర్వం పనికిరాదు దానివలన అపర్థాలు అపజయాలు తప్పవు విజ్ఞానం గలమనిషి కూడ గర్వాన్ని వదులుకోలేక పోతున్నాడు అందుకే మనలోపల ఉన్న 6 శత్రువులు కామ, క్రోద, లోభ, మోహా, మద, మాత్సార్యాలలో మధం పేరుతో గర్వాన్ని కూడ చెర్చారు నేను చాల గొప్పవాన్ని అనకోవడం అహంకారం.

జన్మసార్థకం కావలంటే :

దైవం తర్వాత మానవుడికి అత్యంత ఆధరనీయులు, గౌరవనీయులైన తల్లిదండ్రులు కాని దురదృష్టవశాత్తు ఈనాడు తల్లి దండ్రుల్ని వారి సంతానం పట్టించు కోవడంలేదు నవమాసాలు మోసి కని పెంచిన తల్లి తన రక్తాన్ని చెమటను ఏకంచేసి అహర్నిశలూ శ్రమపరిచి ప్రతి అవసరాన్ని తీర్చి ప్రయోజకుడిగా చేసిన తండ్రి ఈనాడు సంతానానికి భారమైపోతున్నారు. భార్యల మాటలువిని కన్న వారినే వృధ్ధాశ్రమాల్లో చేర్చిన వారు ఉన్నారు. కొందరు అన్న దమ్ములు వంతు లేసుకొని తల్లినోకచోట తండ్రి నోకచోట ఉంచిన వారు ఉన్నారు. అలాగే తలా ఒక నెల అని పంచుకున్న వాళ్ళు ఉ న్నారు. తల్లి దండ్రులకు సేవలు చేసి ప్రేమతో సాకి, కంటికి రెప్పలకాపాడుకోవాలి. తల్లిపాదాల చెంత స్వర్గమున్నదని, తండ్రి స్వర్గానికి సింహద్వారమని వారికి సేవచేసి, వారి ఆశీర్వాదములు పొంది వారిని ప్రసన్నం చేసుకోక పోతే స్వర్గ ప్రవేశం దుర్లభం అని మహమ్మద్ ప్రవక్త ఉపదేశించారు.

ఆధ్యాత్మికత :

ఆధ్యాత్మికత అనేది ఒక జీవన విధాన అయితే ప్రతి మనిషిలోను కామ క్రోద లోభ మోహ మద మాత్సర్యాలనే ఆరు అవగుణాలు దాగి ఉంటాయి ప్రకృతి విధానాలద్వార వీటిని వెళ్ళగొట్టి ఎటువంటి కల్మషం లేకుండా హాయిగా స్వచ్ఛంగా స్వచ్ఛందంగా సంతోషం ఉంటు జీవించడమే ఆధ్యాత్మికత.

ఏకాగ్రత :

మనిషి మనసు కోతిలాంటిది అది నిరంతరం ఒక విషయం గురించికాక అనేక విషయాల గురించి ఆలోచిస్తుంటుంది. అందువల్ల ఏపని చేయలేక మనిషి మెదడు, మనసు గందరగోళంగా ఉంటాయి దాని నుంచి బయట పడాలంటె ఏకాగ్రత కోసం సాధన చేయడం తప్పనిసరి.

జ్ఞాని :

అసలైన జ్ఞాని తత్వవేత్త ఎప్పుడుతాను నవ్వూతూ, ఇతరులను నవ్విస్తూ ఆనందంగా ఉండేవాడు ప్రార్థన చేయడానికంటె నవ్వటమే మంచిది.

యోగ సాదన వల్ల కలుగు ఫలితాలు :

సంపూర్ణ ఆరోగ్యం ప్రతిక్షణం ఆనందమయ జీవనం, ఏకాగ్రత జ్ఞాపకశక్తి అభివృద్ధి జరుగును, ఆరోగ్యసమస్యలు మానసిక ప్రశాంతత, మానసికవత్తిడి నివారణ జీవనశైలిలో అనుకూలమైన మార్పు కోపం, చికాకు, చింతలు తగ్గును, అందరితో కలసి మెలసి జీవించడం దురలవాట్లకు దుర్వ్యసనాలకు దూరం, ఆదికబరువు తగ్గును సగంవ్యాదినియంత్రణలో ఉంటుంది.- బి.పి కంట్రోల్ అవుతుంది వ్యక్తిగత అభివృద్ధి జరుగుతుంది.

సత్యంకోసం మనసు స్పష్టంగా ఉండాలి :

సత్యాన్ని చూడడానికి మనసెప్పుడూ స్పష్టంగా ఎటువంటి వక్రీకరణ లేకుండా ఎట్టి బలాత్కారమూ దిశనిర్ధేశమూ లేకండా ఉండాలి. అందుకు మనసలోని ప్రతి ఆలోచనా కదలికనూ గ్రహిస్తు, వ్యక్తిగతం చేసుకోకుండా పరిశీలిస్తుండాలి, మనిషి ఆత్మవిశ్వాసంతో వ్యవహరించినపుడే మనిషిలోని దైవత్వం బయటకు వస్తుంది.

సంసార సారం మనసుపై ఆధారం :

మనసు చెప్పిన విధంగానే మనిషి ప్రవర్తిస్తాడు చేసేకార్యాలు మంచిదైనా, చెడుదైనా ఫలితం అనుభవించాల్సిందే ! మనసుద్వార జ్ఞానం ప్రాప్తిస్తుంది, లోకంలో వెదుక్లేశాలు నిండి ఉన్నాయి అవి అజ్ఞానం అంధకారం, అప్రియం, కుబుద్ధి, మరణబయం వీటి వల్ల మనిషి ఆలోచనలు కార్యాలు వలు విధాలుగా సంతరించుకుంటాయి వాటి మూలం మనసే! మనసుకళ్లెం మన చేతిలో ఉండాలి. మనసుని స్వాధీనం చేసుకంటె ఆమనషి జీవితం సరైన దారిలో ఉంటుంది.

దైవం పట్ల కృతజ్ఞతాభావం

ప్రతివ్యక్తిలోను దైవంపట్ల కృతజ్ఞతాభావం తప్పని సరిగా ఉండాలి, ఈలోకం లోకిరాక పూర్వం మాతృ గర్భంలోనా పోషణకు అన్ని ఏర్పాట్లు చేశాడు. ప్రపంచంలో వెలసిన తర్వాత శైశవంలో ప్రేమ మయిని మాతృమూర్తిని నాపోషన రక్షణకు నియమించాడు, నా శరీర మానసిక వైజ్ఞానిక అవసరాలకు వనరులు పుట్టించాడు, వ్యక్తి తన కష్టార్జితంతో భోజన పానీయాలు కల్పించాడు. ప్రపంచంలో జంతువులు మొక్కలు నీరు, గాలి, మనిషి ఆధీనంలో ఉంచాడు ఇన్ని అనుగ్రహాలు వరాలు ప్రసాదించిన దైవంపట్ల కృతజ్ఞతాభావం కలిగి ఉండాలి. జీవితం సాగినంత కాలం స్మరిస్తు ఉండాలి. మనిషికి ఆపదలు రావడం సహజం ఆపద ఎదురయినపుడు 'ఇన్నలిల్లాహి వ ఇయిన్నా ఇలైహి రాజిఉన్ ' అని పలకాలి దీనిమూలంగా ఆపదను మనిషి సహనంతో దాటి పోగలడు. మనకంటె హీనమయిన స్థితిలో ఉన్నవారిని చూసినప్పుడు మనకు ఉన్న దానిపై దైవంపట్ల మనకు కృతజ్ఞతాభావం జనిస్తుంది అదికుల్ని చూస్తే లేనిదానికై ప్రాకులాడే బుద్ధి ఉన్నదాని పట్ల అసంతృప్తి జనిస్తాయి.

దాంపత్యమే సమాజానికి మూలస్తంభం

స్త్రీ పురుషులు ఎవరికి వారు విడిగా సంపూర్ణతను పొందలేరని వేదం చెబుతుంది. దంపతులుగా మాత్రమే స్త్రీ పురుషులు ఏ పని చేయడానికైనా అధికారాన్ని పొందుతారు ఈ భావన మనస్సులో దృడమైనప్పుడే చిన్నచిన్న పంతాలకు, పట్టింపులకు, అర్థిక రంగాలకు, అహంకారాలకు లోనై ఒకరికొకరు దూరం కాకుండా కష్ట సుఖాలలో భాగస్వాములౌతారు, బ్రహ్మచర్యం గృహస్థ వానప్రస్థ, సన్యాస ఆశ్రమాలలో గృహస్థాశయమే ముఖ్యమైనది. గృహస్థులే మిగిలిన ఆశ్రమాల వారికి సహాయ సహకారాలు అందిస్తారు. పురుషుడుగృహస్థాశ్రమ ఫలాన్ని పొందాలంటె స్త్రీ సహకారం తప్పని సరి, దైవకార్యాలు, పితృసేవ, సామాజిక సేవ మొదలైనవి ఏది చెయ్యాలన్నా భార్య భర్తలమధ్య ఏకాభిప్రాయం, అన్యోన్యత ఉంటేనే పురుషుడు అనుకున్న దానిని చక్కగా చేయగలుగుతాడు. తనను అనుసరించే భార్య ఉన్న భర్త మాత్రమే కార్యశీలి ప్రతి పురుషుని విజయం వెనుక ఒక స్త్రీ ఉంటుంది భార్య అనుకూలవతి అయిన పురుషుని ఇంద్రియాలు అన్నీ తృప్తిచెందుతాయి కనుక అతడు ఇంద్రియాల ప్రలోభాలకు లొంగకుండా దర్మనిర్వాహణలో ఏకాగ్రత చూపించ గలుగుతాడు. కార్యసాధకుడై విజయాన్ని పొందుతాడు. అలా కాకపోతే ఇంద్రియాలు మనిషిని తప్పుదారి పట్టిస్తాయి. ఎంతటి మేధావి అయిన పతనం అవుతాడు.

భార్య భర్తలు ఒకరి కొకరు అనుకూలంగా చూస్తూ, వింటూ, తింటూ, పరిమళాలు, స్పర్శ అనుభూతులతో సమన్వయం సాదించటం ద్వార ఇంద్రియాలపై పట్టు సంపాదిస్తారు. భార్య భర్తల అన్యోన్యత వల్ల సమాజం మొత్తం దర్మబద్ధం అవుతుంది. వారికి కలిగిన సంతానం కూడ మానసిక అనారోగ్యం లేని వ్యక్తిత్వ వికాసంతో విద్యాబుద్ధులలో సాటి వారిలో ఉత్తములై తల్లిదండ్రుల యందు భక్తి గౌరవములు కలిగిన ఉత్తమ పౌరులు అవుతారు. ఎడమొగం పెడమొగంగా ఉన్నతల్లి దండ్రుల పెంపకంలో పిల్లలు ప్రతిభాహీనులుగా, అసాంఘీక శక్తులుగా మారితే వారు ఉన్నాలేనట్లే ఆ దంపతులో పుత్రవంతులు అయినా కానట్లే. దాంపత్య ధర్మం ఒక్కటి సరిగా ఉంటె చాలు మిగిలిన దర్మాలన్ని బతికి మనవజాతిని మంచిగా బతికిస్తాయి.

మంచి నడవడిక మహత్కార్యాలకు పునాది :

సమాజ మనేది భిన్నమతాలు, భాషలు కులాలతో కూడిన మనుష్యుల సమూహం ఏ ఒక్కరు ఏకపక్షంగా ఒంటరిగా జీవించలేరు. సంఘీ భావంతో అనేకులతో కలిసి జీవించాలి. ఎవరితో ఏ విదంగా ప్రవర్తించాలో తెలుసుకొని నేర్పుతో జీవిస్తేనే గౌరవం.

మంచి నడవడికకు తొమ్మిది సూత్రాలు

1. స్వజనుల పట్ల దాక్షిణ్యాభావం
2. సేవకుల పట్ల దయాగుణం
3. దుష్టుల పట్ల అప్రియభావం
4. సాదువుల పట్ల ప్రీతి
5. రాజుల పట్ల నీతిభావం
6. శత్రువుల పట్ల పరాక్రమం
7. పండితుల పట్ల గౌరవభావం
8. పెద్దలపట్ల సహనభావం
9. స్త్రీల పట్ల దిట్టతనం

తప్పనిసరిగా కలిగి ఉండాలి. స్త్రీలు అన్నిరంగాలలోను రాణిస్తున్నారు. పురుష అహంకారంతో స్త్రీల పట్ల చులకన భావం ఉండకూడదు అలాగే కామ వ్యామోహంతో చెడిపోకూడదు. ప్రేమ, పగ, వంటివాటితో ఉన్మాదులుగా మారకూడదు స్త్రీలను గౌరవించి ఆదరించాలి.

దంపతులు హృదయాలతో మాట్లాడు కోవాలి

దంపతులు వీలైనంతమితభాషణం నోటితోను అమిత భాషణం హృదయం తోను ఉండాలి. మాటలు పెరుగుతుంటె అనుకోకుండా అవి వివాదానికి దారి తియవచ్చు

ఇద్దరి స్నేహం కలకాలం నిలబడాలంటె ఈమూడింటికి చోటు ఇవ్వకూడదు.

1. వాగ్వాదం పెరిగిన

2. అదికమైన లావాదేవీలు నడచిన

3. భర్త ఇంట్లో లేనపుడు ఇతరులు భార్యతో తరచుగా మాట్లాడుతున్న ఆ ఇద్దరి మధ్య క్రమంగా స్నేహం చెడిపోతుంది. ఇద్దరు ఏ విషయంలోను వాదించుకోకూడదు. ప్రతి విషయములోను ఇద్దరికి సమానమైన అభిప్రాయం ఏర్పడక పోవచ్చు అటువంటి పరిస్థితులలో ఎవరో ఒకరు వెనకకు తగ్గి రెండవ వారి అభిప్రాయానికి ఆమోదముద్ర వేస్తే ఆ సంతోషంతో మరొక సందర్భములో వీరి అభిప్రాయాన్ని ఆవ్యక్తి కూడ గౌరవించడానికి అవకాశం ఉంటుంది అంతేకాని నేను చెప్పినట్లే జరగాలని ఏ ఒక్కరు మంకుపట్టు పట్టిన దంపతుల మధ్య స్నేహం చెడిపోతుంది అలాగే ఆర్థిక విషయాలలో కూడా ఒకరు మరోకరికి మంచిసలహా ఇచ్చెలాగే ఉండాలి. ఎవరి దనమైన ఇద్దరిదీ అనేభావన ఉండాలి. నీదినాది అనే వేరు బావంతో ఉండడం ఒకరు మరోకరికి అప్పుగా డబ్బివ్వడం వంటివి జరిగిన ఏదో ఒకనాటికి అనురాగం దెబ్బతినే ప్రమాదం ఉంది. అలాగే భర్త దగ్గర లేనపుడు. భార్య దగ్గరలేనపుడు భర్త పరస్త్రీ తోనూ అతిగాను తరచుగాను మాట్లాడుతున్నా అపార్థాలకు అవకాశం ఏర్పడుతుంది అందువల్ల వారి మధ్య స్నేహం చెడిపోయే ప్రమాదం ఉంది.

ఇంటికి వచ్చెకోడలు తల్లిదండ్రులను ఆనందాన్ని కలిగించేదిగా ఉండాలి. గుణవంతురాలు, సౌందర్యవంతురాలై ఉండాలి. గుణగణాలకు మొదట ప్రాధాన్యత అందానికి చివరి ప్రాదాన్యత ఇవ్వాలి, ప్రేమను ప్రదర్శించే అవకాశం భర్తకు తక్కువగా భార్యకు ఎక్కువగా ఉంటుంది. ఇలా దంపతులు ఒకరినొకరు దంపతులు హృదయాలతో మాట్లాడుకోవాలి.

కృతజ్ఞత ఉత్తమ ధర్మం :

ఎదుటి వారు చేసిన సహాయాన్ని గుర్తు ఉంచుకునే గుణాన్ని 'కృతజ్ఞత' అంటారు ఇది అన్ని ప్రాణుల మధ్య అన్యోన్యతను ఐకమత్యాన్ని పరోపకారాన్ని సేవా భావాన్ని పెంపొదిస్తుంది చేసిన మేలు మరచిపోతే దానిని 'కృతఘ్నుత' అంటారు కృతఘున్ని శవాన్ని కుక్కలు కూడ ముట్టవు.

పొందిన మేలు గుర్తు పెట్టుకోవడం సామాన్యధర్మం దానికి సమానంగా ప్రత్యుపకారం చేయడం మద్యమం దానికంటె మరింత ఎక్కువగా తిరిగి మేలుచేయడం ఉత్తమం బుద్ధిమంతులు ఇలా చెయ్యాలి.

సామాజిక శాంతికి, అభివృద్ధికి కృతజ్ఞత గుణమే మూలం. చెట్టు చిన్నదిగా ఉన్నప్పుడు మనం పోసిన కొద్దిపాటి నీళ్ళకు గుర్తుగా తాను ఎండలో మాడుతు మనకు నీడనిస్తుంది పండ్ల ఫలానిస్తుంది ఇలా ఉపకారం చేసిన వారందరికి ప్రత్యుపకారం చేస్తుంది.

ఎవరు బుద్ధి మంతులు :

ఈ ప్రపంచంలో మనం వ్యక్తిగా బ్రతకాలంటే వ్యక్తిత్వం, గౌరవం పొందాలంటె మంచి జ్ఞానం కలిగి ఉండాలి. జ్ఞానాన్ని సంస్కృతంలో 'పండా' అంటారు అదికలవారే పండితులు పండితులు కావలంటే ఈ మూడు సూత్రాలు పాటించాలి.

1. పరస్త్రీని తల్లిగా భావించాలి

2. ఇతరుల దనాన్ని మట్టి బెడ్డలుగా పరిగణించాలి.

3. అన్ని ప్రాణుల్ని తమతో సమానంగా చూడగలగాలి.

నమ్మకం సహజీవనానికి మూలం

కలసిమెలసి జీవించవలసిన సమాజంలో కపటత్వం, నయవంచన, మోసం, స్వార్థం స్వలాభం ఎదుటి వారిని బాధిస్తు ఉంటాయి నమ్మకమే సహజీవనానికి మూలం సమాజానికి మేలు చేసేవారు సజ్జనులు.

మంచిభర్త బార్యకి ఎంత అదృష్టమో!

"అనకూలం విమలాంగీం కుజాం కుశలాం సుశీల సంపన్నామ్ పంచలకారి భార్యాం పురుష పుణ్యో దయాల్లభతీ"

అనుకూలవతి, నిర్మలదేహం కలది, మంచి సంప్రదాయ కులంలోపుట్టిన తెలివైనది మంచి ప్రవర్తన కలది, ఇలా మనుస్మృతి 'స్త్రీ' ని పురుషుల భాగ్యదేవతగా చిత్రీ కరించింది. అనుకూలవతి అనేది. గుణానికి సంబందించింది విమలాంగి అంటె అంధగత్తె అనికాదు మనస్సు అందంగా ఉంటే దేహం అందంగా లేకపోయిన నిర్మలంగా ఉంటుంది కులమర్యాదల్ని కాపాడేవిధంగా ఉంటే ఆమె సత్కులీనురాలు అవుతుంది.

సమాజంలో ఉండే మర్యాదల్ని రక్షించే భార్య భర్తకి ఒకవరం. స్త్రీకి సంసారంలో నేర్పరితనం ఉండాలి. బిడ్డల్నీ సంపదల్నీ నైపుణ్యంగా రక్షించుకునే భార్య భర్తకి మరొక అదృష్టం మంచి స్వాభావం లేదా ప్రవస్తన కలిగి ఉన్న భార్య వల్ల భర్తకి ప్రత్యక్ష స్వర్గమే. శీలవతి భార్యగా దొరకడం ఎన్నో జన్మల అదృష్టం.

4. మానవ సత్సంబంధాలు అభివృద్ధి చెందాలంటె

- అన్నిటికి నేనే పెద్దవాడిననికాని, నేనే గొప్పవాడి ననికాని అహంభావం ప్రదర్శించకండి
- ఎవరి దేవుడు వారికి ప్రియుడు వారు ఆరాధించే దేవున్ని గురించి విమర్శించ కండి మతము లెన్నైన మానవత్వం ఒక్కటే.
- మితిమీరి అవసరాలు పెంచుకో కండి, అవసరాలకు మించి ఆశపడకండి
- మీరు చెప్పిందే సరియైనదంటూ మంకు పట్టు పట్టకండి, కాస్తంతపట్టు విడుపు చూపండి.
- ఇతరుల మాటలను, చేతలను జరుగుతున్న విషయాలను తప్పుగా అర్థము చేసు కోకండి, సలహాలు ఇవ్వండి.
- చిరునవ్వుతో పలకరించండం, ప్రేమగా మాట్లాడడం లాంటివి కూడ తీరిక లేనట్లు ప్రవర్తించకండి.
- మాటల్లో కాని చేతల్లోకాని, మర్యాదలేని పదాలు వాడకండి అనవసరమైన డాంభీకం చూపకండి.
- అర్థం లేకుండా పర్యవసనాలు ఏమిటో గ్రహించకుండా అనవసరంగా ఏదేదో మాట్లాడటం మానండి

- ఏది నిజమో ఏది అబద్దమో సరిగ్గా తెలుసుకోకుండా ఇక్కడ విన్నది అక్కడ అక్కడ విన్నది ఇక్కడ మాట్లాడటం మానండి.
- ఏ వ్యవహారంలోనైన తగాదాలో నైన నేర్పుగా ఓర్పుగా వ్యవహరించండి-న్యాయం చేయండి
- కొన్ని సందర్భాలలో కొన్ని సంకట పరిస్థితుల్ని ఓర్పుగా సహించి ఉండాలని గ్రహించండి.
- మానవులందరిలో ఉన్నది ఒకే రక్తం అందరిని గౌరవించండి.
- అవతలి వాళ్ళకు సంబంధం ఉన్నలేక పోయిన మీ మాటకి మీరు ప్రతి ఒక్కరికి దగ్గర అన్ని విషయాలు చెప్పడమనే అలవాటును మానుకోండి.
- మీ చెవిన పడ్డంత మాత్రాన ప్రతి విషయాన్ని నమ్మకండి చిన్న చిన్న విషయాలను పెద్దవిగా చేసుకోకండి.
- ఏదైన తాగాదా వచ్చినపుడు అవతలివాళ్ళే ముందుగా దిగి రావాలని ఎదురు చూడకండి, మీరే మాట్లాడటానికి ముందుకురండి.
- మీరు చెప్పినది సరైనది, మీరు చేసినదే సరైనదని వాదులాడకండి సంకుచిత మనస్తత్వాన్ని విడిచి పెట్టండి.
- మిగిలిన వాళ్ళకన్నా మీరే గొప్పవాళ్ళమనుకొంటు, మీ గురించి మీరు ఉన్నంతంగా ఊహించుకుంటూ గర్వపడకండి
- మీ స్వార్థంలో కొద్దిగానైన పట్టు విడుపులు ఉండాలి, ఇతరులకు నిస్వార్థ సేవలు చేయుటకు ప్రయత్నించండి.
- నీతి నిజాయితీలు, సత్ప్రవర్తన సద్బుద్ధి భక్తి క్రమశిక్షణ కర్తవ్యాపాలనంబు, సహనము సమయ స్ఫూర్తి సమయపాలన సంస్కార వినయ విధేయతలు నేర్పునకే సరియైన విద్య శ్రద్ధతో అర్థాన్ని విద్యార్థికి నేర్పవలయును మధుర భావాలు.
- మనిషికి మరణం సహజం బ్రతికి ఉన్నంత కాలం మానవ సత్సంబందాలు పెట్టుకోండి.

మానవత విలువలు

- సత్యం, అహింస ప్రేమ, కరుణ, దయ, ఆతృత్వం, సేవ, స్నేహం, శాంతం, సహనం, ఇవిమానవత విలువలు. అందరు కలిగి ఉండాలి.

సప్త వ్యసనాలు బావనలు

మానవుల వివేకాన్ని పోగొట్టి చెడ్డపనులు చేయించే దుర్వ్యసనాల మాయలో పడి తాముపతనం కావటమే కాక కుటుంబానికి సమాజానికి కూడ కష్టనష్టాలను కలిగిస్తాయి. సప్త వ్యసనాలు 1. మద్యపానం 2. స్త్రీ 3. వేట 4. జూదం 5. వాక్పారుష్యం (నోటి దురుసు) 6. దండ పౌరుష్యం (కఠినంగా దండించడం) 7. అర్థ దూషణం (దనం విచ్చల విడిగా ఖర్చు పెట్టడం).

ఎవరు అసలైన శత్రువులు :

మనిషి పుట్టిన వెంటనే ఆమనిషితో పాటే అప్పులు ఆత్మీయులు శత్రువులు, సంతాపాలు పుడుతూనే ఉంటాయి శత్రువులు రెండు రకాలు. ఒకరు క్రితం జన్మలో మనం చేసిన దుష్కృత్యాల మూలంగా ఏర్పడేవారు ఈ జన్మలో ఎంత సత్ప్రవర్తన కలిగి ఉన్నా ఈరకమైన శత్రువులు మనకు తప్పరు ఇంక రెండవది మనం తయారు చేసుకొన్నవారు.

మొదటరకం శత్రువులు : అప్పులు చేసిన తండ్రి, పాతివ్రత్యాన్ని తప్పిన తల్లి అందమైన భార్య జ్ఞానం లేని కుమారుడు వీరు నలుగురూ బందు రూపంలో శత్రువులు.

హిందూ సాంప్రదాయం

5. గీతా సారము

- ఏమి జరిగిందో అది బాగాజరిగింది
- ఏమిజరుగుతోందో, అది బాగా జరుగుతోంది.
- ఏమి జరగబోతోందో అదికూడ బాగానే జరగబోతోంది.
- నీది ఏమి పోయిందని ఎందుకు నీవు భాదపడుతున్నావు.
- నీవు ఏమి తెచ్చావని-అదిపోయిందని భదపడుతున్నావు?
- నీవు ఏమిసృష్టించావని, అదినష్టపోయిందనడానికి?

- నీవు ఏమి ఇచ్చావో, ఇక్కడనే ఇచ్చావు
- ఈవేళ ఏదినీదో- అది నిన్న ఎవరిదో, మరెవరిదో, ఎల్లుండి ఎవరిదో మరేవరిదో అయిపోతుంది.

పరివర్తన సంసారం యొక్క నియమం.

6. దైవ ప్రార్థన

కరుణా మూర్తియగు సర్వేశ్వరా! మా చిత్తము సర్వకాల సర్వావస్థల యందును నీ పాదారవిందముల యందు లగ్నమై అచంచలమైన భక్తితో కూడి యందునట్లు అనుగ్రహింపుము.

పరమ దయానిధీ! ప్రాత: కాలమున నిద్రలేచినది మొదలు మరల పరుండు వరకును మనో వాక్యములచే మా వలన ఎవరికిని అపకారము కలుగ కుండునట్లును, ఇతర ప్రాణికోట్లకు ఉపకారము చేయులాగునను సద్బుద్ధిని దయ చేయుము.

సచ్చిదానంద మూర్తీ! నిర్మలాత్మా! మా యంత: కరుణమునందు ఎన్నడును ఏ విధమైన దుష్ట సంకల్పముగాని, విషయ వాసనగాని, అజ్ఞాన వృత్తిగాని, జొర బడకుండునట్లు దయతో అనుగ్రహింపుము.

వేదాంత వేద్యా! అభయన్య రూపా! మా యందు భక్తి జ్ఞాన, వైరాగ్య భీజములంకురించి శీఘ్రముగా ప్రవృద్ధి ములగునట్లు ఆశీర్వదింపుము! మరియు ఈ జన్మమునందే కడ తేరి నీ సాన్నిధ్యమున కేతెంచుటకు వలసిన శక్తి సామర్థ్యములను కరుణతో నొసంగుము.

దేవ! నీవు భక్త వత్సలుడవు! దీనుల పాలిటి కల్ప వృక్షమవు నీవు తప్ప నాకింకెవరు దిక్కు! నిన్ను అశ్రయించితిని, అసత్తునుండి సత్తునకు గొనిపొమ్ము! తమస్సు నుండి సత్తునకు గొనిపొమ్ము! తమస్సునుండి జ్యోతిలోనికి తీసికొని పొమ్ము! మృత్యువునుండి అమృతత్వమును పొందిపజేయుము. ఇదేమావినతి అనుగ్రహింపుము. నీదరి జేర్చుకొనుము పాహిమాం, పాహిమాం, పాహిమాం, పాహి ఓంతత్‌సత్.

మనిషికి బాహ్య సౌందర్యంకంటె అంత: సౌదర్యం ప్రధానం ఆత్మ శుద్ధిగల వారికి ఆచార వ్యవహారాల్లో ఒక ప్రత్యేకత గోచరిస్తుంది అలాంటివారు. మంచి ఆలోచనలతో మంచి మాటలలో మంచిపనులు చేస్తుంటారు అలాంటి వారిపై దేవుని కరుణా కటాక్షాలు ప్రసరిస్తాయి.

7. పండుగలు

ఆచారలపై అవగాహన

వినాయక చవితి- విజ్ఞాన సమృద్ధి :

- మనం జరుపు కునే విజ్ఞాన భరితమైన విశేష పర్వదినం వినాయకచతుర్థ భాద్ర పదశుద్ధచతుర్థి-విఘ్నాలకు అధిపతిగా పార్వతీ నందనుడు నియమింపబడిన తిథి.
- వినాయకున్ని చూసి చంద్రుడు నవ్వినందుకు పార్వతి దేవి కోపించి చంద్రుణ్ని ఎవ్వరు చూడరాదని శపించింది. అందురు ఆమెను ప్రార్థించగా బాధ్రపదశుద్ధ చతుర్థి నాడు వినాయక వ్రతం చేసి కథవిని అక్షంతలు చేసుకొన్నావారు చంద్రుణ్ని చూడవచ్చును పరిహారం చెప్పింది. అప్పటి నుంచి అన్ని లోకాలో ఈ తిథినాడు వినాయకుణ్ని పూజిస్తున్నారు.

మట్టిలోపుట్టి మట్టిలో మనం కలసి పోతున్నట్లే మట్టితో చేసిన గణపతి బొమ్మను పూజించి నీటిద్వార మట్టిలోకి చేర్చటం అనావాయితి, వినాయకుని రూపంలో ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. ఏనుగుతల దృడదిక్షను, పెద్ద చెవులు ఎదుటివారు చెప్పింది విచక్షణతో వినడాన్ని తొండం కార్య కౌశలాన్ని ఏకదంతం తగ్గిన అహంకారాన్ని పెద్దకోరలు ఏదైన తినగల శక్తిని పెద్దపొట్ట అన్నిటినిదాచు కోగల సామర్థ్యాన్ని నగమజ్ఞోపనీతం. విషజంతువులను యజ్ఞసూత్రంగా ములుచుకునే విగ్రహాన్ని నాలుగు చేతులు చిత్తమనస్సు బుద్ధి అహంకారాలను మూసిక వాహనం చిన్నదిగా కనిపిస్తు తనకు ఇష్టమైన దానికోసం ఎక్కడికైన తవ్వుకు పోయే మంచిదారిలో నడి చేచాతుర్యాన్ని నీ రాసనంలో మడిచి ఉన్న ఎడమ కాలు విగ్రహించిన మనస్సును, వ్రేలాడుతున్న కుడికాలు నిర్ణయాత్మక బుద్ధిని సూచిస్తు గణేశుడు రూపుదిద్దు కొన్నాడు.

వినాయక చతుర్థి పుజాద్రవ్యాలు నైవేద్యాలు ఆరాదన విధానం, వడపప్పు పానకం ఉడకబెట్టి చేసిన ఉండ్రాళ్ళు, నీచోట ఉన్న ప్రకృతిలో ఆరోగ్యాన్నిచ్చె మూలికలు ఔషదాలు ఉన్నాయి. 21 రకాల ఆకులతో పూజిస్తారు ఓషదులలో గరిక శ్రేష్టమైనం ఇది చర్మవ్యాధుల్ని పోగొడుతుంది ఈ పూజ ఆడంబరం కోసం పాడిపంటలు కృషి జీవనవికాసం శారీరక మానసిక ఆరోగ్యవిజ్ఞానం కోసం, తరాల మధ్య అంతరాలు తొలిగి అనుబంధాలు పెరగడం కోసం తల్లి దండ్రులపై గౌరవం ఇనుమడించటం కోసం తోబుట్టువులు సఖ్యతతో ఉండటం కోసం హస్యరాసాన్ని దుర్వినియోగం చేయకుండా ప్రవర్తనను తీర్చిదిద్దడం కోసం సత్రాజిత్తులా సంపదలు భాగానే అహంకరించ కూడదని చెప్పడం కోసం వివేకంతో విజ్ఞానాత్మకమైన వినాయక చతుర్థి వ్రతాన్ని జరుపుకుంటాం.

వినాయక చవితి :

పూజలో ఉపయోగించే 21 రకాల పత్రాలూ ఔషదీ స్వభావం కలిగినది. వాటి నుండె వెలువడేగాలి, పరిమళాలు ఆరోగ్య ప్రదమైనవి కుడుములు జీర్ణశయ గోడల్ని శుభ్రం చేస్తాయి.

శ్రావణమాసం :

పాదాలకు పసుపు పూసుకోవడం గుమ్మాలకు మామిడి తోరణాలు కట్టడం, సాతాళించిన శనగలను నైవేద్యంగా స్వీకరించడం, వీటన్నింటి లోను ఆరోగ్యపరమైన అంశాలు ఇమిడి ఉన్నవి

దసరా :

పనిముట్లనూ వ్యవసాయ పరికరాలను శుభ్రం చేసికోవడం పోలం దున్ను అవి ఉపయోగపడుతాయి

దీపావళి :

బాణాసంచా కాల్చడం అరుతువులో వాతావరణంలో పెరిగే వివిధ రకాల క్రిములను సంహరిస్తుంది

కార్తికమాసం :

తులసి, బిల్వ పత్రాలు క్రిమి సంహారకాలుగా పనిచేసి చర్మ కాంతిని పెంపొందింప చేస్తాయి చన్నిటి స్నానం ఉపవాసం వంటివి క్రమ శిక్షణను పెంచుతాయి

అట్లతద్దె నోము :

ఆనాడు అట్లు తినడం ఆటలాడటం, ఊయాల లూగడం వంటివి కన్నె పిల్లలకు నడుము గట్టి చేసేందుకు ఉద్దేశించినవి.

సంక్రాంతి :

ముగ్గులు, గొబ్బిళ్ళు ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయి భోగిపిడకలు వేసిన పొగదోమలను నిర్మూలిస్తుంది

ఉగాది :

పచ్చడి చర్మరోగాలను జీర్ణశయ సంబంధమైన రోగాలను దూరం చేస్తుంది.

ఆలయానికి వెళ్ళడం :

ప్రదక్షిణలు, సాష్టాంగ నమస్కారములు, తీర్థప్రసాదాలు వంటివన్నిసామాజిక జీవన మాధుర్యాన్ని తెలియ జేయడంతోపాటు ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయి.

దసరాపండుగ :

ఆశ్వయుజ మాసం దసరా పండుగ మహలయ అమాఆస్యనుండి దేవి నవరాత్రులు ప్రారంభమవుతాయి శ్రీదుర్గాదేవి వివిధ రుపాలలో దర్శనమిస్తుంది

మొదటి రాత్రి :

పాడ్యమినాడు బాల త్రిపుర సుంగరీదేవి షోడశీవిద్యకు ఈమే ఆది దేవత, మనస్సు బుద్ధి అహంకారము ఈమే ఆదినంలో ఉంటాయి 9 సం॥లోపు బాలికను షోడ శోపచార విధిగా పూజించి వారికి కొత్తబట్ట పెట్టాలి 'ఓం వెం హ్రీం శ్రీం' బాల త్రిపుర సుందర్యైన మెనమ: అనె మంత్రాన్ని 108 సార్లు జపిస్తే శీఘ్రుపతితాలు కలుగుతాయి.

రెండవ రాత్రి :

విదియనాడు అమ్మవారు గాయత్రీ దేవి రూపంలో దర్శనమిస్తుంది ఈమెను పూజిస్తే వంశాభి వృద్ధి, అయుర్ వృద్ధి ధనాభివృద్ధి కలుగుతాయి నా గాయత్ర్యా : వరం మత్రంనమాతు: పర దైవతమ : ఈ మంత్రం జనించాలి.

మూడవ రాత్రి :

తదిమనాడు శ్రీమహలక్ష్మీ శ్రీలలితా త్రిపుర సుందర దేవి దర్శనమిస్తుంది నాలుగేళ్ళ బాలిక కళ్యాన జగణ్మాతగా పుజీపబడుతుంది-రక్త భీజుడు అనే రాక్షసుని సంహరించి లోకాన్ని కాపాడుతుంది మనస్సులో ఆ శాంతిని తోలగించి ప్రశాంతతను ప్రసాదిస్తుంది. ఈ తల్లి సర్వమంగళాకారిణి సకల సౌభాగ్యాల ప్రదాయిని ఆనంద దాయిని ప్రసన్న వదనంతో ఉంటుంది ఈమోను ఓం శ్రీం హ్రీం క్లీం అనే మంత్రంతో జపించాలి.

నాల్గవ రాత్రి :

చవితి నాడు అన్నపూర్ణ దేవిగా దర్శనమిస్తుంది ఈమెను కొలిస్తే ధన దాన్యాలతో ఇల్లు తులతూగుతుంది మెదస్సు పెరుగుతుంది మధుర భషణం వాక్శుద్ధి భక్తి శ్రద్ధలు కలుగుతాయి. ఓం నమో భగవత్యస్సపూ రాశి మమా భిలషిత మహిదేవ్యన్నం: స్వాహ: అనే మంత్రంతో పుజించాం.

ఐదవ రాత్రి :

పంచమి: నాడు సరస్వతి రూపంలో దర్శనమిస్తుంది ఈమెను పూజిస్తె సకల విద్యలు కలుగుతాయి మనశ్శాంతి కలుగుతుంది విద్యార్థులుకు చక్కని బుద్ది వికాసాం కలుగు తుంది మంత్రం ఓం వీం హ్రీం. శ్రీం శ్రీ మాత్రే నమ:

ఆరవరాత్రి :

షష్టినాడు మహాలక్ష్మీదేవి గా దర్శనమిస్తుంది. ఏడేళ్ళ బాలిక చండి కాత్యాయనిగా పూజలు అందుకుంటుంది ఈమెను ప్రార్థిస్తె శని, సంబందిత గ్రహాలు, గృహదోషాలు తొలగి ఐశ్వర్యప్రాప్తి కలుగుతుంది.

ఏడవరాత్రి :

సప్తమీ : నాడు దుర్గాదేవి రూపంలో దర్శన మిస్తుంది నిషిచాసురుడనే రాక్షసుని సంహరిస్తుంది ఈమే త్రివేంధ్ర ,నారిహి శత్రువుల వల్ల మృత్యువు వల్ల భయంలేకుండా సర్వభయాదరులు అవుతారు.

యనమిదవరాత్రి :

అష్టమినాడు రాజరాజేశ్వరి ఈమే అపరాజిత అనె నామాంతరం ఉంది ఈమెను పూజించడం వల్ల ధైర్య పరాక్రమాలు, శత్రునిర్మూలన, దీర్ఘారోగాలు నిర్మూలన జరుగుతాయి 9 సం॥ల బాలిక పేరు దుర్గ రుద్ర శక్తిగా సింహకారుడనె రాక్షసుని వదించి లోకాన్ని రక్షిస్తుంది ఈరోజునె దుర్గాష్టమి జరుపుకుంటారు.

తోమ్మిదవరోజు :

నవమినాడు సుహాసిని పూజ చేయడం ఆచారం ఈ రోజు మహిషాసుర అవతారంలో చీకటి అనెరాక్షసున్ని సంహరించింది 10 సం॥లు బాలిక సుభద్రరుద్రశక్తి రూపంలో సింహాకారుడనే రాక్షసున్ని సంహరించింది ఓం ఏం క్లీం హీం క్లీం హసకహంహ్రీం సో: సకల హ్రీం అనెమంత్రాన్ని జపిస్తె కుటుంబ సౌక్యం సంసారభాదలు, తొలగి, జ్ఞానం క్రీయశక్తులు వశమవుతాయి.

పదవరోజు దశమి :

దేవినవరాత్రి ఉత్సవాలు దశమినాడు ముగుస్తాయి వివిధరుపాలలో దుష్టశక్తులపై విజయం సాధించి సింహాసనాన్ని అధిష్టించిన శ్రీ రాజరాజేశ్వరిగా పూజలందుకుంటుంది అమ్మవారిని పూజించిన వారు కామ, క్రోధ లోభ మోహ మద మాత్సర్యాలను జయించిన వారగుదురు శ్రీరాముడు విజయ దశమినాడు జమ్మిచెట్టుకు ప్రదక్షిణం చేసి రావణ సంహారానికి బయలుదేరాడు, అర్జునుడు తన గాండీవాన్ని జమ్మిచెట్టుపై దాచుకున్నాడు పాపాలను పోగొడుతుంది 'దేవిం నేమి సదా మ్యయ జననీం శ్రీరాజ రాజేశ్వరిమ్'.

శివరాత్రి :

శివుడు లింగరూపంలో ఉద్భవించినదీ, బ్రహ్మదేవుడు జీవకోటిని సృష్టించడానికి అంకురార్పణ చేసినది మాఘబహుళ చతుర్థశి అర్ధరాత్రి నాడే, ఈ పవిత్రమైన రోజునే శివరాత్రి అని పేరు. ఎప్పుడూ లింగరూపంలో ఉండే ఈశ్వరుడు ఆరూపంనుంచి నిజరూపంలో సాక్షాత్కరించే పవిత్రమైన రోజు, క్షీరసాగరమథనంలో మెదటగా వెలువడిన హాలాహాలాన్ని భక్షించి కంఠంలో నిలుపుకొని గరళ కంఠుడిగా నీలకంఠుడిగా పేరు పొందినది ఈ రోజే అందుకే శివభక్తులు ఈరోజున శివ రాత్రి వేడుకలు జరుపుకుంటారు.

ఉపవాసం-జాగరణ :

ఉపవాసంలో ఉప అంటె దగ్గర అని, వాసం అంటే నివసించడం అనిఅర్థం. అంటె భగవంతునికి దగ్గరగా నివసించడం అన్నమాట. కడుపునిండ తిన్నవారు భగవంతుని మీదలగ్నం చేయలేరు కాబట్టి స్వల్పంగా అల్పాహారాన్ని లేదా పాలు, పండ్లు నీరు వంటి వాటిని మాత్రమే తీసుకుంటారు మనస్సును దేవుడి మీద లగ్నం చేయడంకోసమే ఉపవాసదీక్ష.

శివపార్వతులుని ఈజగత్తుకే తల్లి దండ్రులు. ఏతల్లిదండ్రులైనా సరే మంచిని బాగున్న వాటిని పిల్లలకిచ్చి తల్లిదండ్రులైన తాము వాళ్ళ పుత్రులకంటే తక్కువ స్థాయి కలవాటిని సంతోషంగా స్వీకరిస్తారు అలాగే శివపార్వతుల కళ్యాణం మాఘబహుళ చతుర్థశినాడు అందరికి అహ్లాదకరమైన వసంతకాలాన్ని మనకిచ్చి ఆకులు రాలే శిరాన్ని తమ వివాహానికి ఎన్నుకొన్నారు మంచి వెన్నెల కాసే పున్నమిని మనకిచ్చి చిమ్మ చీకట్లు కమ్ముకునే బహుళచతుర్థశితాము తీసికొన్నారు. మంచి మల్లెన్ని మనకు విడచి వాసన సౌందర్యం లేని తుమ్మి పూలే తమపెండ్లికి చాలనుకున్నారు చక్కటి సువాసన నిచ్చె చందనాన్ని మనవరం చేసి విభూతినిచాలనుకున్నారు. చివరికి ఉరేగింపుకు ముసలిఎద్దునీ అలంకారంగా పాములీ వారు ఎన్నుకున్నారు. అందుకే ఈ జగత్తుకు వారిని తల్లిదండ్రులు అంటారు.

ఒకసారి రాక్షసులు ఇంద్రలోకంపై దండెత్తారు దేవరాజు ఇంద్రుడు రాక్షసులతో తీవ్రంగా పోరాడారు. అయితే ఈ పోరులో రాక్షసులదే పై చేయికా మారింది. ఇంద్రుని బలం క్షీణించి అలసి సొలసి స్మృతి తప్పినేల పైకి ఒరిగి పోయాడు. ఈ పరిస్థితిలో మహేంద్రుని భార్య శచీదేవి యుద్ధంలో విజయం సాదించడానికి తగిన బలం ప్రసాదించవలసినదిగా త్రిమూర్తులను ప్రార్థిస్తు ఒక రక్షా బంధనాన్ని భర్త చేతికి కట్టి ఆయనను ఉత్సాహపరుస్తూ తిరిగి యుద్ధానికి పురికొల్పింది. రక్షాబంధన దారణతో నూతనోత్తేజం పుంజుకున్న ఇంద్రుడు ఈ సారి యుద్ధంలో రాక్షసులను జయించాడు.

రక్షా బంధన ప్రాముఖ్యత :

రక్షాబంధన ప్రాశస్త్యాన్ని గుర్తించిన దేవతలు ఆనాడు శ్రావణ పూర్ణమ కావడంతో నాటి నుంచి ప్రతిశ్రావణపూర్ణమ నాడు ఎవరి శ్రేయస్సునైతే తాము కాంక్షిస్తున్నామోవారికి బలాన్ని శక్తిని ప్రసాదించి రక్షనను ఇవ్వవలసిందింగా కోరుతు వారి ముంజేతికి రక్షకంకణాన్ని కట్టడం ఆచారంగా మారింది నేటి కాలంలో మాత్రం తమకు రక్షణ ఇవ్వ వలసినదిగా కోరుతూ ఆడపడచులంత శ్రావణ పూర్ణిమనాడు తమ సోదరులకు చేతికి రక్షబంధనము కట్టె సత్సంప్రదాయా నెలకోవడం సంతోషకరం. ఈకట్ట బోయే రక్షిక (రాఖీ) నిదైవం, ముందుంచి పూజ చేయాలి. పూజ శక్తితో కూడుకున్న ఈ రక్షికని ఒక సంవత్సరం కాలం పాట అండగా నిలువాల అని ఆవ్యక్తి ముంజేతికి కట్టాలి. కట్టుకున్న వ్యక్తి తప్పక అండగానిలుస్తాని ప్రమాణం చేయాలి.

ఇలాకట్టడాన్ని 12 గం॥ లనుండి 3 గంటల మధ్యలో కట్టాలి. ఇది కేవలం స్త్రీలు మాత్రమే కట్టాలనే నియమం ఎక్కడ లేదు పురుషులకు పురుషులు కూడ కట్టుకోవచ్చు.

8. మహర్దశ

- సువర్ణ ఆభరణాలు దరిస్తే అయుర్వృద్ధి
- చక్కని దుస్తులుదరిస్తే తేజస్సు
- ప్రసన్నగా ఉంటే ఆరోగ్యం
- ఎప్పుడు ఆనందంగా ఉంటే లక్ష్మీపదం

- పట్టుదలతో కృషి చేస్తే సంపూర్ణ విజయం
- ఒకరికి సహాయ పడితే క్షేమం
- తృప్తి వుంటే నిత్యం యవ్వనం
- నవ్వుతు ఉంటే దవ్వసౌందర్యం
- మదురంగా మాట్లాడితే మంగళకరం
- మితంగా భుజిస్తే చక్కని రూపం.
- పరుండు వేళ కాలుపైకాలు వేయరాదు చేతులు వేళ్ళ మద్యలో వేసి ఉంచరాదు.

ధనం తగ్గినా-కీర్తిని పెంచెదానం :

మనిషి దనం సంపాదించడంలో తనపని అయిపోయింది అనుకోకూడదు. సంపాదించినదానిలో కనీసం 4 వ వంతు బీదలకు దానం చేయాలని శాస్త్రాలు చెబుతున్నాయి. దానితో కీర్తిపెరుగుతుంది. సాన పట్టిన వజ్రం ఎత్తు తగ్గిన దానిధర పెరుగుతుంది.

భోజనానంతరం శతపథంగత్వా

తదనంతరం తాంబులం

శయనే వామ భాగంచ

సర్వేజనా సుఖినో భవంతు

భావం : భోజనం చేసిన తర్వాత కనీసం 100 అడుగులు నడవాలి. ఆ తర్వాత తమల పాకులో లవంగాలు, సువాసన కలిగించె జాజికాయ, జాపత్రి, దాల్చిని చెక్క, యాలకులుపచ్చికర్పూరం, కస్తూరి, కుంకుమ పువ్వు ఇలాంటి ఆరోగ్యానికి ఉపయోగపడే ద్రవ్యాలు వాడాలి. ఎప్పుడు పడుకొన్న ఎడమవైపు తిరిగి పడుకోవాలి-మనంతీసి కొనె ఆహరం పొట్టను 3 భాగాలుగా విభజించి భుజించాలి.

1. ఆహారం 2. నీరు 3. గాలి కొరకు

పై ఆగ్రహించకు ఆలస్యం అయినంత మాత్రమున వాలిని తిరస్కరించినట్లు కాదు. నిజమైన ప్రార్థణ వల్ల నీ యోగ్యతను బట్టి ఒక్కొక్క సారి మంచి ఫలితం లభిస్తుంది.

రోగాలకు కారణం :

పుట్టినది మొదలు మరణించే వరకు మానవులు ఎప్పుడు పూర్తిగా సుఖంగా ఉండలేదు ఎదోఒక అనారోగ్యం కలుగుతునే ఉంటుంది మనసికంగా కూడ అనారోగ్యం వస్తునే ఉంటుంది. పూర్వ జన్మలో చేసిన పాపం ఈ జన్మలో రోగాల రూపంగా భాధిస్తుంది ఎవరు చేసినకర్మ వారు అనుభవించక తప్పదు ఆబాధల నుండి ఉపశమనం కలగటానికి నివార నోపాయాలు మహర్షులు చెప్పి ఉన్నారు.

1. ఔషద సేవనం
2. దానాలు చెయ్యడం
3. గ్రహలకి జపంచేయడం
4. హామం మంత్రంతో నిప్పును అగ్నిలో ఆహుతి చేయాలి.
5. దేవతారాధన-సంతృప్తిగా పూజించాలి.

కనుక పాపలు చెయ్యకండి మరు జన్మలో ఆరోగ్యంగా ఉండండి.

ఆత్మీయతకు, గౌరవానికి చిహ్నాం నమస్కారం :

మనలోని అహంకారాన్ని అణిచి ఎదుటి వారిని గౌరవిస్తు వారి ముందు మన వినయాన్ని ప్రదర్శించే గొప్ప సంస్కారమే నమస్కారం.

నమస్కార ప్రక్రియ-తలను మనస్పూర్తిగా కిందకు దించాలి, చేతులను చాతీకి అన్చి రెండు చేతులను జోడించి హృదయపూర్వకముగా నమస్కారం చేయాలి.

కారాగ్రేవసతే లక్ష్మీ

కరమధ్యే సరస్వతి

కరమూలేన స్థితి గౌరి

ప్రభాతే కర దర్శనం

తనకంటె చిన్నవయస్సు వారికి నమస్కరిస్తే వారికి ఆయుక్షీణమని పెద్దలు చెబుతుంటారు. కొన్నిసందర్భాలలో వయసు తొనిమిత్తం లేదు విద్యాధకులు, అధికారంలో ఉన్నవారు పూజలు, వ్రతాల్లో, సభలు, సమావేశాలలో, తమపిల్లలు, ముత్తయిదువులను ఏవయస్సు వారికైన నమస్కరించవచ్చు.

నీతి పదాలు :

వచ్చేవి పోవేవి-2-దన-పేదరికం

పోతేరానివి-2-ప్రణం-మానం

వస్తేపోనివి-2-కీర్తి-అపకీర్తి

స్థిరముకానివి : 1 భార్య-పుత్రుడు

2 ధనము-యవ్వనం

3 బందువులు-మిత్రులు

స్థిరమైనవి : 1 ధర్మం-కీర్తి

సేవలు నాలుగు రకములు

1. ధనం ద్వార సేవ చేయుట
2. జ్ఞానం ద్వార సేవ చేయుట
3. అధికారం ద్వార సేవ చేయుట
4. శక్తి ద్వార సేవ చేయుట

స్త్రీ దైవశక్తి స్వరూపాలు (3)

1. సంపద శక్తి స్వరూపం (లక్ష్మీదేవి)
2. విధ్యాశక్తి స్వరూపం (సరస్వతి దేవి)
3. శక్తి స్వరూపం (కనకదుర్గా దేవి)

దశ మహదానాలు :

ఈ జన్మలో తెలిసి తెలియక చేసిన తప్పులను నిష్కృతి కోసం దశ మహదానాలు చేయాలి.

1. గోదానం : జన్మ రాహిత్యం కలగటానికి చేస్తారు.
2. సువర్ణదానం : బ్రాహ్మణ హత్యాదోష నివారణకు

3. రజితదానం : సువర్ణదానం తర్వాతి స్థానం రజితదానానం
4. దాన్యదానం : ఎవరికైన భుక్తి చెడగొడితె ఆప్రభావంకుటుంబ సభ్యుల పైన పడకుండా చేసుంది.
5. వస్త్రదానం : గతించిన వ్యక్తి జన్మరాహిత్యం కలుగుతుంది
6. నెయ్యిదానం : వంశాబివృద్ధికి చేస్తారు
7. తిలోదక దానం : ఆత్మకు అవసరమైన ఆహారం లభిస్తుంది.
8. సాలగ్రామదానం
9. లవణ దానం : మృధ్యు దోషనివారణకు
10. బెల్లందానం : సకల దోషాలనివారణకు.

పుష్కర స్నానాలు :

శ్రీరాముడి ఆజ్ఞమూలంగా ముల్లోకాల్లో ఉన్నకోటి తీర్థాలు భద్రాద్రి తీరంలో ప్రవహిస్తున్నాయట అందువల్లె పుష్కర స్నానం చేస్తారు.

మహనంది :

కర్నూల్ జిల్లా నంద్యాలకు 14 కి॥మీ దూరాన ఉన్న శైవ క్షేత్రం మాహనంది ఇక్కడ 15 కీ॥మీ దూరంలో 9 నంది విగ్రహాలు ఉన్నాయి. ఇక్కడి కోనేరులో నీరు శు ద్ధ స్పటిక వర్ణంలో కనిపిస్తుంది. ఇక్కడ పుష్కరిణిలోని నీరు అమృతంగా ఉంటుంది.

ఆంజనేయ స్వామి :

ప్రతిగ్రామంలో ఆంజనేయస్వామి ఉండాలి ఆంజనేయుడు వాయు పుత్రుడు ఎగిరి పోయోగుణము కావున ఇతని గుడిపై కప్పు ఉండదు శనైశ్వరుని అనగ దొక్కిన వాడు కావున ఇతనకి తైలంతో స్నానం చేయిస్తారు ద్వైత, స్మార్థ పీఠముల వారు-చందూరం పూస్తారు. ఆంజనేయ స్వామికి దక్షిణ ముకముగా కూర్చోని పూజ చేయుదురు.

9. మత గురువులు

వీరబ్రహ్మంగారు :

వీరి తండ్రి పేరు పరిపూర్ణమచార్యుడు తల్లి ప్రకృతాంబ పుట్టిన కొద్ది కాలంలోనే చనిపోయినారు కొన్నాళ్ళు అత్రిమహముని ఆ బాలుని పెంచి బిడ్డలు లేని వీరబోజయాచార్యుడు వీరపాపమాంబ అనే దంపతులకు పెంచు కొమ్మని ఇచ్చినాడు. మైసూర్ రాష్ట్రములో 12సం॥ల వమస్సులో అడవులకు వెళ్ళి తపస్సు చేశాడు కులవృత్తి శిల్పం వడ్రంగం కమ్మర బంగారం మొదలయినవి కందిమల్లయ్య పల్లెలో స్థిరపడ్డారు. అక్కడ మఠం నిర్మించుకొని జనులకు హితభోద చేశారు. గోవిందమ్మా అనే ఆమెను వివాహమాడినాడు.

'కులమత బేదం వద్దు అందరు సమానులే ఏ కులమని నను వివరమడిగితే ఏమని తెలుపుదు లోకులకు-పలుగాకులకు'

<u>సత్యసాయి బాబా</u>

- మహాభి నిష్రమణం (24-04-2011) గం॥ 7-40 ని॥
- మహాసమాధి తేది 27-04-2011 అంత్యక్రియలు
- జననం, 23-11-1926
- త్రివేణి సంగమం నుంచి తెచ్చిన పవిత్ర జలాలతో పార్ధీవదేహానికి అభిషేకం
- కారు క్షేత్రం నుంచి తెచ్చిన పవిత్రమైన మట్టితో సమాది
- మాహా సమాదివద్ద సత్యసాయి స్వర్ణవిగ్రహం
- మానవ సేవే మాధవ సేవగా, సర్వ మత సారం సాయి అభిమతం, సత్యం, దర్మం, శాంతి, ప్రేమ, అహింసతను ప్రబోధించారు.

అనంతపురం జిల్లాలో ఓ మారు మూలు గ్రామం గొల్లపల్లి (పుట్ట పర్తి)లో ఈశ్వరాంబ, పెదవెంకమరాజు దంపతులకు 1926 నవంబర్ 23 సత్యనారాయణ రాజు జన్మించారు. పుట్టపర్తి ప్రాథమిక పాఠశాలలో 1931 నుంచి 1936 వరకు విధ్యాభ్యాసం చేశారు. 6 వ తరగతి నుంచి బుక్కపట్టనంలో 9 వ తరగతి పూర్తి

చేసారు. తన 14 వ ఏట ఉరవకొండలోని ఒక బండరాయిపై మల్లెపూలు చల్లి 'సత్యసాయిబాబా అని పేరును సృష్టించి అవతారపురుషునిగా ప్రకటించుకొన్నారు. గొల్లపల్లి గ్రామం పేరును పుట్టపర్తిగా నామకరణం చేశారు 1948 లో ప్రశాంతి నిలయమందిరాన్ని నెల కొల్పారు. ఎంతో ఉత్తమమైన మానవ జన్మ ఎత్తిన మనిషి తన తోటి జీవులతో సఖ్యతగా మెలగాలని బోధించారు. తోటిమనిషికి సాయం అందించని జన్మ నిరర్థకమన్నారు. అదేవిదానాన్ని ఆయన పాటించి విద్య, వైద్యం తాగునీటి పథకాలను అంధించటమే కాదు, దేశ వ్యాప్తంగా ఏ ఉపద్రవం ఏర్పడినా సహాయ సహకారాలు అందించేవారు.

కుటుంబ జీవన వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది ఆ వ్యవస్థ పటిష్టంగా ఉంటేనే జాతిపటిష్టంగా ఉంటుంది. సకల చరాచర జగత్తులో దేవుడు ఒక్కడే బార్యా భర్తలు అవగాహనతో కలిసిమెలిసి ఉండాలి. ఒకరి అభిప్రాయాలను మరొకరు గౌరవించుకోవాలి. నీతినియమాలు పాటిస్తూ త్యాగ గుణంతో పాటు, ఆత్మవిశ్వాసం, స్తైర్యం పెంపొందించుకోవాలి-అందరి హృదయాలలో వెలిగేది ఒకే దేవుడు. అన్నిమతాలు ఆభగవంతుడి కీర్తిస్తున్నాయి అన్ని భాషలు ఆ పేరే చెబుతున్నాయి భక్తులను బంగారు ఎలాగున్నావు బాగున్నావా. అంతమంచే జరుగుతుంది బంగారు అంటు పలకరించేవారు.

- భగవంతుని నమ్ము మనుషులందరికి భగవంతుడు ఒక్కడే
- ఎవరి మతాన్ని వారు అనుసరిస్తారు
- సత్ప్రవర్తన నిజాయితీ తో మనిషి జీవించాలి
- అన్ని మతాలను గౌరవించాలి
- పేదలకు, రోగులకు అవసరంలో ఉన్న వారికి నిస్వార్థసేవ చేయాలి ప్రతి ఫళాన్ని కాని, యశస్సునుకాని కాంక్షించి ఏ సేవ చేయకూడదు.
- సత్యాని కున్న విలువను తెలుసుకొని అనుసరించాలి.
- భగవంతుని ప్రేమించాలి. సచ్చీలత కలిగి ఉండాలి శాంతిని అనుసరించాలి.
- సకల ప్రాణుల పట్ల ప్రేమ కలిగి ఉండాలి.

- తల్లి దండ్రులు గురువులు పెద్దల పట్ల భయభక్తులు కలిగి ఉండాలి.
- ఈ దేహాన్ని ఎన్ని విధాలుగా పోషించినా ఏనాడో ఏక్షణాలో ఎలాపోతుందో ఎవరికి తెలీదు, ఏనాటికైన మృత్యువుతప్పేదికాదు, అదిసృష్టి దర్మం కూడా అందుకని దేహాభిమానం విడిచిపెట్టాలి ఆత్మాభిమాన పెంచుకోవాలి.

బ్రహ్మకుమారీ

సమాజం అనేక చెడు ప్రవర్తనలతో చుట్టు ముట్టు కించబడింది. నలుమూలలా నైతిక పతనం చరను సీమను చేరుకొన్నది. ఇటువంటి విపరీత పరిస్థితులలో దాదా లేఖరాజ్ అనే పేరుగల ఒక ప్రసిద్ధ వ్యాపారికి తన సత్యస్వరూప సాక్షాత్కారాలు. ప్రపంచ రహస్యాలను అర్థంచేసికొని పరమాత్ముని సత్య స్వరూపమును గ్రహించె ప్రగాడమైన దివ్యాను భూతులు కలిగాయి. -1936.37 లో తనం 60 సం॥ల వయస్సులో పరమాత్ముని కలుసుకోవాలనే తీవ్రతపన కలిగింది. వారికి ఆ సర్వోన్నత శక్తి వైపు ఒక శక్తి శాలి అకర్షణ అనుభవం కలిగింది తన జీవన పరివర్తన యొక్క వ్యవదిలో వారికి ఎన్నోదివ్య సాక్షాత్కారాలు కలిగాయి. తన రెండవ సాక్షాత్కారంలో ప్రేమ, శాంతి, ఐకమత్యం చక్కని ఆరోగ్యం, న్యాయ వ్యవస్థలో పరిపూర్ణ విలువలతో అధారితమైన స్వర్ణిమ ప్రపంచాన్ని చూశారు తనవ్యవహారిక జీవితంలో ఇతరులను ప్రేరేపించే శ్రేష్ఠమైన విలువలు, రాజు యోగం మరియు సంపూర్ణ జ్ఞాన శిఖలైతను సమానంగా ఇతరులను కూడ తయారు చేయుటకు 1937 లో నైతిక మనవతా, ఆద్యాత్మిక విలువల పునరుద్ధరణ జరిగినది, దాద లేఖ్‌రాజ్ కలకత్తాలో తన గొప్ప ప్రసిద్ధకెక్కిన వజ్రాల వ్యాపారమును భాగస్థులకు అప్పగించి తన జన్మస్థలమైన హైద్రాబాద్ సింగ్ తిరిగి వచ్చారు ఇక్కడ వారొక ట్రస్ట్ ఏర్పాటుచేసారు. అందులో కేవలం మాతలు సోదరీమణులుగా ఉన్నవారికి తన సమస్త స్థీరచరాస్థుల సంపదను సంస్థనిర్వాహణకై సమర్పించారు. వీరికి 'ప్రజాపితబ్రహ్మ' అని పేరుపెట్టబడినది. పరమాత్మ శివుని సాకార సాధనమైన బ్రహ్మద్వార ఉచ్ఛరించబడిన మహావాక్యాల ఆధారం పైన అతాకికమైన ఆధ్యాత్మిక పునర్జన్మ కలిగిన వారే బ్రహ్మకుమారీ బ్రహ్మకుమారులనబడుతారు.

దేవుడున్నాడ ఉంటే :

కనిపించ డేమిటి అనేవారు కొందరు ఉన్నారు. కనిపించనది ఏది లేదనుకుంటె గాలి కంటికి కనిపించదు గాలి లేనిది ఒక క్షణమైన మనం ప్రపంచం లో ప్రతి ప్రాణకోటి జీవించదు. పగటి పూట చుక్కలు కనిపించవు, అలాగే సూర్యుడు ఉదయించనిచో ప్రాణకోటి జీవించదు. మనషి బ్రతకడానికి సృష్టి ఉన్నది మనిషి ఆదీనంలో ఉండి బ్రతకడానికి సహకరిస్తాయి పాలలో వెన్నకనిపించదు కాని ప్రయత్నంతో ప్రత్యక్షంగా దాని మన కళ్ళతో చూడ వచ్చు అంతమాత్రాన అవిలేవని అనలేం.

మనకు లౌకిక విద్యలను ఆకళింపు చేసుకునే శిరస్సు మంచి చెడులు ఆలోచించే హృదయం ఉన్నాయి. ఏ ప్రీతిలో ప్రాపంచిక విషమాలను గురించి చింతనచేస్తున్నామో అట్టి ప్రీతితోనే దైవాన్ని చింతన చేయాలి. ఇది కావాలి, అదికావాలి ఇది చాలదు అదిచాలదు అన్న ఆలోచనల్ని కట్టి పెట్టి ఎటువంటి ఆందోలన పడకుండా రోజులో కొంత సేపైనా దృష్టిని బహి: ప్రపంచం నుంచి మాల్చి అంతర్ముఖులం కావాలి అప్పుడే ఆదైవానుగ్రహానికి పాత్రుల మవుతాం.

మానసిక ఆనందం మనలోనే :

మానసిక ఆనందం మనిషి మదిలో అంతర్లీనంగా ఉంటుంది. తమంతట తాము అనుభవించగలగడాన్ని మానసిక ఆనందంగా భావించాలి ప్రాతకాలం నుంచి సాయత్రం మరకు మనం ప్రతిపనిని మనస్ఫూర్తిగా చెయ్యగలగాలి. అప్పుడు మాత్రమే మనం అనందాన్ని పొందగలుగుతాం

శీలం :

శీలం అంటె నైతిక ప్రవర్తన అంటె చెడ్డపనులు చేయడానికి సిగ్గు పడడం, భయపడడం, చెడుచేస్తే శిక్షపడుతుందని నమ్మడం వంటివి సకల సద్గుణాలకు శీలం తల్లి వంటిది. మానవాళి శీలవంతంగా మనుగడ సాగించడానికి బుద్ధుడు పంచశీలను ఉపదేశించాడు.

1. జీవహింస చేయరాదు

2. దొంగతనం చేయరాదు

3. అసత్యం పలుకరాదు

4. వ్యభిచరించరాదు

5. మత్తు పదార్థాలను, పానీయాలను సేవించరాదు,

మనిషి శీలాన్ని బట్టి జ్ఞానాన్ని ఉపయోగిస్తాడు. జాగరుకతో సంపదను గడిస్తాడు సమాజంలో పేరు ప్రఖ్యాతలు పొందుతాడు శీలవంతుడు మరణానికి సైతం భీతిచెందడు.

జ్ఞానులు మౌనంగా వుంటారు, నిపుణులు మాట్లాడతారు మూర్ఖులు వాదిస్తారు.

నైతిక ఆధ్యాత్మిక విలువలు

- పరమాత్మ ఒక్కడే ఆయన నిరాకారుడు అనాది. ఆయన విశ్వంలో సర్వశక్తి వంతుడు జ్ఞానసాగరుడు
- పరమాత్మ విశ్వంలోని సర్వాత్మలకు నిరాకారుడైన మాతా, పిత, పరమాత్మ లో సంబంధం స్మృతి, పరమాత్మలో పట్లప్రమనే 'రాజయోగం అంటారు'
- వ్యక్తికి రాజ యోగాభ్యాసం ఆధ్యాత్మిక పరివర్తనా శక్తిని ప్రధానం చేస్తుంది, వ్యక్తి సంస్కారాలు శుద్ధిగా అవుతాయి. చారిత్రక ఉత్థానం జరుగుతుంది. అనేక శారీరక ఆధ్యాత్మిక లాభాలు కలుగుతాయి, మానసిక ఆవేదనల నుండి ముక్తి లభిస్తుంది మరియు వ్యర్థ సంకల్పాలను సమాప్త చేసేమానసిక శక్తి లభిస్తుంది.
- మనము వినయము, సహనము, ఓర్పు సంతృప్తి మదురతే మొదలగు దివ్య గుణాలు ధారణ చేయుటకు ప్రయత్నం చేయాలి.
- స్వయాన్ని పరిపూర్ణంగా దివ్యంగా తమారు చేసికొని రానున్న సత్యయుగం కోసం తయారు కావాలి.

మానవత్వమే మహాయజ్ఞం

పేదవారికి దానం చెయ్యడం పూజాపురస్కారాలూ లేక పడిఉన్న దేవాలయాలను పున:రుద్ధరించడం, దిక్కు మొక్కూలేని అనాథశవాలకు అంతిమ సంస్కారాలు చేయడం ఈ మూడుపనుల్లో ఏ ఒక్కటి చేసిన అశ్వమేధయాగం చేసినంతపుణ్యం ఉన్నవాడికి కాకుండ లేనివానికి అన్నాధి చాలు ఇస్తే ఆఫలం అంతులేనిది. విందులు వినోదాలు పేరిట లక్షలు ఖర్చుచేయడం, అలాగే పెద్ద పెద్ద దేవాలయాల్లో భగవంతుని సేవించడానికి గంటలతరబడి క్యూలోనించుంటారు. దేవతలను ఆరాధించుటకై ఆడంబరాలకు అలంకరణకు లక్షలు ఖర్చుచేస్తారు నిజానికి తిండి లేని వారికి కనీసం పచ్చడిమెతుకులు, కట్టుగుడ్డలు పెడితే కాని చెయ్యలేని మహాయజ్ఞనం చేసినంత ఫలం ఏపూజకు నోచుకొని గుడులను కట్టి పూజించడం యజ్ఞంచేసినంత ఫలితం అలాగే శారీరకంగా, మానసికంగా ఆరోగ్యవంతుడు శారీరక ఆరోగ్యం పట్ల ఉన్న అవగాహన మానసిక ఆరోగ్యంపట్ల ఉండాలి ఒత్తిడిని జయిస్తేనే మానసిక ఆరోగ్యం లభిస్తుంది, మానసిక వ్యాదుల వలన ప్రేమోన్మాదం, హత్యలు, ఆత్మహత్యలు, ర్యాగింగ్, యాసిడ్‌దాడులు గృహహింస తదితరాలన్ని సంబవిస్తాయి.

నలభై ఏళ్ళు పైబడిన వారు వారి ఆరోగ్యాన్ని వృద్ధి చేసుకునేందు ఆహరపు అలవాట్లు మార్చుకోవాలి. అన్నిరకాల దాన్యాలు పప్పుదినుసులు తాజాపండ్లు కూరగాయలు అధికంగా తీసుకోవాలి కొవ్వు ఎక్కువగా లేని మాంసం, ప్రోటీన్లు సమృద్ధిగా లభించె ఆహార పదార్థాలు తీసికోవాలి నూనెపదార్థాలు పూర్తిగా తగ్గించాలి, ధూమపానం, మధ్యపానం, వంటి చెడు అలవట్లను నెమ్మదిగా తగ్గించ్చాలి, వ్యాయామం, శరీరక శ్రమ, వైద్యపరీక్షలు, రక్తంలో చక్కెరశాతం, కొలెస్టర్‌స్థాయి అధిక రక్తపోటును క్రమంతప్పకుండా పరీక్ష చేయించుకోవడం తప్పనిసరి. దాంతో శరీరం లోపల వచ్చిన మార్పులకు సరైన చికిత్స తీసుకోవడం సాధ్యపడుతుంది.

క్రైస్తవ ధర్మం

10. మానవుడు నాలుగు కోరికలు

ప్రతి మానవుడు తనలో సహజ సిద్ధంగా ఉద్భవించు నాలుగు కోరికలను నెరవేర్చుటకు నిరంతరం కృషి చేయుచున్నాడు ఆకోరికలు తీర్చుటకు జ్ఞానేంద్రీయాలు, కాళ్ళు, చేతులు పరిచారకులు

1. జ్ఞానకోరిక :

ఈ కోరిక మొదడు నుండి ఉత్పత్తి యగు జ్ఞానం గొప్ప చదువులు, పరిశోదనలు, విజ్ఞాన మంతము ప్రపంచములో వెదజల్లును

2. దైవకోరిక :

ఈ కోరిక హృదయ భాగము నుండి పుట్టును దేవుని అనగా సృష్టి కర్తను ఆరాదించుకు దేవుడు ఇచ్చిన రెండవ కోరిక

3. ఉదరకోరిక :

ఈ కోరిక ఆకలి, ఆహరం భుజించుట, శరీరబలం కోసం, తినుట

4. కామకోరిక :

తనను పోలిన జీవులను విస్తరణకోసం దేవుడు సృజించిన కోరిక

పై కోరికలను దేవుని చిత్తాను సారంగా నెరవేర్చక విచ్చల విడిగా చెడు రీతిలో దుర్వినియోగం పరచుట ద్వార మానవుడు పాపిగా మారును.

బిడ్డలు దేవుడు ఇచ్చిన బహుమానం :

- దేవుడుచ్చిన బహుమానల్లో ప్రముఖ మైనది సంతానం వారిని చూసినపుడు మనం దేవున్ని జ్ఞాపకం చేసుకోవాలి. బిడ్డలు ఇవ్వడమే కాక వారిని సక్రమమైన ఆధ్యాత్మిక విలువలతో పెంచే బాధ్యతలను ప్రభువు మనకు అప్ప గించాడు తల్లి దండ్రులు పిల్లలకు ప్రార్థన విధేయత విశ్వాసాలను పరిచయం చేయాలి. పిల్లల చెడు ఆలవాట్లకు బానిసలు కాకుండా దావీదు వాక్యం నీ ఎదుట నేను పాపము చేయకుండునట్ల నా హృదయములో నీ వాక్యమును ఉంచుకొనువి.

సమస్యల్ని సోపానాలుగా వాడుకోవాలి :

సంతోషం మనకు ఊపునిస్తుంది గడ్డుకాలంలో బలవంతులను చేస్తుంది దు:ఖం మనలోని మననీయ కోనాన్ని దాచి ఉంచుతుంది వైఫల్యం సాత్వికత్వాన్ని పెంపొదింపచేస్తుంది కాని 'విశ్వాసం' మాత్రమే అది చీకటి వెలుగు, ఎండ, నీడలోయ మైదానం ఎందులోనైనా మనల్ని నిరాటకంగా అజేయంగా ముందుకు నడిపిస్తుంది.

మనం దేవుని ప్రేమిస్తున్నామా :

దేవుడు మనుష్యులను ఎంతగానో ప్రేమిస్తున్నాడు మనముకూడ దేవుడిని ప్రేమించేవారిగా ఉంటున్నాము. మనకు ఇష్టంలేని కొన్ని కఠినమైన సంభవములు ఎదుర్కొనే సమయంలో కొందరు దేవుని సన్నిధి నుండి దూరంగా అయ్యేవారిగాను మరికొందు దేవున్నే పూర్తిగా తిరస్కరించే వారిగాను ఉంటున్నారు మనశక్తిచేత మన మనోదైర్యముచేత అన్ని సంఘటనలను ఎదుర్కొనలేము అటువంటి నిస్సహాయ స్తితిలో మనం పూర్తిగా దేవుని మీద ఆధారపడిన యెడల భయపడకుము నేను నీకు ఉన్నాను. అను మెల్లని స్వరము మనకు వినబడును దావీదు యొక్క జీవితంలో ఎన్నో ప్రతికూల అనుభవాలు ఉన్నవి. ఇవన్ని వచ్చినప్పటికి దావీదు యదార్థ హృదయంతో దేవున్ని హత్తుకొని ఉన్నాడు.

అబ్రహామునకు దేవుని అనుగ్రహము వలన కలిగిన ఏకైక కుమారుడైన ఇస్సాకుని బలి అర్పిమని దేవుడు కోరినపుడు ఏమాత్రం అవిధేయత చూపకుండా పూర్ణమనస్సుతో ఆజ్ఞకులోబడి బలి అర్పణకు సిద్ధమైనాడు క్రీస్తు ప్రేమ చేత మన హృదయం నింపబడిన ఆయనకొరకు ఏమార్గంలో నైన నడిపించుటకు అదిసుఖమైనను దు:ఖ మైనను ఆయన అడుగుజాడలలో వెంబడించి నత్యజీవితమును పొందుటకు సాధ్యం అవుతుంది ప్రేమమరణ మంతబలమైనది కాబట్టి పూర్ణ హృదయంతోను పూర్ణ మనస్సుతోను, పూర్ణఆత్మతోను ఆదేవునినే ప్రేమించేవారిగా ఉందాము.

జ్యేష్ఠత్వము :

జ్యేష్ఠత్వము అనగా మొదటి స్థానం మొదటిగా పుట్టిన బిడ్డ జ్యేష్ఠత్వమునకు విశేష ప్రాధాన్యత యున్నది కుటుంబ విభజన సందర్భములో జ్యేష్ఠపాలు అని అదనముగా తీయడం ఉద్యోగిగా ఉండి మరణించిన జ్యేష్ఠ పుత్రునికి కారుణ్యానియామకం రాజు తదనంతరము రాజుగా సింహసనము అధిరోహించి

రాజ్యపరిపాలన గావించుట తండ్రి తర్వాత పెద్దకుమారుడు భాద్యతలను స్వీకరించడం స్వభావ సిద్ధమైన హక్కు ఈదినమునను వాడిగా పుట్టనివాడు తనను తాను జ్యేష్ఠమును అమ్ముకోవడమో లేదా తల్లిదండ్రుల ద్వార అమ్మబడుటమో జరుగుచున్నది పెండ్లి కుమారునికి రేటునిర్ణయించబడుచున్నది. దీనివలన వరకట్నపు వేదింపులు కాలేసేవారు కొందరైతే కాల్చుకునేవారు కొందరు ఆడపిల్ల అనగానే పురుటిలోనే హతమార్చె వారు కొందరైతే కన్నందుకు రోదించేవారు కొందరు పేదవారైయుండి పెండ్లి కుమారుని కొనలేక పురుగు మందుతాగి పురుటి నొప్పులు మరిచేవారు మరికొందరు.

మనవల్ల పదిమంది జీవిస్తే జన్మ ధన్యం :

ఈ ప్రపంచం మన ఒక్కరి కోసమే పుట్టలేదు అనేకకోట్ల ప్రాణులు మనతో బాటే పుట్టాయి. పూర్వ జన్మ ఫలితముగా దేవుడు మనల్ని మానవునిగా జన్మనిచ్చాడు. ప్రకృతిలో లబించు అన్ని మానవుని ఆధీనంలో ఉంచాడు. మనం తోటి వారికి కష్టం వచ్చిన మనం స్పందించాలి, చేతనైన సహాయం చేయాలి మనకి ఎవరిపట్లా క్రోధద్వేషాలుండవు తనకోసం మాత్రమే బతికితే వాడు కాకిలాంటివాడు.

ఆవుతన కోసం కాకుండా మనకోసం బతుకుతంది, దాని పాలు అదెప్పుడూ తాగదు తన పిల్లకి కొంచెం మాత్రమే ఇస్తుంది తాను గంజీ తాగిమనల్ని పాలతో బతికిస్తుంది. అదిచనిపోయిన కూడమన కాళ్ళక్రింద చెప్పులుగా మారి మనల్ని జీవిస్తుంది కనుక మనకంటె పశువుల జన్మ దన్యం మనం ఎవరికి ఏ సహాయము చేయకపోతే తర్వాత వచ్చేది పురుగుజన్మ.

పశువుల తర్వాత మనల్ని నిస్వార్థంగా సేవించేవి వృక్షాలు. వృక్షాలు వాటిపళు ్ర అవి ఎప్పుడు తినవు. మనకోసమే నీడనిస్తున్నాయి. మనకోసమే ప్రాణవాయువు నిచ్చి బతికిస్తున్నాయి తనదేహాన్ని ముక్కలు ముక్కలుగా చేసి మనకు వంట చెరుకుగా ఉపయోగ పడుతున్నాయి

నదులు వర్షాలు వాటినీళ్ళు అవి తాగవు మనకోసమే ప్రవహిస్తాయి మేఘాలు మన కోసమే వర్షిస్తున్నాయి వాటి మూలంగా కొన్ని కోట్ల జీవరాసులు బతుకుతున్నాయి మనం పైమూడింటి మీద ఆదార పడె వాళ్ళం కనీసం ఒక్కొక్కరం పది మందికైన సహాయం చేయాలన్న ప్రయత్నం చేయ్యాలి.

ఇస్లాం సాంప్రదాయం

11. ఈమాన్ (విశ్వాసం) మరియు ఇస్లాం

ఆమన్తు బిల్లాహి వమలాయికతిహి వకుతుబిహి వరుసులిహి వల్ యోమిల్ ఆఖిరి వల్ ఖద్రి ఖైరిహి మినల్లాహి తఅలా వల్ బఅసి బదల్ మౌత్

ఈమాన్ అయిదుకలిమాలతో పూర్తి అవుతుంది

1. లాఇలాహ ఇల్లల్లాహు ముహమ్మదుర్ రసూలుల్లాహి.
2. అష్హదు అల్లా ఇలాహ ఇల్లాల్లాహు వహ్దహు లాషరీకలహు వఅష్హదు అన్న ముహమ్మదన్ అబ్దుహు వరసూలుహు
3. సుబ్ హానల్లాహి వల్హమ్దులిల్లాహి వలాఇలాహ ఇల్లల్లాహు వల్లాహు అక్బర్ వలా హౌల వలా ఖువ్వతా ఇల్లా బిల్లాహిల్ అలియ్యిల్ అజీమ్
4. లా ఇలాహ ఇల్లల్లాహు వహ్దహు లాషరీకలహు లహుల్ ముల్కు వలహుల్ హమ్దు యుహ్యీ వయుమీతు బియదిహిల్ ఖైర్ వహువ అలా కుల్లి షయ్యిన్ ఖధీర్
5. అల్లాహుమ్మ ఇన్ని అఊజుబిక మిన్ అన్ ఉష్రిక బికషయ్యం వ్యఅన ఆలము, బిహివస్తగ్ ఫిరుక లిమాలా ఆలము బిహి ఇన్నక అన్త అల్లాముల్ గుయూబ్ తుబ్తు అన్హు వతబర్రతు అన్ కుల్లి దీనిన్ సివాదీనిల్ ఇస్లామి వ అస్లమ్తు వ అకూలు లాఇలాహ ఇల్లల్లాహు మహమ్మదుర్ రసూలుల్లాహి.

12. ఇస్లాం వెలుగు

మానవులు ఇహలోకంలో ఆచరించే కర్మలకు పరలోకంలో దైవం ముందు సమాదానం చెప్పుకోవలసి ఉంటుందని నమ్ముతారు దైవ విశ్వాసులు. పాపాలకు పాల్పడినట్లయితే పరలోకంలో వీటి గురించిన ప్రశ్న ఉంటుంది. ఎట్టి పరిస్థితిలోను అసత్యం పలుక రాదని, సత్యం మనిషికి మంచి వైపునకు మార్గ దర్శనం చేస్తుంది.

ఇస్లాం మతము చాల పవిత్రమైన మతము. ఎటువంటి ద్వేశాలకు, వైరాలకు తావు ఇవ్వని మతము. ఈ మతంలో చేరాలంటే మానవుడు నిష్కల్మశము సహనము, విశాలహృదయం దీక్ష సత్యము ప్రతి ప్రాణిపై దయ కలిగిన వాడై మరియు సుగుణములు కల్గిన వాడై ఉండవలెను.

ఇస్లాం మతంలో ముఖ్యమైనది భగవంతుడు ఒక్కడే అని నమ్మి "ముహ్మద్ ప్రవక్త" దైవ దూత అని నమ్మవలెను. మహ్మద్ ప్రవక్తను సర్వలోకాలలో ఉండే మనావాళికి కరుణను చూపుటకై జన్మనిచ్చినాడు. ఇస్లాం మతం యొక్క పవిత్రమైన గ్రంథం "ఖుర్ ఆన్" ఇందులోని ఆదేశాలను కూడ అమలుపరచుటకై ఆదేశించడం జరిగినది "ఖుర్ ఆన్" ముఖ్యంగా అరబిక్ భాషలోనే ప్రచురించ బడినది. తర్వాత కలానుగుణంగా అన్ని భాషలలో ప్రచురించబడినది.

ఇస్లాం 5 ముఖ్యమైన అంశాల పై ఆధారపడి యున్నది అవి క్రింది విధముగా ఉన్నవి. వీటిని 5 ఫరాయిజ్ అని అంటారు. ఇవి ప్రతి ఆడ, మగ (12 సంవత్సరాలు) వయస్సు ఉన్నవారిపై (ఫర్జ్) ఉన్నది.

1. తౌహీద్ :

"లా ఇలాహ ఇల్లల్ ల్లా ముహమ్మదుర్ రసూలుల్ల్లాహ్"

అర్థం : భగవంతుని తప్ప మరి ఏ ఇతర శక్తులను (విగ్రహాలను) ఆరాధించరాదు. మరియు మహ్మద్ ప్రవక్త దైవదూత మరియు భక్తుడు అని నమ్మవలెను.

2. నమాజ్ : ప్రతిరోజు 5 పూటలు నమాజ్ చేయవలెను
3. రోజ : ప్రతిసంవత్సరము 'రంజాన్' నెలలో 29, 30 రోజులు ఉపవాసాలు ఉండవలెను.
4. జకాత్ : మన సంపాదన (సంవత్సరం) లో అన్ని (జాయిజ్) అవసరాలు తీర్చుకుని మిగిలిన డబ్బు, ఆస్తిపై సం॥ కి 2-50% రూ చొ॥ డబ్బును తీసి బీదవాళ్ళకు పంచిపెట్టడం.
5. హజ్ : ప్రతిధనవంతునిపై ఇదిచాల ముఖ్యమైనది హజ్ యాత్రకు వెళ్ళవలెను. జీవితంలో ఒకే సారి మరియు వీలైతే మళ్ళి, మళ్ళి

లకుమ్ దీనుకుమ్ వలియ దీన్ (మీకు మీ ధర్మం, నాకు నా ధర్మం)

దువా: దేవునికి వేడికోలు:

అల్లా హుమ్మ అన్తస్సలాము వ మిన్కస్సలాము. వ ఇలైక యర్జి ఉస్సలాము హయ్యినా రబ్బునా బిస్సలాము వఅద్ఖిల్నా బి రహ్మతిక దారస్సలాము. తబారక్త రబ్బన వత అలైత యా జల్‌జలాలి వల్‌ఇక్రామ్

- ఉన్‌జర్ హాలన యాసయ్యది యా హబీబి యా రసూలల్లాహ్
- అఘస్‌ని యారసూలల్లా సల్లాలాహు అలైక వసల్లి
- యా ఖాజియల్ హాజత్
- యా దాఫి అల్ బలయ్యాత్
- యా రాఫివుద్ దరజాత్
- యా షాఫివుల్ అమ్రాజ్
- యా మిఫ్తావుల్ అబ్‌వాబ్
- యా గియాసుల్ ముస్తగిసీన్
- యా అర్‌హముర్ రాహీమీన్
- హస్బి అల్లాహు నేమల్ వకీల్ నేమల్ మౌల వ నేమన్ నసీర్
- (నమాజ్ చేసేముందు వజూ చేయడం తప్పనిసరి)

<u>వజూకి నియ్యత్</u>

నవైతు అన్ అతవజ్జాఅ లిల్లాహితాలా రఫఅన్ లిల్ హద్‌సి వ ఇస్‌తిబాహతన్ లిస్సాలాతి వతఖ్రుబన్ ఇలల్ లాహితాలా

<u>స్నానము చేయునపుడు చదువునది</u>

నవైతు అం అగ్‌తసిల, మిన్‌గుస్‌లిల్ జనాబతె, ఇమ్‌తెసాలిన్, తెమరల్లాహుతాలా వతహారన్, లిల్‌బదన్, లెఇస్తబాహతిస్సలాల్, వరపెఇల్‌హదీస్

<u>కలలో స్త్రీసంబోగము చేసినట్లు ఉంటె</u>

నవైతుఅం అగ్‌తసిల, మిన్‌గుసులిన్, వహె తెలామ్, మిన్‌రకుబతిషైతానె, ఇమ్ తెసాలన్, తెమరల్లాహితాల, వతహారతన్ లిర్ బదన్ లెఇస్తబాహ తిస్సలాతే వరఫె ఇల్‌హదీస్.

13. నమాజుల సట్టిక

1. ఫజ్ర్ : సూర్యోదయం వరకు, 2 రకాత్ సున్నత్ 2 రకాత్ ఫర్జ్

2. జుహర్ : మద్యాహ్నం తర్వాత, 4 రకాత్ సున్నత్, 4 రకాత్ ఫర్జ్, 2 సున్నత్, 2 నఫిల్

3. అస్ర్ : మద్యాహ్నం నుండి సూర్యాస్తమ వరకు, 4 రకాత్ సున్నత్, 4 రకాత్ ఫర్జ్

4. మగ్రిబ్ : సూర్యాస్తమయం సమాయాన 3 రకాత్ ఫర్జ్, 2 రకాత్ సున్నత్, 2 రకాత్ నఫిల్

5. ఇషా : రాత్రి పరుండు వరకు, 4 రకాత్ సున్నత్ 4 రకాత్ ఫర్జ్, 2 రకాత్ సున్నత్, 3 రకాత్ వాజిబుల్ ఇతర్ 2 రకాత్ నఫిల్,

ప్రత్యేక ప్రార్ధనలు

జుమా(శుక్రవారం) : మధ్యాహ్ననం, 2+4 సున్నత్ రకాత్, 2 రకాత్ ఫర్జ్, 4 రకాత్ సున్నత్, 2 రకాత్ నఫిల్

ఈదుల్ ఫిత్ర(రంజాన్) ఈదుల్ అజ్‌హ (బక్రీద్) : 2 రకాత్‌ల వాజిబ్, ఆ తర్వాత ప్రసంగం(ఖుత్‌బా)

నమాజు చేసే పద్ధతి

నమాజ్ ప్రారంబించేముందు నియ్యత్ (సంకల్పం) చేసుకోవడం.

నేను ఇన్నిరకాతుల ఈవేళ (సున్నత్, ఫర్జ్, నఫిల్, వాజిబ్) నమాజ్ అల్లాకొరకు-కాబా వైపునకు అభిముఖమయి చేసే సంకల్పం చేశాను.

ఇన్ని వజ్జ్‌హ్‌తు వజ్‌హిదులిల్లజీ ఫేతరస్సమావాతి వల్ అర్జ్ హానిఫం వమా అన మినల్ ముష్రికీన్ తర్వాత అల్లాహు అక్బర్ అని పలుకుతు రెండు చేతులు చెవుల వరకు ఎత్తాలి. బొటన వ్రేళ్ళతో చెవుల క్రిందిభాగాన్ని తాకి రెండుచేతులు కిందికి దింపాలి. ఆతరువాత బ్రొడ్డుపై లేదా బ్రొడ్డు క్రింద ఎడమ చెయ్యిపై కుడి చేయి కట్టుకోవాలి అప్పుడు సనా పఠించాలి :

సనా : సుబ్‌హన కల్లాహుమ్మ వబిహమ్దిక వతబారకస్ముక వతఆలా జద్దుక వలా ఇలాహ గైరుక్

ఆ తర్వాత : ఆవుజుబిల్లాహి మినషయితానిర్రజీమ్

ఆ తర్వాత : బిస్మిల్లాహిర్రహ్మా నిర్రహీమ్

అల్‌హమ్దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్. అర్రహమా నిర్రహీమ్, మాలికి యౌవ్ మిద్దీన్, ఇయ్యాక నాబుదు వ ఇయ్యాక నస్తయీన్. ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ్ సిరాతల్లజీన అన్ అమ్త అలైహిం. గైరిల్ మగ్ జూబి అలైహిం వల జ్జాల్లీన్ (ఆమీన్)

ఆ తర్వాత బాగా జ్ఞాపకం ఉన్న ఏదయిన సూరని చదవాలి

ఆ తర్వాత అల్లాహు అక్బర్ అని పలుకుతు రుకూ చేయాలి. రుకూ అంటె నడుము, తలరెండు ఒకే స్థాయిలో ఉండేల వంగాలి. అర చేతుల్ని మోకాళ్ళపై ఆనించాలి. అప్పుడు ఈ వచనం మూడు సార్లు పలకాలి

సుబహాన రబ్బి అల్ అజీమ్

ఆ తర్వాత లేస్తు చేతులు క్రిందికి వది లేసి నిలుచోవాలి అప్పుడు

సమి అల్లాహు లిమన్ హమిధ

అల్లాహుమ్మ రబ్బినాలకల్ హమ్ద్

ఆ తర్వాత అల్లాహు అక్బర్ అని పలుకుతూ సజ్దా చేయాలి

సజ్దా : రెండు కాళ్ళ బోటనవ్రేళ్ళు రెండు అరచేతులు ముక్కు నుదురు ఇవ్వన్ని నేలను తాకాలి. 'సుబహాన రబ్బియల్ అలా' అని మూడు సార్లు పఠించాలి.

ఆ తర్వాత అల్లాహు అక్బర్ అనిపలుకుతూ ఎడమ కాలిని పరచి కుడికాలిపై వేళ్ళా ఆదారంగా కూర్చో వాలి. రెండు చేతులు తోడపై మోకాళ్ళ దగ్గర ఉంచాలి ఆ తర్వాత అల్లాహు అక్బర్ అంటు మల్లి సజ్దా చేయాలి. ఆ తర్వాత అల్లాహు అక్బర్ అంటు నిలబడాలి ఇక్కడ ఒక రకాత్ అయింది, ఇదేమాదిరిగా ఇంకో రకాత్‌ను రెండు సజ్దాల వరకు చేసి అల్లాహుఅక్బర్ అంటు ఎడమ కాలిని పరిచి కుడికాలిపై వేళ్ళా ఆధారంగా కూర్చోవాలి, రెండు చేతులు తొడపై మోకాళ్ళ దగ్గర ఉంచాలి. ఆ తర్వాత అత్తహియాతు మరియు దురుదే ఇబ్రాహిమ్ మరియు దుఆయే మాసూర పఠించిన తర్వాత మొదట కుడివైపునకు మరలి అస్సలాము అలైకుమ్ వరహమతుల్లాహి అలాగే ఎడమకు మరలి అస్సలాము అలైకుమ్ వరహమతుల్లాహి అంటు నమాజ్‌ను ముగించాలి.

జనాజా నమాజు

ఒక ముస్లీమ్ మరణించి నప్పుడు మృతదేహన్ని స్నానం చేయించి స్నానంలో వుజూ శభ్రపరచి ఆ తర్వాత మూడు బట్టలలో (కఫన్‌లో) దాన్ని చుట్టి (స్త్రీలకు 5 బట్టలు) ప్రమాదంలో చనిపోయిన వారికి వీలును బట్టి గుసుల్ కఫన్ లేకుండానే వారి వంటి పై బట్టల తోనే ఖననం చేయడం జరుగుతుంది స్త్రీల మృత దేహన్ని స్త్రీతే గుసుల్ చేయించాలి జనాజా నమాజ్ ప్రకటన :- సలాతుల్ జనాజా అని చెయ్యబడుతుంది.

జనాజ నమాజ్ చేసే విధానం : శవము తల ఉత్తరం దిక్కు, పాదాలు దక్షణాన ఉన్నట్లు జరుగుతుంది. ఇమామ్ శవానికి తూర్పున దాని రొమ్ము భాగానికి ఎదురుగా కిబ్లా వైపునకు తిరిగి నిలబడతారు.

మిగితవారు అతని వెనకాల మూడు లేక అంతకంటె ఎక్కువ బేసి సంఖ్యలో బారులు తీరినిలబడతారు

నియ్యత్ :

మై జనాజేకి నమాజ్ పడతాహ వస్తే అల్లాకే ముమేర కాబే షరీఫ్ కే తరఫ్

నియ్యత్ తర్వాత రెండు చేతులు సాదారణంగా నమాజ్‌లో మాదిరిగానే చెవుల వరకు ఎత్తి అల్లాహు అక్బర్ అంటు బొడ్డు పైకట్టుకోవాలి. అప్పుడు 'సనా' పఠించాలి తరువాత చేతులెత్తకుండానే 'అల్లాహు అక్బర్ అని పలికి దురుదే ఇబ్రాహీం పఠించాలి'.

అల్లాహుమ్మ సల్లి ఆల ముహమ్మదిన్ వఅలా అలి ముహమ్మదిన్ కమా సల్లైత అలా ఇబ్రాహీమ వ అలా అలి ఇబ్రాహీమ, ఇన్నక హమీదున్‌మ్మజీద్. అల్లాహుమ్మ బారిక్ అలామహమ్మదిన్ వ ఆలా అలి ముహమ్మదీన్ కమా బారక్త అలా ఇబ్రాహీమ వ ఆలా ఆలి ఇబ్రాహీమ ఇన్నక హమీదున్‌మ్మజీద్.

మూడు సార్లు అల్లాహు అక్బర్ అని జనాజా నమాజ్ దుఆ పఠించాలి

దువాయే మాసూరా

అల్లాహుమ్మగ్ ఫిర్‌లి హయ్యినా వమయ్యతినా వషాహిదినా, వ గాయిబినా ప సగీరిన వకబీరినా వజకరినా వ ఉన్సానా అల్లాహుమ్మ మన్ అహ్యయమ్ తహుమిన్నా ఫ అహ్యిహి అలల్ ఇస్లామ్ నిమన్ తవఫ్ఫయ్ తహు మిన్నా పతవఫ్ఫహ అలల్ ఈమాన్

- చనిపోయిన వ్యక్తి పిల్ల వాడు అయితే పైదుఅ తర్వాత ఈ దుఅ కూడ పఠించాలి

- అల్లాహుమ్మజ్ అల్‌హులనా ఫరతన్ వజ్ అల్‌హులనా ఆజురన్ వజుఖ్‌రన్ వజ్ అల్‌హులనా షాఫీ అన్ వ ముషఫ్ఫుఅన్

చనిపోయినది బాలిక అయితే

అల్లాహుమ్మజ్ అల్‌హలనా పరతన్ వజ్ అల్‌హలనా అజ్‌రన్ వ జూఖ్‌రన్ వజ్ అల్‌హలనా షాపి అతన్‌వ ముషఫ్ఫ అతన్

-నాల్గవ సారి చేతులెత్తకుండా అల్లాహు అక్బర్ అని కుడి ఎడమ ప్రక్కలకు తిరిగి మామూలుగానే సలామ్ చెప్పాలి.

ప్రతి ఫర్జ్ నమాజ్ తర్వాత

33 సార్లు : సుబహానల్లాహ్

33 సార్లు : అల్లాహు అక్బర్

33 సార్లు : అల్హ ముద్దులిల్లాహ్ పఠించండి

దురూదె షరీఫ్ :

అల్లాహుమ్మ సల్లె అలా సయ్యదన మౌలానా మెహమ్మదిన్ వఅలా అలె సయ్యదిన మొహమ్మదిన్ బారికి వసలిమ్.

దురూదె తాజ్ :

బిస్మిల్లా హిర్రహమాన్ నిర్రహీమ్.

- అల్లాహుమ్మ సల్లి అలా సయ్యిదినా వ మౌలానా మహమ్మదిన్ సాహిబిత్తాజి వల్ మిఎరాజి వల్ బురాఖి వల్ అలమ్.

దాఫియిల్ బలాయి వల్ వబాయి వల్ ఖహతి వల్ మరజివల్ అలమ్,

ఇస్ముహూ మక్‌తూబుమ్ మర్‌ఫూవుమ్ మష్‌ఫూవుమ్ మన్‌ఖూషున్ ఫిల్ లౌహి వల్ ఖలమ్.

సయ్యదిన్ అరబి వల్ అజమ్.

జిస్ ముహూ ముఖద్దసున్, ముఅత్తరున్ ముతహ్హరున్ మునవ్వరున్ ఫిల్ బయ్‌తి వల్ హరమ్.

షమ్-సిజ్ జుహ బద్‌రిద్దుజా సదరిల్ వూలా నూరిల్ హుదా కహఫిల్ వరా మిస్‌బాహీజ్ జులమ్,

జమీలిష్ షియమ్ ష.ఫీయిల్‌వుమమ్

సాహిబిల్ జూదివల్ కరమ్

వల్లాహు అసిముహు

వజిబ్‌రీలు, ఖాదిముహూ

వల్ బురాఖు మర్కబుహు

వల్ మిరాజు సఫరహు వసిద్‌రతూల్ మున్‌తహా మఖామహు

వఖాబ ఖౌసైని మత్‌లూబుహు

వల్‌మత్‌లూబు మఖ్‌సూదుహూ, వల్ మఖ్‌సూదు మౌజూదుహూ

సయ్యదల్ ముర్‌సలీన్

ఖాతమిన నబియ్యీన్ ష ఫీయిల్ ముజ్‌నబీన్

అనీసల్ గరీబిన్ రహ్‌మతిల్ ఆలమీన్

రాహతిల్ ఆషఖీన్

మురాదిల్‌ముష్‌తాఖీన్

షమ్‌షుల్ ఆరఫీన్

సిరాజిస్సాలకిన్

మిస్ బాహల్ ముఖర్రబీన్

ముహబ్బిల్ ఫుఖరాయి వల్‌గుర్‌బాయి వల్ ముసాకీన్

సయ్యదిస్ సఖలమ్‌న్

నబియ్యిల్ హరమయ్‌న్

ఇమామిల్ ఖిబోలతయ్‌ని

వసీలతినా ఫిద్దారైన్

సాహెబి ఖాబ ఖౌసయన్ మహబూబి రబ్బిల్ మస్‌రిఖైని వల్ మగ్‌రిబైన్ జద్దిల్ హసనివల్ హుస్సైన్ మౌలానా వ మౌలాన సఖలయిని అబి ఖాసిమ్ మొహమ్మద్ ఇబ్‌ని అబ్దుల్లాహ్ నూరమ్‌మ్మిన్ నూరిల్లాహి యా అయ్యుహల్ ముషతాఖూన బినూరి జమాలిహీ సల్లూ అలయ్‌హి వ ఆలెహి వ అస్‌హాబిహీ వ సల్లిమూ తస్లీమా,

14. రసూలె కరీమ్ కి దుఅయే

ఖరజ్ అదాహానేకి దుఅ : అల్లాహుమ్మ అక్‌ఫినీ బిహలాలిక అన్‌హరామిక వ అగ్‌నినీ లిఫజెలిక అమ్మన్‌సినాక

తక్‌లీఫ్ కేవఖత్ ఏదుఅపడ్‌హే : ఇన్న లిల్లాహి వ ఇన్నా ఇలైహిరాజివూన్ అల్లాహుమ్మ ఉజూర్‌నీ ఫి ముసీబతి వఖ్‌లుఫ్‌లిఖమ్ రస్‌మిన్‌హో

బిమారి షఫాత్‌పానేకి దుఅ : అన్ అలుల్లాహల్ అజీమ రబ్బిల్ అర్‌షిల్ అజీమ్ అన్‌యష్ ఫయక

నయాకప్‌డా పహెనెతో దుఅ : అల్‌హమ్‌దు లిల్లాహిల్ లజీకసాని మావువారి బి హి జూరాతి వ అతజమ్మాలు బిహీఫీ హయతి

సఫర్ కు రవాణాహా నేలగే తో ఏ పడేగ : అల్లాహుమ్మ ఇన్నా నస్ అలుక ఫీసపరినా హజల్ బిర్రవత్ తఖ్‌నావ మిసల్ అమలి నూతర్‌దా.

నీన్దన అయేతో ఏ దుఆ పడ్‌హే : అల్లాహుమ్మ అరతిన్ మజుము మహజాతిల్ వుయూనస అన్ తవాయ్యూన్ ఖియ్యూముల్‌లతా హజ్జూకసినరుప్ వలానేముల్ యా హయ్యూమా ఖయ్యూము అహది ఇలైలివ అనిమ్ అయ్‌నిమ్.

15. ఈద్ (పండుగలు)

ఈదుజుహా (బక్రీద్) :

(వధ)-జుబహా ఎందుకు : ఇబ్రాహీం ఖలీలుల్లా గార్కి సంతానం కలుగలేదు ఎంతోదైవ ప్రార్థన తర్వాత ఒక కుమారుని సంతానభాగ్యం కలిగినది. తిరిగి చిన్నవయస్సులోనెదైవ పరీక్షలో వారిని కుమారుని బలిదానం ఇవ్వవలసినది కోరినారు. అందుకై తనకుమారుని బలి చేయడానికి సముద్రము ఒడ్డున పరుండబెట్టి కుమారుని వధ చేయడానికి కత్తిని కుమారుని మెడపై సాదించినారి అదితెగకపోవడము వల్ల దానిని సముద్రములోనికి విసిరినారు అది సముద్రములో ఉన్న చేపవధించబడినది. అందుకే చేప జుబ చేయుబడినది అని నమ్ముతారు. తదుపరి తన కళ్ళకు గంతలుకట్టుకొని కత్తిని ధారగా నూరి తన కుమారుని పై సాదించినపుడు కుమారుని స్థానములో అల్లాహ్ గొర్రె పొట్టేలును వదకై ఉంచినందున అదే ఆనావాయితిగా ఖుర్బాని చేయు ఆచారం మరియు జుబహ చేయు సంప్రాదాయం వచ్చింది.

జంతువును హలాలు చేయు పద్ధతి

మొదలిసారి నీరు త్రాగించినపుడు చదువునది కుల్లునఫ్సిన్, జాయికతుల్ మౌత్, అని చదువుచు నీరు త్రాపవలెను.

మేక, గొర్రె హలాలు చేయుపద్ధతి : నవైతుఅం నజబెహా, బెహజల్, గనమ్ వసుబుహనల్లా హి బిస్మిల్లా, అల్లాహు అక్బర్ అని కోయవలెను

ఆవును హలాలు చేయునది : నవైతుఅం, నజుబెహా, బెహజల్‌బకర్, వసుబహనల్లాహి బిస్మల్లా, అల్లాహుక్బర్, అని హలాలు చేయవలెను

పక్షులను అనగా రెక్కలు గల జంతు వులకు : నవైతుఅం నజబెహా, బెహజల్ తైయ్యర్, సుబహానల్లా హి బిస్మిల్లా అల్లాహు అక్బర్

రంజాన్ పండుగ

ఈదుల్ ఫిత్ర్ దీనినీ రంజాన్ అంటారు. ఈ నెలటో 29 లేక 30 రోజులు ఉపవాస వ్రతాలు పాటిస్తారు, రోజ అంటె సుర్యోదయానికి సుమారు గంటన్నర పూర్వ మొదలుకొని సూర్యాస్తమయం వరకు అన్న పానీయాలు ఇంకా వారించబడిన ఇతర చర్యలకు దూరంగా ఉంటారు.

ఈ మాసంలో మొదటి 10 రోజులు కారణ్యభరితం, రెండవ 10 రోజులు క్షమాపణ, మూడవ 10 రోజులు నరకాగ్ని నుండి విముక్తి దినాలు. దైవోప దేశాలు పాటించేవారికి, సత్కార్యాలు ఆచరిస్తు దుర్మార్గాలకు దూరంగా ఉండే వారికి ప్రతిమాసం ప్రతిరోజు, ప్రతిక్షణం కారుణ్యభరితమైనదే. అయితె దైవ కారుణ్యం విశేషంగా వర్షించే రమజాన్ మాసంలో ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలి. మనస్పూర్తిగా ఉపవాసవ్రతం పాటించాలి. నియమద్దంగా నమాజులు ఆచరించాలి, తరావి నమాజులు చేయాలి పవిత్ర ఖురాన్‌ను పారాయణం చేయాలి. పఠిస్తున్న దానిని అర్థంచేసు కోవడానికి ప్రయత్నం చేయాలి ఇది కేవలం ఆచారంగా పాటిస్తే ఆశించిన ప్రయోజనం లేదు అందుకే ప్రవక్త మహనీయులు కళ్ళు, చెవులు, కాళ్ళు చేతులు, అన్ని అవయవాలు రోజా పాటించాలన్నారు కేవలం. పస్తులుండటం మాత్రమే రోజకాదు కళ్ళు చెడు దృశ్యాలను చూడకూడదు, చెవులు చెడు మాటలు వినకూడదు, కాళ్ళు చేతులుతో చెడు పనులు చేయకూడదు చెడుతలంపులు రాకూడదు అప్పుడే రోజ పరిపూర్ణమయ్యిబావి జీవితానికి దిక్సూచిగా స్పూర్తిగా నిలువ గలుగుతుంది. మానవ హృదయంలో భయభక్తుల వాతావరణాన్ని సృజించడం రోజా ఉద్దేశ్యం కనుక పూర్తి స్పృహతో పరలోక ప్రతిపలాపేక్షతో చైతన్య స్పూర్తితో వ్రతం పాటించాలి దైవం అందరికి రమజాన్ శుభాలను ప్రసాదించుగాక.

ఏకాంత ఆరాధన (ఏతెకాఫ్)

పవిత్ర రమజాన్ మాసంలో ప్రత్యేకించి చివరిదశలో 20 వ రోజు తర్వాత చేసే ఆరాధనల్లో ఏతెకాఫ్ ఒకటి ఏతెకాఫ్ అంటె అన్ని వైపుల నుంచి మనసు మరల్చుకొని, ఏకాగ్ర చిత్తంతో ఏకాంతంలో అల్లాహ్ తో సంబంధం పెట్టు కొని మసీదులోనే ఉండడం. అందరినుండి వేరుగా ఏకాంతలో ఆయన ఆరాధన ఆయన ధ్యానం, ఆయన స్మరణలోనే లీనం కావడం ఇదాక ప్రత్యేకమైన ఆత్మీయ ఆరాధన ఇది మహ్మద్ ప్రవక్త

వారి సంప్రదాయం ఏతెకాఫ్ పాటించడం మహాపుణ్యకార్యం ఆరోజుల్లో పాపల నుండి సురక్షితంగా ఉంటారు, అందుకని సకలసత్కార్యాలు ఆచరించే పుణ్యఫలాలన్నింటిని అతని కర్మ పత్రంలో రాయడం జరుగుతుంది. గౌరవ దైవదూల జిబ్రీల్ (అ) ఆయన ముందు ప్రత్యక్షమయ్యారు. అదిరమజాన్ మాసంలోని చివరిదశ షబెఖద్ర్ మానవుల మానసిక ఆధ్యాత్మిక వికాసానికి వారిలోని దానవ గుణాలను అణిచివేసి మాననీయ గుణాలను భ్రావశీలం బలోపేతం చేయడానికి రంజాన్ మాసమంతా ఉపవాస దీక్షతు పాటించాలి తరావీహ్‌లు ఆచరించాలి, పెదసాదల పై ప్రత్యేకశ్రద్ధ కనబరచాలి చివరి 10 రోజులలో ఫిత్రాలు చెల్లించాలి షబెఖద్ర్ అన్వేషణలో రాత్రులు ఆరాధనల్లో లీనమవ్వాలి పవిత్ర ఖురాన్ పారాయణంలో దాన్ని అర్థం చేసుకోవడంలో శ్రద్ధ చూపాలి.

శుభ రాత్రి (షబె ఖద్ర్) పండుగ

రమజాన్ మాసంలో చివరి పదిరోజులలో ఒక రాత్రి షబె ఖద్ర్ ఈ పదిరోజులలో బేసి రాత్రులలో అంటె 21, 23, 25, 27, 29 రాత్రులలో అన్వేషించమని ప్రవక్త మహనీయులు వివరించారు. షబె ఖద్ర్‌ను 'లైలతుల్ ఖద్ర్' అనికూడ అంటారు ఇదివేయి మాసాలకన్న ఎక్కువ విలువైన రాత్రి. ఈరాత్రినే పవిత్ర ఖురాన్ గ్రంథం అవతరించింది ఆ రాత్రి శుభోదయం వరకు శాంతియుతమైన రాత్రి-పవిత్ర ఖుర్ఆన్ మానవాళికి మార్గ దర్శకం, జ్యోతి రుజుమార్గం చూపే సత్యాసత్యాలను వేరుచేసిచూపే స్పష్టమైన ఉపదేశాలు ఇందులో ఉన్నాయి ఎవరైతే ఆత్మసంతోషంతో, పరలోకప్రతి ఫలాపేక్షతో ఈ రాత్రి ఆరాధనలో గడుపు తారో వారిగత పాపాలన్ని మన్నించబడతాయి ఎవరైతె షబెఖద్ర్‌లో ఆరాధనలు చేయకుండా ఉంటారో వారికి మించిన దౌర్భాగ్యులు మరెవరూ ఉండరు. ఖురాన్ నందు సామాజిక సాంస్కృతిక కౌటుంబిక, ఆర్థిక ఆధ్యాత్మిక రాజకీయ తదితర సమస్త రంగాలలో మానవుడు ఏవిధమైన జీవన విదానాన్ని అవలంబించాలి తెలియ జేసింది, మానవుడికి పుట్టించి మెదలు మరణించే వరకు సంభవించే వివిధ దశలు, ఎలాసంపాదించాలి? ఎలా ఖర్చుపెట్టాలని కుటుంబం బందుమిత్రుల పట్ల ఎలా మసలుకోవాలి మనిషికి మరో మనిషిపై తారసిల్ల భాద్యత లేమిటి? హక్కులు ఏమిటి? వ్యాపార లావాదేవీలు ఉద్యోగ భాద్యతలు ఏలానిర్వహించాలి రాజకీయాలు, పాలనా వ్యవహారాల్ని పాటించ వలసిన సూత్రాలు ఏమిటి? పవిత్ర ఖురాన్‌లో చర్చించింది, అందుకే ఖురాన్ అధ్యయనం చేయాలి అర్థం చేసుకోవడానికి ప్రయత్నంచేయాలి.

జకాత్-ఫిత్రా

అల్లాహ్ ప్రజలపై సదకా విధించాడు అది ధనికులపై నుండి నిరుపేదలకు అందజేయ బడుతుంది తన సంపాదన లో 20 వ వంతును జకాత్‌గా చెల్లించాలి

ఫిత్రా : ముస్లీమ్ సమాజంపై వాజిబ్‌గా నిర్ణయించారు రమజాన్ నెలముగిసాక జరుపుకునే పండుగకు ఈదుల్ ఫిత్ర్ అని పేరు వచ్చింది రోజా వస్థలో మనిషి ఎంత జాగ్రత్తగా మసలుకొన్న లోటు పాట్లు జరిగే అవకాశం ఉంది అలోటును పూరించడానికి ఈదానం ఉపకరిస్తుంది రెండవది సమాజంలో నిరుపేదల పస్తులు ఏది ఉండకుండా వారుకూడ పండుగ సంబరాల్లో ఎంతో కొంత పంచుకోనేందుకు ఈ ఫిత్రా దోహదపడుతుంది ఈ కారణం మూలంగానే ఇంటిల్లి పాది అందరిపైన ఫిత్రా దానం విధించడం జరిగింది. ఈ ఫిత్రను పండుగకు వీలయినంత ముందే చెల్లించడం అవసరం

జకాత్ కేవలం వెండి బంగారాల పైనే కాదు భూమి నుండి సాగుబడి, వ్యాపారులు ఆవు, గేదలకు అవసరమునకు మించి పాలు ప్రసాదించారు అవితన బిడ్డలను పోషించుకుంటు మానవాలి అవసరమునకై ఎక్కువ ప్రసాదించాడు అలాగే తనవంతులు, వారి అవసరాలు పూర్తి చేసికొని దానిలో 20వ వరకు పేదల హక్కుగా సదకా ఇవ్వాలి సదకా అనే పదం జకాత్. జకాత్ చెల్లించక ఆధనాన్ని స్వయంగా ఆరగించెవారి ధనం తప్పనిసరిగా అంతమైపోతుంది కుక్క పంది వాటి పాలు వారి సంతానమునకు అరగించెటంతవరకు పరిమితం చెసాడు. బీదవారి హక్కు అయిన జకాత్‌ను దనికుడు కాజేయడం మూలాన అది పరలోక జీవితంలో అతనికి వినాశ కరంశా పరిణమిస్తుంది.

రోజ : సహరీ తర్వాత ప్రార్థన

యా అల్లాహ్ సుబాక రోజా రఖ్‌తాహు మైతేరు వాస్తె బఖ్షదే అగ్లె పిఛ్లె గునాహోంకు మేరు

'నవైతు అన్ అసూము గదన్ లిల్లాహి తఅలా మిన్ సౌమి రమజాన్'

ఇఫ్తార్ : అల్లాహుమ్మ లక సుమ్‌తు వబిక ఆమన్‌తు వఅలైక తవక్కల్‌తు వఅలా రిజ్‌ఖిక అఫ్తర్‌తు వత ఖబ్బల్ మిన్ని

16. హజ్ యాత్ర

హజ్ : ప్రజలారా హజ్‌నుమీకు విధిగా నిర్ణయించాడు ఎవరయితే కాబాను సందర్శించడానికి వస్తారో వారు ఏలాంటి వాంఛలకు లోను కాకుండా దైవాజ్ఞల్ని ఉ ల్లంఘించకుండా తిరిగి వెళ్ళితే వారు తమతల్లి గర్భాన్నుంచి పుట్టినప్పటి స్థితిలో వెళ్ళుతారు. ఎవరయితే హజ్ యాత్ర సంకల్పం చేసుకుంటారో వారు జాప్యం చేయ్యకుండా తొందరపడాలి

"హజ్ యాత్ర" గురించి ముఖ్యమైన ఆదేశాలు మరియు ప్రవక్త ఆచరించి తను ఉమ్మత్ (ముస్లింలకు) ఆచరించ వలసిన సూచనలు సూచించనైనది.

హజ్ యాత్ర ప్రపంచములోని అందరు ముస్లింలు ఒక ప్రత్యేకత ఉన్న నెలలో నే వెళ్ళి వస్తారు ఆదికూడ పైన సూచించిన 5 వ ఫర్జ్‌లోని నిబంధన లో ఎలిజిబుల్ ఉన్నవారు. మాత్రమే అది కూడ "కాబా" అనే ప్రత్యేక స్థలంలో ఈ యాత్ర 40 నుండి 45 రోజులు పడుతుంది హజ్ యాత్రకు వెళ్ళాలంటే రెండు విధాలుగా వెళ్ళవచ్చును

1. ప్రభుత్వం తరపున
2. ప్రైవేటు నుండి

1. ప్రభుత్వం నుండి వెళ్ళే వారు మొదట పాస్ పోర్టు తయారు చేసుకోవలయును. రెండవది మార్చి ఎప్రీల్ నెలలో ఫామ్ ఫిలప్ చేసి ఇవ్వవలెను హజ్ కమిటి హైదరాబాద్ ద్వారా

2. ప్రైవేటు వెళ్ళేవారు : హజ్ నెల వచ్చే రెండునెలల ముందు మాత్రమే ప్రభుత్వం నుండి అనగా "హజ్ కమిటి" హైదరాబాద్ ద్వారా సెలక్ట్ అయినవారు మాత్రమే వెళ్ళవలెను ఇందులో 3 క్యాటగిరీస్ ఉంటాయి

1. క్యాటగిరీ వాళ్ళు కాబా అనే కట్టడం సమీపం లోనే లాడ్జింగ్ ఇస్తారు డబ్బులు : 1,20,000 దాకా (ప్రతి ఒక్కరికి) 1 కి. నుండి 2 కి. మీ దాకా
2. క్యాటగిరీ వాళ్ళు కాబా నుండి 2 కి.మీ నుండి 3 కి.మీ దాకా డబ్బులు 1,08,000
3. క్యాటగిరీ వాళ్ళు కాబా నుండి 3 నుండి 8 కి.మీ దాకా డబ్బులు 65,000 నుండి లాడ్జింగ్ బిల్డింగ్ లోనే భోజన వసతులుండవు. (సెల్ఫ్ కుకింగ్)

పై డబ్బులు హజ్ కంటే రెండు నెలల ముందు కట్టవలెను ఫ్లైట్ తేదీలు రానుపోను హజ్ కమిటి నుండి నిర్ణయిస్తారు.

ఇందులో 70 సంవత్సరాలు ఆపైన కల్గిన వృద్ధులకు మొదటి ప్రిఫరెన్స్ ఇస్తారు. ఒక సారివెళ్ళిన వారికి తిరిగి 5 సంవత్సరాల తర్వాత పర్మిషన్ ఇస్తారు.

హజ్ యాత్రకు రెండు విధాలుగా వెళ్ళ వచ్చును.

హజ్ కు 40 నుండి 45 రోజులు ముందు వెళ్ళవచ్చును. ఇందుకు రెండు మారాలు ఉంటాయి.

1. హైదరాబాదు నుండి డైరెక్ట్ మదీన by flight ప్రతి వారం రోజులకు ఒక సారి 2 నుండి 4 flight ఉంటాయి
2. మదీన నుండి వారం రోజుల తర్వాత buses కాబాకు ద్వారా (800 కి.మీ) కాబా కు సమీపంలో లాడ్జింగ్ లో చేర వేస్తారు. ఇక్కడ దాదాపు ఒక నెలరోజులు ఉంచుతారు.
3. హైదరాబాద్ నుండి 'జిద్దా' కు flight లో ప్రయాణం జిద్దా నుండి మరుసటి రోజు కాబాకు buses ద్వారా చేరవేస్తారు కాబాలో క్యాటెగిరి ప్రకారం వారి వారి బిల్డింగ్‌కు చేరవేస్తారు

మదీన వెళ్ళేవారు అక్కడ 8 రోజులు తప్పనిసరిగా ఉండవలెను. మదీనలో ముహమ్మద్ ప్రవక్త సమాధి ఉన్నది. మసీదులోనే ప్రవక్త సమాధి ఉన్నది ఈ మసీదు పేరు "మస్జిది నబవి" ప్రతిరోజు 5 పూటలు నమాజ్ చేయవలెను. మహ్మద్ ప్రవక్త సమాధి దర్శనం చేసుకుంటుంటారు మస్జిద్ నబవి ప్రక్కనే ప్రవక్త కాలం నాటి సమాధులు పెద్ద మైదానంలో నే ఉంది దానిపేరు "జన్నతుల్ బఖీ" ప్రతిరోజు దీనిని కూడ దర్శిస్తారు 8 రోజుల తర్వాత 9 వరోజు కాబాకు వెళ్తారు మార్గమధ్యలో దాదాపు 20 కి.మీ తర్వాత "మీ ఖాత్" అనే ప్రదేశంలో దాదాపు 1గం॥ 30 నిలు ఉండి అక్కడే స్నానంచేసి ఎహరామ్ అనే డ్రస్ అంటే 2 మీటర్ల 2 అడ్డ పంచెలాంటి విడి దుస్తులు ఉంటాయి వాటిని మనం హజ్‌కు వెళ్ళేముందు 2 లేక 3 డ్రస్‌లు ప్రతి "హాజి" కొనవలెను ఎహరామ్ ను మీఖాత్ లోని మసీద్‌లో నిభందనల ప్రకారం ప్రార్థించి ఆ డ్రస్‌ను కట్టుకోవాలి అక్కడ నుండి రాత్రి 9 గం॥ నుండి 11 గం॥ల వరకు కాబాకు చేరుకుంటారు.

ఎహరాంలో చాలనిబంధనలుంటాయి అడ్డపంచె నడుం నుండి మోకాలి క్రింది కొంత వరకు మాత్రమే ఉండునట్లు కట్టుకుని దానిపై ఒక బట్టతో కూడిన ఒక బెల్ట్ కట్టుకోవాలి. పైభాగాన రెండవ అడ్డ పంచెను కప్పుకోవాలి తర్వాత ఉమ్రాచేయుటకు రెండు మూడు అరబిక్ వాక్యాలు చదుకోవాలి. కాబాకు రాత్రి చేరుకుని కాబా కట్టడాన్ని దర్శించుటకు ముందు కాబా కట్టడాన్ని మొదటి సారిగా చూసస్తూనే కనురెప్ప కొట్టకుండానే ప్రార్థించుకోవాలి తర్వాత కాబా కట్టడం ఒక మూలనుండి ప్రదర్శించడం మొదలు పెట్టాలి కాబా కట్టడంచుట్టు 7 సార్లు తిరుగవలెను తర్వాత అదే ప్రదేశంలో ముఖామె ఇబ్రాహీం అనే చోట ప్రక్కనే ప్రార్థించి 'జమ్ జమ్' అనే నీళ్ళు నిలబడి త్రాగాలి ఆనీళ్ళు చాలా ప్రాముఖ్యత ఉంది. రోగాలను నయంచేసే శక్తి అందులో ఉన్నది. తర్వాత అదే రాత్రి 'సఫా వ మర్వా' అనే ప్రదేశం వెళ్ళి అక్కడ కూడ 7 రౌండ్స్ తిరుగవలెను. ఆరౌండ్స్ చేసే టప్పుడు కొన్ని అరబిక్ వాక్యాలు చదువు కుంటు ప్రార్థిస్తూ తిరుగ వలెను ఆఖరి రౌండ్ ముగిసిన తర్వాత వెంటనే తల వెంట్రుకలను తీయించాలి. ఆడవాళ్ళు కనీసం 3 ఈంచులు చివరి భాగాన కత్తిరించాలి. దీనితో 'ఉమ్రా' అనే ప్రార్థన అయిపోతుంది. తర్వాత స్నానంచేసి వెంటనే మన దుస్తులు వేసుకొవచ్చు.

'ఎహరాం' మగవాళ్ళకు రెండు రకాల అడ్డ పంచెలు మాత్రమే పైనొకటి క్రింద ఒకటి ధరించాలా ఎహరాం బట్టలు మిషన్‌పై కుట్టకూడదు.

'ఎహరాం' స్త్రీలకు తలవెంట్రుకలు ఏమాత్రం కనబడకుండ తలపై బట్టకట్టుకోవాలి మరియు చీర మరియు బ్లౌజ్ తొడగరాదు పంజాబి (షర్ట్ షల్వార్) తొడుగుకోవాలి.

ఉమ్ర అయినతర్వాత దాదాపు 15 రోజుల నుండి 25 రోజుల వరకు ఈ వ్యవధిలో ప్రతిరోజు 5 పూటలు నమాజ్ వేళ ప్రకారం చేయుచు కొన్ని ముఖ్మమైన ప్రదేశాలు తిరిగి రావచ్చును.

ఉదా :

1. జబ్లె రహమత్ అరఫాత్ అనే ప్రదేశాలో ఉంటుంది
2. 'మీనా' అనే ముఖ్యమైన ప్రదేశం ఉంటుంది కాబాకు 8, 9 కి.మీ. దూరంలో ఉంటుంది.

3. 'మీనా' లోనే కొంత దూరంలో 'జమ్రాత్' అనే 3 పైతాన్ ఉండే ప్రదేశాలు దగ్గర దగ్గరనే ఉంటాయి.
4. 'ముజ్దలిఫా' అనే ప్రదేశం కూడ 63 మీ దూరంలో ఉంటుంది ఇదికూడ ప్రాముఖ్యత కల్గిన ప్రదేశం. వీటిని దర్శించవచ్చును.
5. 'గారె హీరా' అనే పర్వత ప్రాంతం ఉంటుంది అచ్చటికి కూడ వెళ్ళిరావచ్చును.
6. కాబాకు 83 కి. మీ దూరంలో 'మస్జిదె ఆయిషా' అని ఉంటుంది. మధ్యలో ఎవరైనా 'ఉమా' చేయాలంటే 'మస్జిదే అయిషా' కు వెళ్ళి 'ఎహరాం' తిరిగి ధరించి అవేనిబంధనలతో ఎవరిపేరుపైన సరే వారికి బదులు మనం చేయవచ్చును. ఇది చాల పుణ్యం చనిపోయిన వారి పేరుపైచేసి వారికి ఆత్మశాంతి కొరకు కూడ చేయబడును. ఇలా ఎన్ని 'ఉమ్రా' లన్నా చేయవచ్చును.
7. ప్రతిరోజు మక్కా నిర్మాణం చుట్టు 7 సార్లు (నమాజ్ తర్వాత) చేయవచ్చును.
8. కాబా నిర్మాణం చుట్టు తిరిగే దానికి 'తవాఫ్' అని అంటారు. 7 సార్లకంటే తక్కువ తిరుగ రాదు.
9. మక్కా నిర్మాణం హజరత్ ఇబ్రాహీం అలైహిస్సలాం ప్రవక్త కాలంలో దేవుని ఆదేశానుసారం కట్టబడినది కాబట్టి దర్శిస్తారు.
10. కాబా నిర్మాణం ఒక మూలన దాదాపు 5 ఫీట్ల ఎత్తున స్వర్గం నుండి తెచ్చిన ఒక తెల్లరాయిని పెట్టబడి యున్నది ప్రతి హాజి దానిని ముద్దు పెట్టు కుంటారు. వీలుకాని వారు దూరం నుండి మూలకు ఎదురు గానిలుచుండి రెండు అరిచేతులు దానివైపు చూపించి అరచేతులను ముద్దించుకుంటారు. దీనిని 'సంగ్ అస్వద్' కాబోసా అంటారు.
11. జమ్ జమ్ నీళ్ళు ఎక్కడ నుండి జలం పుట్టిందో అదికూడ మక్కాలోనే ఉంటుంది.
12. మక్కాలో ముహమ్మద్ ప్రవక్త ఉండే గృహం కూడ దర్శించుకుంటారు.

తర్వాత జిల్హజ్జనల 8 వ తేది రోజు ఉదయానే బిల్డింగ్ నుండి 'ఎహరాం' కట్టుకుని మినాకు తీసుకెలతారు అక్కడ 5 పూటలు నమాజ్ చేయాలి మరుసటి రోజు ఉదయం తిరిగి మినా నుండి అరఫాత్‌కు వెళ్ళాలి అక్కడ జుహర్ మరియు అసర్ నమాజ్ చదవాలి ప్రార్థనలు చేయాలి చీకటి పడక ముందే అరఫాత్ నుండి 'ముజ్దలిఫా' చేరుకోవాలి అక్కడ మగ్రిబ్ మరియు ఇషా ఒకే సారి నమాజ్ చేయాలి.

ఫజర్ నమాజ్ చేసి ప్రతిహాజి 72 చిన్న చిన్న రాళ్ళు అనగా శెనగ గింజసైజ్‌లో ఉండె రాళ్ళు ఎంచుకొని ఒక చిన్న సంచిలో పెట్టు కోవాలి ఉదయం కాగానే ముజ్దలిఫా నుండి 6 కి.మీ దూరంలో ఉన్న మినాకు చేరుకోవాలి ఆరోజు జిల్‌హజ్జనెల 10 వ తేది ఉంటుంది మినాకు దాదాపు 3 కి.మీ దూరంలో జమ్రాత్ అనే ప్రదేశం ఉన్నది ముగ్గురు షైతాన్‌ల స్థలము ఒక్కొక్క ఫర్లాంగ్ దూరంలో మూడు గోడలు (చిహ్నంగా) ఉంటాయి 10 వ జిల్ హజ్జ రోజు పెద్దషైతాన్‌కు 7 చిన్న చిన్న రాళ్ళతో ఒక్కొక్క రాయి తీసుకొని దేవుని ఆదేశానుసారం మరియు షైతాన్‌ను వెళ్ళగొట్టడానికి ఈలాంటి క్రియ చేయవలసి యుంటుంది అదికూడ 12.30 మాద్యాహ్నం దాటినప్పుటి నుండి చీకటి పడకముందే ఈ క్రియ చేయాలి. వెంటనే తల వెంట్రుకలను గుండు చేయించుకోవాలి. అదే రోజు షైతాన్ ను తరిమి కొట్టిన తర్వాత ఖుర్బాని ఇయ్యాల్సి ఉ ంటుంది.

ఖుర్బాని డబ్బులు 10, 15 రోజుల ముందే బ్యాంకులో మన Indian కరెన్సి ప్రకారం దాదాపు 5000/- ప్రతి ఒక్కరు కట్టవలెను. తర్వాత వీలైతే అదే రోజు మినా నుండి కాబాకు దాదపు 7 నుండి 9 కి.మీ దూరం ఉంటుంది మక్కాకు వెళ్ళి కాబా నిర్మాణం చుట్టు 7 సార్లు (ప్రదర్శన) తిరుగాలి. 7 వ సారి పూర్తి అయిన వెంటనే మాఖామె ఇబ్రాహీం దగ్గర ఏదైన స్థలంలో వాజిబుత్ తవాఫ్ 2 రకాత్ నమాజ్ చదవాలి. తర్వాత జమ్ జమ్ నీళ్ళు కడుపు నిండ నిలుచుండి దువాచేసి త్రాగాలి అటుతర్వాత 'సఫా వ మర్వా' చేరుకొని అక్కడ కూడ 7 సార్లు (రౌండ్లు) తిరుగాలి దీంతో మన హజ్ అయిపోతుంది. స్నానం చేసుకోవాలి. ఒకవేళ 10 వతేది అవగా (జిల్ హజ్జ నెల) రోజు అలిసి యుంటే 11 వ రోజు తేది 12 వ రోజు చీకటి పడకముందే తవాఫ్ చేసుకోవచ్చు. మక్కా నుండి అదే రోజు రాత్రి అనగా 10 వ తేది రోజు రాత్రి మినా చేరుకోవాలి. మినాలో 11 మరియు 12 వ తేది చీకటి పడకముందు వరకు డేరాలలో ఉండాలి ప్రతి డెరాలో దాదాపు 30 నుండి 35 వరకు హజీలను ఉంచుతారు. స్త్రీ పురుషులకు వేర్వేరు డేరాలలో ఉండునట్లు ఏర్పాట్లు చేస్తారు 11 వతేదిన సూర్యోదయం అయిన తర్వాత నుండి రాత్రి 10 గం॥ వరకు ఎప్పుడైనా జమ్రాత్ వద్దకు వెళ్ళి 11 వ రోజు చిన్న షైతాన్ కు నడిపి షైతాన్ కు మరియు పెద్దషైతాన్ కు చిన్న చిన్న రాళ్ళతో 7 సార్లు విడి విడిగా కొట్టి తన డెరాలకు అనగా మినాకు చేరుకోవలి. తిరిగి 12 వ తేది రోజు తనసామాను తోసహ డేరాలు విడిచి జమ్రాత్ కు చేరుకొని యదా విధంగా

చిన్నషైతాన్ కు నడిపి షైతాన్‌కు మరియు పెద్ద షైతాన్ కు చిన్న చిన్న 7 రాళ్ళుతో విడివిడిగా కొట్టాలి. సాయంత్రం దాకా తన మక్కాలో నిలిచిన బిల్డింగ్ కు చేరుకోవాలి. ఇది హజ్ ముగింపు తర్వాత తిరుగు ప్రయాణానికి ఎన్ని రోజులు మిగిలి ఉన్నాయో చూచుకోవాలి ప్రతిరోజు 5 పూటలు నమాజ్ చేస్తు 'జికర్' చేస్తు దువా ప్రార్థిస్తూ (చేస్తూ) ఉండాలి. తిరుగు ప్రయాణానికి రెండురోజుల ముందే మన సామానులు కట్టి సిద్ధ పరచుకోవాలి ఏయిర్ పోర్టు సిబ్బంది రెండు రోజుల ముందే ఆయా సామానులు తీసుకు వెళ్తారు. ఫ్లైట్ రోజు 6 గం॥ ల ముందే మనం ఉన్న బిల్డింగ్ కు బస్సులు చేరుకుంటాయి ఫ్లైట్ కు 6 గం॥ ల ముందే ఎయిర్ పోర్టు దాదాపు 100 కి.మీ ఉ ంటుంది. మనటైమ్ ఎయిర్ పోర్టు లోనే భోజనవసతులు కల్పిస్తారు దీనికి మనం ఒకరోజు ముందు 'తవాఫె విదా' అంటె మక్కా పట్టణంలో దాదాపు ఒకనెల రోజులు ఆపైన ఉన్నందుకు 'వీడ్కోలు లా' కాబా నిర్మాణం చుట్టు 7 సార్లు ఎదావిధంగా తిరుగుతు కంటి నీళ్ళు పెడుతూ మన పాపాలు తొలగించమని తిరిగి ఈ స్థలం మళ్ళిమళ్ళి చూపించమని వేడుకొంటూ చివరిసారిగా దువా ప్రార్థించాలి మొట్ట మొదటిసారి ఎప్పుడైతే మనం కాబాకు చూస్తామో! అసన్నివేశం ఎలా ఉంటుందంటే మనం ఊహించని విధంగా చాలా భయంతో సంతోషంతో మన కంటి నుండి కన్నీరు ధారాళంగా వెళ్ళి పోతుంటాయి మనలో మనం దేవుని ధ్యానంలో మునిగిపోతాము. ఈ సన్నివేశం తిరిగి వాదాయి తవాఫ్ రోజు నమాజ్ చేసి వీడ్కోలు తెలుపుతు అల్విదా అల్విదా యా కాబతుల్లా మరియు యా షహరె మక్కా అంటూ కాబాను చూస్తూ చూస్తూ కన్నీళ్ళు దారాళంగా పోతూ వెళ్ళిరావాలి. ఆస్థలం విడువ బుద్ధి కాదు కాని మన అక్కడి గౌర్నమెంటు సడలింపు ఇవ్వదు.

ముఖ్యగమనిక :

మేము హజ్ యాత్రకు ప్రయాణం కట్టినప్పటినుండి కాబాను చూసేదాక ఈ క్రింది అరబిక్ వాఖ్యాలు చదువుతు ఉండాలి మగవాళ్ళు గట్టిగాను ఆడవాళ్ళు మెల్లగాను చదువుతూ ఉండాలి.

లబ్బైక్ లబ్బైక్ అల్లాహుమ్మ లబ్బైక్, లబ్బైక్ లా షరీకలక లబ్బైక్ ఇన్నల్ హమ్ద వన్నెమత లక వల్ వల్క్ లా షరికలక్.

అరబిక్ వాఖ్యాలు 'ఉమ్రా' ఎహరాం మరియు హజ్ ఎహరాం కట్టినప్పటినుండి కాబాను చూసే దాక స్మరించు కుంటూనే ఉండాలి.

నా యొక్క ప్రార్థన :

అయ్ అల్లా హర్ మునల్మాన్ కోతేరే అవుర్ తేరే హబీబ్ కే రౌజే అవుర్ కాబతుల్లా కి జియారత్ నసీబ్ కర్ అవుర్ హం సబ్‌కో బఖ్షదే

మానవ సేవే దేవుని సేవ :

అన్ని అంశాలూ సలక్షణంగా ఉండి ఆరోగ్యంగా ఉన్న వృత్తి పరమైన యాచకులను మినహాయిస్తే. విధి వక్రించి కుంటి వాళ్ళు గానో, గుడ్డివాళ్ళు గానో ఇతర శారీరక మానసిక లోపాలతో చూసే దిక్కులేని అనాధలు అభాగ్యులు సమాజంలో ఎందరో ఉన్నారు అటువంటి వారిని ఆదుకోవాల్సిన భాద్యత మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరి పైన ఉంది. మానవులుగా మనందరి కనీసధర్మం అదే మానవ సేవే దేవుని సేవ.

మంచి జీవితం :

మంచిజీవితం అంటే దేవుని విశ్వసించి దైవభక్తితో పరిశుద్ధ జీవితం గడిపేవారికి ప్రపంచంలో లభించే శాంతి, తృప్తి మాధుర్యం మనోనిబ్బరం ప్రాప్తి అవుతాయి ఎదుటి వ్యక్తిని ప్రేమించడంలోనే గొప్పతనం ఉంది. ఎక్కడైతే ప్రేమ ఉందో అక్కడ సహనం ఉంది. సత్కార్యాలవైపు దృష్టిని సారించి పుణ్య ఫలాలను ఆస్వాదించాలి

పరలోక విశ్వాసం ఇస్లాం దర్మం :

ఇస్లాంలో పరలోకం పట్ల విశ్వాసం కలిగి ఉండాలనేది ముఖ్యధర్మం పరలోక విశ్వాసం కలిగి వ్యక్తి మానవీయ విలువలపట్ల నైతిక నియమాల పట్ల నమ్మకం కలిగి ఉంటాడు

క్షమ గుణంతో దైవ ప్రసన్నత :

మీ చెడుకోరే వారిని క్షేమాన్ని మీరు కాక్షించండి. మీకు కష్టనష్టాలు కలిగించే వారిని మీరు మన్నించండి. మీకు అన్యాయం చేసేవారికి మీరున్యాయం చేయండి అల్లాహ్ కోసం నేటి నిజాయితీకు కట్టుబడి ఉంటు న్యాయమైన సాక్షం ఇవ్వండి ఇతరుల పట్ల విరోధం ఉన్నాసరే న్యాయానికి తిలోదకాలు ఇవ్వకండి ఎల్లప్పుడు న్యాయంగానే వ్యవహరించండి దైవ భీతి పారాయణతకు ఇది నిదర్శనం

చిన్న చిన్న తప్పిదాలనుండి సురక్షితంగా ఉండాలి:

చిన్న చిన్న విషయాలకు అబద్దాలాడ రాదు అబద్ధం చెబితే దాన్ని కప్పి పుచ్చుకోవడానికి అనేక అబద్దాలకు పాల్పడవలసి ఉంటుంది అలాగే బూతులు పలకడం వాగ్దాన భంగం చిన్న చిన్న విషయాలే కదా అని నిర్లక్షంచేయరాదు నిర్లక్ష్యం నరకానికి రహదారి ఆగ్రహాన్ని నిగ్రహించే వాడే శక్తిశాలి

నేటి సమాజంలో ఏ వ్యక్తిని పరిశీలించినా ఆందోలన, టెన్షన్‌లో ఉంటున్నాడు, ప్రతిచిన్న విషయానికి చిర్రు బుర్రులాడటం కొప్పడటం అసహనం వ్యక్తంచేయ్యటం జరుగుతుంది ఓ దేవా: నాలోకోపావేశం, అసహనం రాకుండా నన్నుకాపాడు దేవా: అని ప్రార్ధించడం వల్ల ఎంతో ప్రశాంతంగా ఉంటుంది మనస్సు అలాగే రెండవ కర్తవ్యం - ఇతరులతో మృదువుగాను నిదానంగాను, నంయు మనంతోను నిండుమనసుతోను వ్యవహరించడం ఉత్తమం. కోపావేశాన్ని పుర్తిగా తగ్గించుకోవాలి ఎవరైన మన గురించి ఏదైనా మాట్లాడినా సహనం వహించడం శ్రేయస్కరం ఇంటిలో మనకు నచ్చని విషయాలు చోటు చేసుకున్నప్పుడు వాటిని ఓపికతో సహనంతో సరిదిద్దుకొవాలి, కోపం మన అదుపాజ్ఞనలో-ఉండేవిధంగా ప్రయత్నించాలి

17. ఫాతిహ సూరాలు

ఫాతిహా కా తరీఖా :

బిస్మిల్లా హిర్రహ్మానిర్రహీమ్ అల్ ఫాతిహా సుమ్మ ఇలా రూహి హబీబికనశపీయన, వసయ్యిదిన వసనదిన వ ఉస్మాన్ వ అలీ హంజా వల్ అబ్బాస్ ఫాతిమ తుజ్జహర ఖతిజతుల్ కుబ్ర వ ఆయిషా వ ఇఖ్వానిహి మినల్ అంబియ వల్ ముర్సలీన్ వజమీయిల్ సహబితి వత్తాబయీన్ వఆహెలె బయతె రసూలుల్లాహి అజ్మయిన్ సుమ్మఇలా రూహి ఖుసూసన్ యా అల్లా ఇన్ ఫాతిహా షీర్ని.తామ్‌కా సవాబ్ బతుఫీలే ముహమ్మద్ సల్లాల్లాహు అలైహిమ సల్లమ్ కే -- కే రూహ్ కో పహుంచా

ఖాస్స అవ్ సల్లె అల్లాహుమ్మ సవాబ జారిఆ ఇలైహి వాలి దయ్‌న వాలి దయ్‌నకుమ్ వ అమ్‌వాతినా వ అమ్‌వాతికుమ్ వ అమ్‌వాతిల్ ముస్లీమీన అమల్ ఫాతిహా

' బిస్మిల్లాహిర్రహమానిర్రహీమ్ '

అల్‌హందు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ అర్రహమానిర్రహీమ్ మాలికి యౌమిద్దీన్ ఇయ్యాక నాబుదు వ ఇయ్యాక నస్తయీన్ ఇహిదినస్ సిరాతల్ ముస్తఖీమ్ సిరాతల్లజీన అన్‌అమ్‌త అలైహిమ్ గైరిల్ మగ్ జూబి అలైహిమ్ వలద్దాల్లీన్ (ఆమీన్)

' బిస్మిల్లాహిర్రహమానిర్రహీమ్ '

ఖుల్‌హు వల్లాహు అహద్ అల్లాహు స్సమద్ లమ్‌యలిద్ వలమ్ యూలద్ వలమ్‌య కుల్లహు కుఫువన్ అహద్ (3 బార్ పడ్‌నా)

ఇన్నల్లాహ వమలాయికతహు యూసల్లూన అలన్నబి యా అయ్యు హల్లజీన ఆమనసల్లు అలైహి వ సల్లము తస్లీమా.

అల్లాహుమ్మ సల్లె అలా సయ్యదిన ముహమ్మదిన వ అలా అలి సయ్యదిన ముహమ్మదిన బారిక్ వసల్లమ్

దావాహుమ్ ఫీహ సుబ్‌హాన కల్లాహుమ్మ వ తహియ్యతుహుమ్ ఫీహ సలామ్ వ ఆఖిరు దావాహుమ్ అనిల్‌హందు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్.

ప్రతి సురా చదివేముందు 'బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్ చదవాలి

1. అల్‌ఫిల్ : అలమ్‌తరకైఫ ఫఅల రబ్బుక బి అస్‌హాబిల్ ఫిల్. అలమ్ యజ్‌అల్ కైదహుమ్ ఫీతజ్‌లీల్. వ అర్సల అలైహిమ్ తైరన్ అబాబీల్ తర్మిహిమ్ బిహిజారతిమ్మిన్ సిజ్జీల్ ఫజఅలహుమ్ కఅస్ఫిమ్మకుల్
2. కురైష్ : లి ఈలాఫి ఖురైష్ ఈలాఫిహిమ్ రిహ్‌లతష్షితాయి వస్సైఫ్ ఫల్ యాబుదూ రబ్బహాజల్ బైత్ అల్లజి అత్‌అమహుమం మిన్‌జూయింవ్వ ఆమన్‌హుమ్ మిన్‌ఖౌఫ్
3. అల్‌మాఊన్ : అరయ్‌తల్లజీ యుకజ్జిబు బిద్దీన్ ఫజాలికల్లజీ యద్‌ఉల్ యతీమ్ వలాయహుజ్జు అలాతఆమిల్ మిస్కీన్, ఫవైలుల్లిల్ ముసల్లీన్ అల్లజీనహుమ్ అన్‌సలాతిహిమ్ సాహూన్ అల్లజీన హుమ్ యురాఊన్ వ యమ్నఊనల్ మాఊన్
4. అల్ కౌసర్ : ఇన్నాఆతయినా కల్‌కౌసర్ ఫసల్లి లిరబ్బిక వన్‌హర్ ఇన్నషానియక హువల్ అబ్‌తర్

5. అల్‌కాఫిరూన్ : ఖుల్ యా అయ్యుహల్ కాఫిరూన్ లా అబుదు మా తాబుదూన్ వలా అన్‌తుమ్ ఆబిదూన మాఆబుద్ వలా అన ఆబిదున్‌మ్మాఅ అబద్‌తుమ్ వలాఅన్తుమ్ అబిదూన మాఆబుద్ లకుమ్ దీనుకుమ్ వలియదీన్
6. అల్‌అస్ర్ : ఇజాజా అనస్రుల్లాహి వల్‌ఫత్‌హ వరఅయ్ తన్నాస యద్ ఖులూన ఫీదీనిల్లాహి అఫ్‌వాజా ఫసబ్బిహ్ బిహమ్ది రబ్బిక వస్తగ్ఫిర్‌హు ఇన్నహు కానతవ్వాబా
7. అల్‌లహబ్ : తబ్బత్‌యదా అబీలహబింవ్వతబ్బ మాఅగ్‌నా అన్‌హుమాలుహు వమాకసబ్ సయస్‌లానారన్ జాతలహబ్ వమ్‌రాతుహు హమ్మలతల్‌హతబ్ ఫీజీదిహా హబ్‌లున్‌మ్మిమ్మసద్
8. అల్ ఇఖ్లాస్ : ఖుల్‌హు వల్లాహు అహద్ అల్లాహుస్సమద్ లమ్‌ఎలిద్ వలమ్ యూలద్ వలమ్ ఎకున్‌లహు కుఫ్ అన్ అహద్
9. అల్ ఫలక్ : కుల్ ఆఊజు బిరబ్బిల్ ఫలఖ్ మిన్‌షర్రిమా ఖలఖ్ వమిన్‌షర్రి గాసిఖిన్ ఇజావఖబ్ వమిన్ షర్రిన్ నఫ్ఫాసాతి ఫిల్ ఉఖద్ వమిన్ షర్రి హాసిదిన్ ఇజాహసద్
10. అల్ నాస్ : ఖుల్ అవుజు బిరబ్బిన్నాస్ మలికిన్నాస్ ఇలా హిన్నాస్ మిన్‌షర్రిల్ వస్వాసిల్ ఖన్నాస్ అల్లజీ యువస్ విసు ఫీసుదూరిన్నాస్ మినల్ జిన్నతి వన్నాస్

18. అధ్యాత్మిక స్థలాలు

మత సామరస్యానికి ప్రతీక ప్రార్థణ మందిరము

1. జహంగీర్ ఫీర్ దర్గా :

జిల్లామహబూబ్ నగర్, మండలం కొత్తూర్ ఇన్మూల్ నర్వ గ్రామం దగ్గర మతసామర్యస్యానికి ప్రతీకంగ హజ్రత్ జహంగీర్ అవులియా, బురానోద్దీన్ అవులియా అన్ని రోజులలో ప్రార్థనలు నిరంతరముగా జరుగుతు ఉంటాయి. దర్గను దర్శించుకొన్నవారు వారికోరికలు నేరవేరుతాయి. సంతానం కలిగినవారికి వారిపేరు పెట్టుకుంటారు జంగయ్య, జంగమ్మ, జహంగీర్ (ముస్లీములయితే)

2. నిరంజన్ షావలి దర్గా :

మహబూబ్ నగర్ జిల్లాలోని అచ్చంపేట మండలం రంగాపురం గ్రామం దగ్గర. నిరంజన్ షావలి దర్గా ఉత్సవము సంక్రాంతి పండుగ తర్వాత జనవరి 16 నుండి 19 వరకు ఉర్సు ఉత్సవాలుజరుగుతాయి. దగ్గరలో ఉన్న ఉమా మహేశ్వరం బ్రహ్మోత్సావాలు జరుగుతాయి దర్గాను దర్శించు కోవడం వల్ల సంతానం కలిగిన వారు నిరంజన్ షావలి పేరు పెట్టుకుంటారు.

3. ఖాజ ఘరీబన్ నవాజు :

రాజస్థాన జిల్లా ఆజ్మీర్ మండలం నందు సర్వమతాలకు ప్రతీకగా నిలిచినది

4. జాన్‌పాడ్ :

1. హజురత్ సయ్యద్ షామొహియుద్దీన్
2. హజరత్ జాన్‌పాడ్ షహీద్.

5. రహమతాబాద్ దర్గా :

1. హజ్రత్ సయ్యద్ ఖధ్రీ అబ్దుల్ ఆజీజ్ జంశలీఫీర్ ఖాజగరీబన్ నవాజ్

6. ఖాజబందేనవాజ్ : కర్ణాటక రాష్ట్రంలోని గుల్బర్గా ఖాజబందేనవాజ్. రుక్నోద్దీన్‌తులా కొద్ది దూరంలో ఉన్నది.

7. షా-అలీ-పహిల్వాన్ : అలంపూర్ నందు షా-అలీ-పహిల్వాన్ ఉర్సు ఉత్సవాలు గుల్బర్గా ఉత్సవాల ప్రారంభం అనంతరం గుల్బర్గానుండి గంధంతో ఉత్సవాలు జరుపుతారు. 14 వ శతాబ్దంలో యుద్ధం లో నేలకొరిగిన ఈ యోదుడికి రెండు దర్గాలు ఒకేచోట ఉండటం ఇక్కడ ప్రతేకత

1. సర్‌ముబారక్ దర్గా (తల)
2. దడ్‌ముబారక్ దర్గా (మొండెము)

అజాన్ (నమాజ్ వేళ ఇచ్చేపిలుపు)

అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్

అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్

అషహదు అన్‌ల్లాఇలాహ ఇల్లల్లాహ్

అషహదు అన్‌ల్లాఇలాహ ఇల్లల్లాహ్

అషహదు అన్న ముహమ్మదర్రసూలుల్లాహ్

అషహదు అన్న ముహమ్మదర్రసూలుల్లాహ్

హయ్యఅలస్సలాహ్-హయ్యఅలస్సలాహ్

హయ్యఅలల్‌ఫలాహ్-హయ్యఅలల్‌ఫలాహ్

అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్

అల్లాహు అక్బర్. అల్లాహు అక్బర్

లా ఇలాహ ఇల్లల్లాహ్

అజాన్‌ముగిసిన తర్వాత. దరూద్ పఠించి క్రింది దుఆ పఠించాలి

అల్లాహుమ్మ రబ్బ హజిహిద్దావతిత్తామ్మతి, వస్సలాతిల్‌ఖాయిమతి ఆతి సయ్యిదినా ముహమ్మదనిల్ వసీలత్ వల్ఫజీలత వద్దరజతర్రఫీ అతల్ ఆలియత షురీఫత, వబ్‌అస్‌హు ముఖామమ్మహ్‌మూద నిల్లజీవఅద్తహు, వర్‌జుఖ్‌నా షఫాఅతహు వఅవ్‌రిద్‌నా హౌజహు యోమల్‌ఖియామతి, ఇన్నక లాతుఖ్‌లిఫ్సల్ మీ అద్

నమాజ్ కే బాద్ పడనే కి దుఆ

అల్లాహుమ్మ అన్‌తస్‌సలామ్ వమిన్‌కస్‌సలామ్ వ ఇలయ్‌క యక్‌జివుస్‌సలాం హయ్యనా రబ్‌నాబిస్ సలామ్ వ అద్‌ఖిల్ నాదారస్ సలామ్ తబారక్‌త రబ్‌బనా వతఆలయ్‌త్ యాజల్ జలాలి వల్ ఇక్‌రామ్ సాల్లల్లాహు అలా సయ్యదినా మహమ్మదిన్ వ ఆలిహిన అస్‌హబిహి అజ్‌మియీన్ బిరహ్‌మతిక యా అర్‌హముర్ రాహీమీన్

దుఆ యే ఖునూత్

అల్లాహుమ్మ ఇన్నా నస్తయీనుక వనస్తగ్ఫిరుక వనూమినుబిక వవత వక్కలు అలయ్కా వనుస్ని అలవాకల్ ఖయర్‌వనషకురుక వలానక్ పురుక వనఖ్లవు వనతరుకు మైయఫ్జురుక అల్లాహుమ్మ ఇయ్యాకనాఅబుదు వలకను సల్లీ వ నస్‌జుదు వ ఇలయ్‌క నస్అ వనహ్ఫిదువ నర్‌జూరహ్ మతిక వనఖ్‌షా అజాబిక ఇన్నా అజాబిక బిల్ కుఫ్ఫారి ముల్‌హిఖ్

సోతే వఖ్త్‌కి దుఆ

అల్లాహుమ్మ బిస్‌మిక అమూతు వఅహ్‌య

ఖనాషురు కరెతో యె దుఆ

బిస్మిల్లాహి వ అలా బర్‌కతిల్లాహ్

బీవిసె హమ్‌బిస్ తరికా ఇరాద కరేతో దుఆ

బిస్మిల్లాహి అల్లాహుమ్మ జన్నిబ్‌నష్ షైతాన వజన్నిబిష్ షైతాన మారజఖ్‌తనా

చాన్ద్ పర్ నజర్ పడేతో దుఆ

ఆఉజు బిల్లాహి మిన్‌షర్రి హజల్ గాసిఖ్

నయా చాన్ద్ దేఖేతో దుఆ

అల్లాహుమ్మ అహల్లాహూ అలైన బిల్ యుమని వల్ ఈమాని వస్సలామతి వల్ ఇస్లామి వత్తవ్ ఫీ ఖిలిమా తుహిబ్బు వతర్‌జా, రబ్బి వరబ్బుకల్లాహ్

ముసిబత్ దూర్ హనేకి దుఆ

ఇన్నాలిల్లాహి వ ఇన్న ఇలైహి రాజిఊన్ అల్లాహుమ్మ ఇన్‌దక అహతసిబు ముసీబతీ ఫఅజిర్‌ని ఫీహ వ అబ్‌దిల్‌ని మినహ్‌ఖైర్

బివి బౌరు బచ్చేకెలియె దుఆ

రబ్బనా హబ్‌లనా మిన్ అజ్ వాజిన వజుర్రియ్యాతినా ఖుర్రత అల్‌యునిహ్ వజ్‌అల్‌నా లిల్‌ముత్తఖీన ఇమామా

మస్జిద్ మే ధాఖిల్ కి దుఆ

అల్లాహుమ్మఫ్ తహలీ అబ్‌వాబి రహమతిక

మస్జిద్‌మే సె బాహర్ నికల్ తే వఖ్త్‌కి దుఆ

అల్లాహుమ్మ ఇన్ని అస్ అలుక మిన్ ఫజలిక వరహ్మతిక

నజర్‌లగితో దుఆ

బిస్మిల్లాహి అల్లాహుమ్మజ్ హబ్ హర్రహ వబర్‌దహా వ వసబహా

లడ్కికేరిస్తె ఆనేకేలియే దుఆ

అమ్‌మైం యుజీబుల& ముజ్‌తర్ర ఇజాద అహూ వయక్‌షవున్‌సూఅ

సాఫల్య సాధన విశ్వాసి లక్షణం

మనలో కొందరు ప్రజల్ని మంచివైపుకు పిలిచేవారు, సత్కార్యాలు చెయ్యమని ఆదేశించేవారు, చెడుపనుల నుండి వారించే వారు తప్పక ఉంటారు ఆలాంటివారే ఇహపరలోకంలో సాఫల్యం పొందేవారు.

పవిత్ర ఖురాన్‌లోని ఈ వాక్యంలో దైవ ఉనికి ఉద్దేశ్యం. ఒకవైపు చెడు నిర్మూలనకు కృషి చేస్తూనే మంచిని పెంపొందింప చేయడానికి, సత్కార్యాలు వృద్ధి చెందడానికి ప్రజలను చైతన్యవంతుల్ని చేసే ప్రయత్నం జరగాలి. దీని కోసం దైవదర్మం దేవుని ఏకత్వం పరలోక విశ్వాసం వంటి సుగుణాలను వారిలో జనింప చేయాలి. అనాధి నుంచి మానవ సమాజంలో రెండు వర్గాలుగా విడిపోయింది.

1. దైవాన్ని, దైవప్రవక్తలను దైవగ్రంథాలను పరలోకాన్ని విశ్వసిస్తూ భువిపై మంచిని, ధర్మాన్ని స్థాపించడం కోసం కృషిచేస్తుంది.

2. దైవ తిరస్కారుల వర్గం, ప్రవక్తలను గ్రంథాలను, పరలోకాన్ని విశ్వసించకుండా ఎవరికి విదేయత చూపకుండా తమ ఇష్టాను సారం జీవితం గడిపే వర్గం

మానవ సంక్షేమం కోసం కృషి చేసినవారే ఇహపర సాఫల్యాలు సాదించిన వారు.

సమాజ సంస్కరణ బావనలు

సమాజ సంస్కరణ దార్మిక భాద్యత అని ఇస్లాంబోధిస్తుంది చెడును ఎదిరించమని మంచిని ప్రోత్సహించమని చెబుతుంది చెడులను నిర్మూలించడానికి చేతిలో ఆ చెడును ఆపెందుకు యత్నించండి లేకపోతే కనీసం మీ మనసులోనైనా ఆ చెడును అసహ్యించుకోండి

మాంసాహారం-శాఖాహారం బావనలు

దేవుడు సృష్టియందు మాంసాహార జంతువులు శాఖాహార జంతువులు కల్పించినాడు మాంసాహార జంతువులకు కేవలం కోరదంతాలు మాత్రమే తననోటయందు సమకూర్చినారు శాఖాహార జంతువులకు కొరుకు దందాలు ఇసురు దంతాలు అమర్చినాడు కాని మనిషికి మాత్రం కొరుకు దంతాలు రెండు కోర దంతాలు, నములు దంతాలు ఇసుదు దంతాలు అమర్చినారు కావున మనిషి తనయొక్క అభిలాష మేరకు మాంసాహారికావచ్చు శాఖహారిగా ఉండవచ్చు

హదీసు వెలుగులు

విశ్వాసాలు (ఈమాన్) అంటే నీవు అల్లాహ్‌ను, ఆయన దూతల్ని, ఆయన పంపినగ్రంథాలను ఆయన ప్రవక్తల్ని పరలోకాన్ని సత్యమయినవిగా విశ్వసించాలి ఇంకా, అదృష్టాన్ని అంటె ఏది జరిగిన-మేలయినా, కీడైనా, అదిదైవం తరుపున జరుగుతుందని నమ్మాలి.

ఆరాధనలు

నమాజ్ : ఐదు వేళల నమాజ్ సరయిన రీతిలో వుజూ చేసి, వేళ తప్పకుండా నమాజ్‌లో రుకూ సజ్దాలు సరిగ్గా ఆచరిస్తాడో ఎవరి హృదయం నమాజ్ చేసేటప్పుడు దైవ సమక్షంలో వినమ్రత కలిగి ఉంటుందో అలాంటి వానిమన్నింపు, క్షమాపణల్ని అల్లాహ్ తన బాధ్యతగా గ్రహిస్తాడు సామూహిక నమాజ్ చేస్తారో అదిఅంతగా దైవ ప్రసన్నతకు పాత్రమవుతుంది-ఇమామత్ అంటే బాధ్యుడు ముఅజ్జిన్ అప్పగింతను కాపాడెవాడు, ఇమామత్ చేసేవారు తేలికయిన నమాజ్ చెయ్యాలి జకాత్, సదకా, ఫిత్రా, ఉష్ర్ - రోజ ఇతెకాఫ్, హజ్ చేయాలి.

వ్యవహార సరళి

హలాల్ సంపాదన : తనస్వహస్తాలతో పనిచేసే సంపాదించినది, పరిశుద్ధమయిన ఉపాదిని తినండి సత్కర్మలను ఆచరించండి.

వ్యాపారం : సంపాదనలలో ఉత్తమ మైనది వంచనలేకుండా, నీతి, నిజాయితీ తోపాటు వినయ వినమ్రతలకు ప్రధానస్థానం వ్యాపారం. తమ వ్యాపారంలో దైవభీతితో మెలిగినవారు- రుజువర్తనులు సత్యసంధులు, సరకులు అమ్మటానికి మాటిమాటికి ఒట్టు వేసు కోవటం మానండి. ఇదివృద్ధి పరిచేదిగా కనిపించినా చివరికి నష్టపరుస్తుంది. కొలమానాల్లో హెచ్చు తగ్గులు చేయరాదు, అక్రమ నిల్వలు అంటే నిత్యావసర వస్తువుల్ని బజారులోకి తేకుండా నిలువ చేసుకొని ధరలు బాగా పెరిగిన తర్వాత అమ్ముకోవడం స్వార్థ బుద్ధితో స్వలా భాపేక్షతో నిల్వ చేసినవారిని పరమ పాపిష్టి అని అభివర్ణించడం జరిగింది ఏ వ్యాపారి అయితే నిజాయితిగా అవసరమున్నవారి కష్టాలపట్ల సానుభూతితో వ్యవహరిస్తాడో అతనిపట్ల ప్రజలు ఆధరాభిమానా లేకాక అతని వ్యాపారం కూడ పెరుగుతుంది.

ఋణ గ్రస్తుడి పట్ల మెతక వైఖరి :

ఋణగ్రస్తునికి వీలయినంత వ్యవది ఇస్తాం లేదా అతని ఋణభారాన్నే దూరంచేయాలి, ముస్లీమ్ సోదరుని ఋణాన్ని స్వీకరించి అతణి ఆభారం నుండి విడుదల చేయాలి. సోదరుని ఋణాన్ని తీర్చిన వారికి అల్లాహ వియోచనం ప్రసాదిస్తాడు అప్పు తీర్చకుండా వాయిదా వేయరాదు డబ్బుగలవారు అప్పుతీర్చడంతో జాప్యంచేయరాదు, ఉత్తమమయిన రీతిలో అప్పుతీర్చేవాడే ఉత్తముడు అప్పు తీసుకొని దాన్ని తీర్చేసంకల్పం చేయాలి. వాయిదాలు వెయ్యకూడదు ఎగోట్టె సంకల్పం చేయరాదు.

అపహరణ : ఎవరయితే ఇతరుల జానెడు భూభాగాన్ని అన్యాయంగా దోచుకుంటారో అల్లాహ్ ఏడు భూముల భారం అతని మెడలో వేస్తాడు. అత్యాచారం చేయకండి ఒకరి సొత్తు దాని యజమాని సంతోషంగా ఇచ్చేస్తే తప్ప మరొకరు తీసుకోవడం ధర్మసమ్మతం కాదు. అరుపు తెచ్చుకొన్న వస్తువులు వాటి ఉపయోగం తీరిన తర్వాత యజమానికి తిరిగి అప్పజెప్పాలి.

సహన గుణం (సబ్ర్) : సహన గుణం ఒక అమూల్యమైన వరం. మానవుడికి ఉండవలసిన లక్ష సమస్యలలోతో సతమతమవుతాడు, సహనాన్ని అరబీభాషలో 'సబ్ర్' అంటారు.

సబ్ర్ అంటె ఆగ్రహానికి, అసహనానికి ఆవేశాలకు తొందరపాటుకు స్వస్తి పలకడం మనోవాంఛలను భావోద్రేకాలను అదుపులో పెట్టు కోవడం, భయ ప్రలోభాలు. ప్రమాదకర పరిస్థితులు ఎదురైనపుడు మనో నిబ్బరం కోల్పోకుండా దైర్యస్థయిరాలు కన బరచడం. ఆగ్రహం కట్టలు తెంచు కున్నప్పుడు విచక్షణ కోల్పోయి తప్పుడు నిర్ణయాలు తీసుకోకుండా విచక్షణను ప్రదర్శించడం ఒక లక్ష్యాన్ని సాధించాలనుకున్నప్పుడు ఉత్సాహంతో తొందర పడకుండా నిదానంగా. సమయస్పూర్తితో వ్యవహరించడం కూడ సహనమే.

నిజానికి సహనం ఒక అమూల్యమైన సంపద. ఈ సుగుణాన్ని ఎట్టిపరిస్థితులలోను వీడకూడదు. అసహనం ఆగ్రహం ఓటమికి నాంది అని గుర్తించాలి.

అలాగే జామీను ఇచ్చే వ్యక్తి తాను ఎవరికి వత్తాసుగా ఉంటున్నాడో, దేని భాధ్యత స్వీకరి స్తున్నాడో అర్థం చేసికొని మరి జామీను ఇవ్వాలి. అంతే గాని జామీను ఇచ్చిన తర్వాత దానిని దాటెయ్యడానికి ప్రయత్నించడం మహాపరాదం. విశ్వాసఘాతుకం తలపెట్టి వ్యాపారంలో భాగస్వాములయిన వారు పరస్పరం నమ్మకద్రోహం తలపెట్టిన వ్యాపారం దెబ్బతింటుంది.

వ్యవసాయం : ఒక వ్యక్తి వ్యవసాయం చేసి లేదా చెట్ల మొక్కలు నాటి, పండించిన ధాన్యఫలాదులలో కొంత పక్షులు లేకమనషులు లేదా పశువులు తినివేస్తే అది అతని పట్ల సదకాగా పరిణమిస్తుంది 'సదకా' అంటె దైవ మార్గములో మనిషి స్వచ్ఛందంగా చేసే దాన ధర్మాలనిబావం.

వేతనం : శ్రామికునికి చెమటలు ఆరకముందే అతని కూలీ చెల్లించి వేయండి అదే వేతనం.

వీలునామా : వీలునామ ద్వార తమ వారసులకు నష్టం కలుగజేసేదిగా ఉండరాదు మనిషి తనఆస్తిలో మూడవ వంతు వరకే వీలు వ్రాయగలడు తతిమ్మ అస్తి అంతా వారసుల్లో పంచవలసిందే. ఆమూడవ వంతును ధర్మకార్యానికైన లేక అవసరమున్న ఏముస్లీం సోదరునికైన వీలు వ్రాయడానికి స్వేచ్ఛఉంది. అరవై ఏళ్ళ పూర్తి అయిన తర్వాత ఏవయినా మనస్పర్ధల వల్లతను వారసులకు వీలు నామా వ్రాయాలి.

వడ్డీ : వడ్డీ తినెవానినీ, తినిపించే వానిని దాని ఉభయ సక్షుల్ని దాని లెక్క పత్రాన్ని వ్రాసే వారిని శపించారు.

లంచం : లంచం ఇచ్చే వానిపైన లంచం పుచ్చుకునే వానిపైన అల్లాహ్ అభిశాపం కలుగుగాక అనిదైవ ప్రవక్త శపించారు అను మానాస్పదమయిన విషయాల దరి దాపులకు పోరాదు.

సామాజిక వ్యవస్థ-వివాహం :

వివాహం : వివాహం వల్ల మనిషి కోరికలు ఓ అదుపులోకి వస్తాయి. మీలో వివాహబాధ్యతల్ని నెరవేర్చే శక్తిగలవారు తప్పక వివాహం చేసికోవాలి. అతని చూపు పరిపరి విధాలుగా పరిభ్రమించదు. తద్వార జీవితంలో నిగ్రహం. పరిశుద్ధత పవిత్రత జనిస్తాయి. కామ వాంఛక్రమ బద్ధ మవుతుంది.

స్త్రీని నాలుగు ప్రాతి పదికలపైపెళ్ళి చేసుకుంటారు

1. ఆమె ఐశ్వర్యం
2. గొప్పవంశం
3. అందచందాలు
4. ధార్మిక చింతన

వీటిలో మీరు ధార్మికురాలైన స్త్రీనే ఎన్నుకోండి. మేలుకలుగుతుంది. మీ వద్దకు పెళ్ళి సంబంధం వచ్చినపుడు ఆవ్యక్తి దర్మపారాయణత, గుణ గణాలు నచ్చినట్లయితే అతనితో పెండ్లి చేసి వేయండి కట్నాలు కానుకల కాశపడి జరిగే నేటి వివాహం మనకందరికి ఉంది వివాహ సందర్భమున చెయ్యబడే ప్రసంగం ఏమిటంటే వివాహం కేవలం సంతోష సంబరమే కాదు, స్త్రీ పురుషుల జంట మధ్య ఒక ఒప్పందం. మేమిద్దరము జీవితాంతం అన్యోన్న సహచరులమని పరస్పర సహకారులమని చేసుకునే బాస ఇట్టి ఒప్పందాన్ని భంగ పరిచిన వారు నరకాగ్నికి పాత్రులవుతారు.

వివాహ సందర్భంలో వరుని తరపున వధువుకు ఇవ్వబడే కట్నమే 'మహర్' దాని ఆ సమయంలోనే తీర్చడమో లేదా తరువాత చెల్లించే ఒప్పందమో జరుగుతుంది.

ప్రజలు తమవంశ పేరు కోసం గర్వంగా పెద్ద పెద్దమొత్తాలను 'మహర్' గా నిర్ణయించుకుంటారు ఇలాంటి ఆడంబరాలకు డంబా చారాలకు గురిఅవకూడదని హెచ్చరిస్తున్నారు అందువల్ల సాధారణమయిన 'మహర్' నే భర్త ఒప్పుకోవాలి.

వలిమా :

వివాహం తర్వాత వరుడు చేనుకునే విందు. విందుభోజనాన్ని ఏ సమంజసమయిన కారణములేకుండా తిరస్కరించరాదు, బీదలకును విందుకు ఆహ్వానించాలి. తల్లి దండ్రుల పట్లకృతజ్ఞత పూర్వకంగా ప్రవర్తించాలి. తల్లి అష్టకష్టాలు భరించి, తొమ్మిది మాసాలు గర్భంలో పెంచి. ప్రసవణ భాదను భరించి కని రెండేళ్ళ పాటు అతన్ని తన రక్తం (పాలు) ద్వార పోషించింది దీనిమూలంగానే విజ్ఞులు, ఆదరణ వినయ విదేయతల మేరకు తండ్రి అధికంగా అర్హుడని, సేవదృష్ట్యా తల్లి స్థానమే గొప్పదని అభిప్రాయ పడ్డారు. తల్లి దండ్రుల ఎడల ప్రవర్తన సవ్యంగా లేకపోతే అది బిడ్డల్ని సజీవంగా పూడ్చిపెట్టె పాతకంతో సమానమవుతుంది. తల్లి దండ్రులు బ్రతికి ఉండగా వారి సేవ చెయ్యడం, వారి పట్ల గౌరవ మర్యాదలతో వ్యవహరించడం వారికి విదేయులుగా ఉండటమే కాక వారు గతించిన తర్వాతకూడ వారిమోక్షం, క్షమాభిక్షం కొరకు ప్రార్థించాలి వారిబందువుల హక్కులనిర్వర్తనలో దయాభావంతో ప్రవర్తించాలి.

భార్యల హక్కులు :

నీవుతిన్నది ఆమెకూ పెట్టాలి, నీవు తొడిగినది ఆమెకు కూడా తొడిగించాలి. ఆమెకుముఖంపై కొట్టకూడదు ఆమెను శాపనార్థాలతో తిట్టకూడదు ఆమెతోదూరంగా మెలగినా అది ఇంటివరకే, భార్య అందంగా లేక పోయినా ఆమెలో లోపం కొరత ఉన్నా కేవలం ఆ కారణం చేత తక్షణం ఆమెతో తెగతంపులు చేసుకునే ఆలోచన చెయ్యకూడదు. మనిషి దర్మబద్ధంగా సంపాదించి దర్మసమ్మతంగానే తన ఇంటివారి కొరకు ఖర్చు చేస్తే అదికూడ దానంతో సమానం మనిషి తనబాధ్యతలను విస్మరించి తన అండన బ్రతికేవారిని నిర్లక్ష్యం చేసి గొప్పగొప్ప దర్మ నిష్ట కార్యాలు చేసినా మహభయభక్తులు కల వాడిగా లోకం దృష్టిలో వ్యవహరించినా అతడు పాపం చెస్తున్నావాడే.

భర్త హక్కు :

స్త్రీలు అయిదు వేళలా నమాజ్ చేస్తు రంజాన్ నెలలో ఉపవాసాలు పాటిస్తు తనశిలాన్ని కాపాడుకుంటు భర్తపట్ల విదేయతతో మసలు కుంటూ ఉండాలి. భర్త తనవైపు చూసినపుడు అతన్ని ప్రసన్నం చేయాలి. భర్త ఏదైన చేయ్యమన్నప్పుడు ఎదురు చెప్పకుండా చేస్తుందో, తన సొంత ఆస్తి పాస్తుల నయినా తన భర్తకు అప్ప చెప్పాలి. భర్తపై. తనభార్యకు కేవలం అన్నపానీయాలు సమకూర్చే బాధ్యతే కాక ఆమె దార్మిక స్థితిని, నైతికతను పరిరక్షించే భారంకూడ ఉంది.

సంతానం పట్ల తల్లి దండ్రుల బాధ్యతలు :

తండ్రి తన సంతానానికి బహూకరించే కానుక ఉత్తమమైన చదువు, 10 సం॥లు వయస్సు తర్వాత నమాజ్ తరువాత పడకల్ని వేరుచేయడం తన తల్లి తండ్రి చనిపోయిన తర్వాత మూడురకాల ఆచరణలు చేయాలి

1. సదకా
2. దానం
3. దుఆ చేసె ఉత్తమసంతానం

ఏ వ్యక్తి అయితే ఓ అనాధను, ముగ్గురు కూతుళ్ళ లేదా ముగ్గురు చెల్లెండ్రను పోషించి, వారికి విధ్యాబుద్ధులు చెప్పించి వారిపట్ల దయావైఖరిని అవలంబిస్తాడో అలాంటి వ్యక్తికై స్వర్గం విధిగా నిర్ణయించాడు.

చిన్నచిన్న పిల్లలున్న ఓ స్త్రీ విధవ అయినపుడు ఆమెతన సంతానాన్ని దృష్టి నందుంచుకుని వారి పెంపకం కొరకు పెండ్లి చేసు కోకుండా సౌశీల్యంతో గౌరవ మర్యదలతో జీవితం గడుపుకుంటె అలాంటి స్త్రీకి దేవుని తోడులభిస్తుంది. ఏ ఆడపిల్లకైన కురూపి అవడం చేతనో లేక అంగవైకల్యం వల్లనో పెండ్లి కాక పోతే లేదా పెళ్ళి అయిన భర్త వదలి పెట్టడం మూలానా తండ్రి ఇంటిలో ఉండిపోతే ఆమైకై తండ్రి ఖర్చుచేసే దంతాదైవదృష్టలో అత్యుత్తమయిన దానం.

అతిథుల హక్కు :

విశ్వసించే ప్రతి వ్యక్తి అతిథి మర్యాదల్లో ఏలాంటిలోపం రానివ్వకూడదు. వారితో చిరునవ్వుతో పలకరించడం అహ్లాదంగా ఆనందంగా వ్యవహరించడం.

అలాగే అతిథి ఒక చోటికి అతిథిగా వెళ్ళి అక్కడే తిష్ఠవేసి కూర్చో కూడదు దాని వల్ల ఇంటి వారు కష్టానికి లోనవుతారు.

పొరుగు వారిహక్కు :

పొరుగు వారంటె ఇదుగుపొరుగున ఉన్న 40 ఇళ్ళవరకు వారి పరిధి. మరియు బజారులో నడిచేటపుడు ప్రయాణంలో సభల్లో కూర్చున్నపుడు తారసపడేవారు కూడ పొరుగువారే. సాదారణ మయిన వస్తు వయినా పొరుగింటికి కానుకగా ఇవ్వాలి నిత్యావసర పదార్థంలో తన పొరుగు వారి వాటాను గుర్తించాలి.

అగత్యపరులు, నిరుపేదల హక్కులు :

ఆకలి గోన్నవారికి, దప్పిగొన్న వాడికి వారి అవసరాలను తీర్చడం చేయవచ్చు అయితే ఆకలిగొన్న వానికి అతడెవరు, కలిగినవాడా, లేనివాడా, సొంతవాడ పరాయివాడ అన్న విచక్షణ లేకుండా అన్నంపెట్టి అతని అవసరాన్ని తీర్చి అతనికి తృప్తి కలిగించాలి యాచకులు నిరుపేదలు వాకిట నిలిచి అర్థించినపుడు వారని వట్టి చేతులతో పంపరాదు ఎంత సాదారణమయిన దయినా సరే ఇచ్చి పంపాలి. లేమికి గురయిన బీదవారు అభిమాన దనులయిన నిరుపేదలనే వెదకి వెదకి సహాయం చెయ్యాలి.

సేవకులు-హక్కులు :

బానిసలు కూడమానవులే అనేకమంది బానిసల్ని ఖరీదు ఇచ్చి కొని వారికి స్వాతంత్ర్యాన్ని ప్రసాదించారో మీ ప్రయోజనార్థం మీకు అప్పగించాడు అయితే వారిని మీలో ఎవరి సేవ కోసం నియమించాడో వారు తాము ఏది తింటె అదే వారికి పెట్టాలి. తాము ఏబట్టలు ధరిస్తారో వారికి అలాంటి బట్టలే ఇవ్వాలి వారి శక్తికి మించినపని భారాన్ని మోపరాదు. ఒక వేళ అతని శక్తికి మించిన పని చెప్పినట్లయితే అందులో అతనికి తోడ్పడడం.

సహప్రయాణికుని హక్కు :

ఒక బృందం తోపాటు కలిసి పని చేసేవ్యక్తి తన తోటి వారిసేవ చేయాలి ఎవరి వద్దయినా అధికంగా ఆహారం ఉంటె వారుదాన్ని ఆహారపు కొరత ఉన్న వారికి ఇవ్వాలి. ఇలాగే ఎన్నో రకాల వస్తువుల్ని అవసరానికి మించిన సరకులను ఇవ్వాలి. అవసరం మేరకు చోటును వాడుకోవడం ఇతరుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని మెలగడం అవసరం.

వ్యాది గ్రస్తుని పరామర్శ :

వ్యాది గ్రస్తుని పరామర్శ అంటె కేవలం రోగిని వద్దకు వెళ్ళి రోగం, చికిత్స గురించి విచారించడం కాదు వాస్తవానికి రోగి. బీదవాడయితే అతనికి మందు, అవసరమైనవి తెచ్చి పెట్టాలి. వారివద్ద అధికంగానే కూర్చోవడం మంచిది.

ముస్లీమ్‌లపై ముస్లీమ్‌ల హక్కులు :

మహమ్మద్ ప్రవక్త హజ్‌విడ్కోలు సమయాన ముస్లీమ్‌లను సంబోధిస్తూ ఈ నేలను, ఈ నగరాన్ని ఏవిధంగా పవిత్రమయినదిగా నిర్ణయించానో అదేవిధంగా మీరక్తాన్ని మీదనాన్ని మీ మానాన్ని కూడ పవిత్రమైనదిగా నిర్ణయించాడు నమాజ్ చేయాలని జకాత్ చెల్లించాలని ప్రతిముస్లీం ఎడల సదభిలాష కలిగి ఉండాలి, పరస్పర దయశీలురై అన్యోన్య ప్రేమను రాగాలతో ప్రవర్తించు కునెవారుగా ఉండాలి మరియు సంగరితంగా పటిష్టంగా ఉండాలి ఒకరినొకరు ఆదుకోవాలనీ ఆధారమివ్వాలని సూచించారు ముస్లీం సోదరునిలో ఏమైన బలహీనతలు కానవస్తే నేరుగా అతనితో చెప్పివాటిన దూరం చేయాలి. నీ సోదరుడు జులుంచేసేవాడయినా, జూలుంకు లోనయిన వాడయినా నీవు మాత్రం అతని పక్షం వహించకు అవసరమైతే వారించు ఎదిరించు వెనుక వేసు కొని రావడం సరయిన విదానం కాదు. (జులుం అంటె అదర్మం).

తోటి సోదరుని పట్ల అత్యాచారం చేయకుండా ఉండటం అవసరమున్నప్పుడు ఆదుకోవడం విశ్వాశి ధర్మం ఒక మంచి వ్యక్తి వల్ల ఏదైన పొరపాటు జరిగితే అతన్ని ప్రజల దృష్టిలో కించ పరచడానికి ప్రచారం చేయరాదు దాన్ని కప్పిపుచ్చడానికి ప్రయత్నం చెయ్యాలి దైవా దేశాలను అతిక్రమించే వాని తప్పుల్ని కప్పి పుచ్చకుండా అతన్ని నలుగురిలో నిలబెట్టడమే మనకర్తవ్యం

తాను అనుసరించె సత్కార్యాన్ని తన సోదరునికి కూడ చెప్పాలి. అలాగే తాను రెండు వస్తువుల్లో ఒకదాన్ని ఎన్నుకొన వలసి వచ్చినపుడు నిత్యం తనతోటి మిత్రునికై మంచిదాన్ని వదిలి మరీ ఎన్నుకోవాలి.

ఇద్దరు ముస్లీంలలో మనస్పర్థలు ఏర్పడి నామాట లేకండా పోవడం జరిగిన వారు మూడు రోజులకు మించి ఉండరాదని చివరికి వారిలో ఒకరు 'సలాం' చెయ్యడం లో ముందంజవేయాలి.

మీరు మిమ్మల్ని అనుమానాల నుండి రక్షించు కొండి ఇతరుల గురించి వివరాలు సేకరిస్తు తిరక్కండి అపరాధాలు వెతకటానికి ఇతరుల వెంట పడకండి, పరస్పరంగ, ప్రకోపాలకు తావివ్వకండి పరస్పరం సొదరులుగా మెలగండి

ఒక ముస్లీం పట్ల మరొకరికి ఆరుబాధ్యతలు ఉన్నాయి

1. నీవు ముస్లీం సోదరుడిని కలిస్తే అతనికి సలాం చెయ్యి
2. అతను బోజనానికి ఆహ్వానిస్తే ఆహ్మానాన్ని స్వీకరించు
3. అతను నీ ద్వార ఏదైన మేలును కాంక్షిస్తే దాని అందజెయ్యి
4. అతను తుమ్మి 'అల్‌హమ్దులిల్లాహ్' అంటె నీవుదానికి 'ఎర్‌హముకల్లాహ్' అనిబదులు పలుకు
5. అతను వ్యాది గ్రస్తుడయితే వెళ్ళి పరామర్శించు
6. అతను దివంగతుడయితే అతని జనాజాకు తోడుగా వెళ్ళు

ముస్లీమేతర పౌరుల హక్కులు :

ముస్లీమేతర పౌరునిపై అత్యాచారం చేసినా లేదా అతని హక్కును కాజేసిన, అతని శక్తికిమించిన భారం వేసిన లేదా అతని వస్తువు ఏదైన బలాత్కారంగా దోచుకున్న దైవ న్యాయ స్థానంలో నేను ముస్లీమేతరుని వకీలుగా నిలబడతాను అని మహాప్రవక్త పలికారు.

భూతదయ :

పశువుల ఆకలి దప్పుల్ని తీర్చిన తర్వాతనే వాటిద్వార పని నెరవేర్చు కోవాలి అలాగే జబహ చేయవలసిన ప్రాణుల్ని కూడా చాల సేపటి వరకు భాదపడకుండా ప్రాణం త్వరగా పోయేల జుబహ చేయాలి.

పశు పక్షాదుల్ని ఆహారంకొరకు అవసరం మేరకు వదించడం తప్ప కేవలం కాలక్షేపానికి చంపడాన్ని ఇస్లాం నిషేదిస్తుంది. ఏ పశువు నయినా సరే ఇతర జీవినైన కట్టి పడేసి దాన్ని ఆయుధంతో చిత్రవద చేయడాన్ని మహాప్రవక్త నిషేదించారు, పశువుల ముఖంపై తలపైకొట్టడాన్ని లేదా ముఖాన్ని కాల్చి వాతలు వేయడాన్ని నిషేదించారు. ఎవరయిన ఊరపిచ్చుకనో ఇంక చిన్న చిన్న పిచ్చుకనో నిష్కారణంగా చంపినట్లయితే పాపం.

జంతువుల్ని, పక్షుల్ని పందెం కోసం గోదాలో దింపడాన్ని నిషేదించారు ఇస్లాంలో పశువుల్ని పక్షుల్నీ వాటి మాసం భుజించడం కోసం అయితే అవసరం మేరకు వదించడం వేటాడం దర్మమే కాని, సరదాకోసం వేటాడటం నిషిద్ధం.

దుర్గుణాలు

అహంకారం :

తోటి మానవున్ని హీనంగా చూడటం, మంచి ఆహరం తినడం, కలిగిన మేరకు ఖరీదయిన బట్టలు కట్టు కోవటంలో తప్పులేదు అయితే అది అహంకారానికి దుబారా ఖర్చుకు మార్గం కారాదు.

అత్యాచారం :

ఒకరికి చెందిన హక్కులను వారికి అంద కుండా చెయ్యడం దాని కాజెయ్యడం లేదా ఒకరికి అన్యాయంగా నష్టం కలిగించడం అత్యాచారం

కోపం :

తనకు ఆగ్రహం కలిగినపుడు నిగ్రహం చూపే వాడే వాస్తవానికి పరాక్రమశాలి. నిలబడీ ఉండగా కోపం వస్తె తక్షణం కూర్చోవాలి. ఇంకా కోపం పోకపోతే వెంటనే పరుండాలి. ఎవరు తన నోటిని రక్షించుకుంటాడో అల్లాహ్ అతనిలోటు పాట్లను సరిదిద్దగలడు.

ఇతరుల్ని వెక్కిరించడం :

ఒకరిని అవమాన పరచడానికి, వారి మాదిరిగా అను కరించడం అవహేళన ఉద్దేశ్యంతో వెక్కిరించడం వారిలా నటించిచూపడం నీచమైన కార్యం.

ఇతరుల కష్టాలు చూచి ఆనందించడం :

ఇద్దరు వ్యక్తుల మధ్య మనస్పర్ధలు ఏర్పడినపుడు వారిలో ఒకరికి ఆపదవస్తే రెండవ వ్యక్తి సంబరపడతాడు ఈవైకరి మంచిది కాదు తనవిరోధి అయినా సరే సాధ్యమయినంతవరకు కష్టాల నుండి గట్టెక్కించాలి.

అబద్ధం :

కలలుకనకపోయినా నిద్రలేచి నేను కలలో ఏమేమో చుశానిని కథలల్లుతారు ఇలాచేయడం తన కండ్లతో అబద్ధం పలికించడం అలాగే మొహమాటంగా చెప్పేది అబద్ధం నమ్మక ద్రోహం కూడ అబద్ధం పిల్లలు మారం చేసినపుడు ఓదార్చడానికి ఏమయిన ఇస్తామని, దయ్యం వచ్చిపట్టు కెళ్ళుతుందని భయపెడతారు. ఇవి అబద్ధాలు పరిహాసానికయినా అబద్ధం చెప్పరాదు.

దుర్భాషలాడటం :

మనిషి సత్ప్రవర్తన నోటితో అశ్లీల పదాలు పలికే వాడిని దుర్భాషలాడేవాడని అల్లహ్ అసహించుకుంటాడు వాటిని ప్రచారం చేసేవారు కూడ అపరాదులే

ద్వంద స్వభావం :

ద్వంద్వరుపాలున్న వ్యక్తులు ఉభయులతో నూ కలిసి ఉంటారు వారివారి మాటలకు వంతపాడి అతను అటుపోగానే అతనిగురించి ఉన్నది లేనివీ కల్పించి వల్లించడం మొదలుపెడతారు.

పరోక్ష నింద :

నీవు చెప్పె విషయం అతనిలో ఉన్నదయి తేనే అది పరోక్షనింద అవుతుంది అతనిలో లేని విషయాన్ని నీవు చెప్పినట్లయితే అది అపనింద అవుతుంది, పరోక్షనింద వ్యభిచారం కంటె నీచమైనది.

పక్షపాతం :

దుర్మార్గంలో తన జాతి వారికి తోడుగ నిలువడం, దురభిమానం వైపుకు అహ్వానిస్తాడో వాడే పక్షపాతి

ముఖస్తుతి :

ఒకవ్యక్తి అతిశయ వాక్కులతో పొగడి ఏదైనరాబట్టడమో లేక తమకార్య సిద్ధికై ప్రయత్నించడమో వారి ఉద్దేశ్యమయి ఉంటుంది ఇలాంటి వారిపట్ల జాగ్రత్తగా మెలిగి పొగడ్తల మాయకు లోను కాకుండా ఉండాలి. ఏకారణం వల్లనైన ప్రశంసించడం అనివ్యేమయితే అతన్ని మంచివాడని బావించి ప్రశంసా వాక్కులు పలకాలి.

తప్పుడు సాక్ష్యం :

అబద్ధపు పలుకు న్యాయస్థానంలో అధికారి ముందు పలికినా మరెక్కడయిన పలికిన మహాపాతకమే

అపహాస్యం :

ఎదుటివానిని నొప్పించే ఉద్దేశ్యంతో అతన్ని కించపరిచే ఉద్దేశ్యంతో అతడు నలుగురిలో పరాభవం పొందేలా చేసేదేపరాచికం (అపహస్యం)

తప్పులెన్నడం :

ఎదుటి వాని పట్ల చులకన చేయడానికి తప్పులెన్నడం పాతకం

వదంతుల్ని వ్యాపింప చేయ్యడం :

ఏ మాటనైన తనతో చెప్పిన వాడు అబద్ధమే చెప్పిఉండవచ్చు ఇలాంటి పుకార్లకు పర్యవసానాలు ప్రమాద కరంగా తేలవచ్చు. అందువల్ల అమాటచెప్పిన వ్యక్తిని గురించి ఆమాటను గురించి బాగా విచారించి మరీ ఇతరులకు చెప్పాలి.

చాడీలు :

చాడీలు చెప్పేవాడు పలికేవి కొన్ని మాటలే. అయిన అతడు కొందరి అంతర్యాల్లో విద్వేషాగ్నిని రేపుతాడు, మనసుల్లో మలినాగ్నిని నింపుతాడు. ఒక్కొక్కసారి అతని ఈ చర్యవల్ల సమాజంలోనే అల్లకల్లోలం జనించేప్రమాదం ఉంది. చాడీలు చెప్పడం క్షణికమైన బౌతిక ప్రయోజనం అజాగ్రత్త నిర్లక్ష్య బావం. చాడీలు చెప్పడమేకాదు దానిని వినడం కూడ పాతకమే అలాంటి సంభాషణ జరుగుతున్నప్పుడు దానినివారించడం అవసరం అదిసాధ్యం కాదని బావిస్తే అక్కణుంచి వెళ్ళి పోవడం సమంజసం.

ఈర్ష్య :

మిమ్మల్ని మీరు ఈర్ష్య నుండి రక్షించుకోండి ఎందుకంటె నిప్పుకట్టెల్ని భస్మీపటలిం చేసినట్లె ఈర్ష్య సత్కార్యాల్ని స్వాహాచేస్తుంది. ఈర్ష్యను దూరం చేసుకునేందుకు తనకు ఉన్న దానిలో తృప్తి చెందడం మనిషి అలవరుచుకోవాలి.

చెడుచూపు :

బజారులో నడిచేటప్పుడు ప్రయాణంలోను దృష్టి పరస్త్రీలపై పడటం సహజమే ఆయితే ఆదృష్టిని మల్లించు కోవాలి.

19. హదీస్ వెలుగులు

సద్‌ప్రవర్తన :

నైతికతను మించిన సద్ప్రవర్తన వేరేలేదు అదే సద్గుణం. సద్గుణం అంటె చిరునవ్వుతో పలకరించడం, అవసరమయినచోట దనం ఖర్చు చేయడం ఎవరికి కష్టం కలిగించక పోవడం.

సౌమ్యం హుందాతనం :

సౌమ్యం అంటే అన్నిపనులు నెమ్మదిగా, లక్షణంగా వేగిరి పాటు ఆవేశం ఉద్రేకాలకు లోను కాకుండా చెయ్యడం హుందాతనంతో గౌరవంగా మెలగడం.

పరిశుభ్రత, నిరాడంబరత :

ప్రాపంచిక ఆడంబరాలు, అలంకరణల పట్ల పట్టింపు ఉండదు కాని పరిశుభ్రంగా ఉండాలి స్థితికి తగ్గట్టుతిండిబట్ట కావాలి.

సలాం :

సలాం అన్నది ఒకశుభ కాంక్ష ఒక వేడుకోలు "అస్సలాము అలైకుం" అంటె నీపై దైవశాంతిని శ్రేయాన్ని వర్తింపజేయుగాక అని అర్థం పరిచయంలేని వ్యక్తి కయినా, చిన్నవారికైన సలాం చెయ్యడం మంచిది.

నోటిపైనిఘా :

ఎవరయితె తమ పెదాల మధ్య ఉన్నదాన్ని, ఊరువుల మధ్య ఉన్నదాన్ని కాపాడు కోవాలి. మనిషి తన నోటితో చెపెదేమిటో ఆలోచించి చెప్పాలి అలక్ష్యంగా చాల చిన్నవిగా భావించి చెప్పే అనేక మాటలు తనను నరకానికి చేరవేస్తాయి. చిన్న సత్కార్యానికైన పరుగిడిపోవాలి.

లజ్జ :

దైవం తనకు ప్రసాదించిన అను గ్రహమును మనిషి గమనిస్తాడు, తరువాత ఆ దాతకు కృతజ్ఞతలు తెలుపడంలో తాను చేసిన అశ్రద్ధ గుర్తుకు వస్తుంది అప్పుడు ఆ రెండు తలంపుల మధ్య ఏర్పడే మహాస్థితి నే 'లజ్జ' అని అంటారు. లజ్జ మనిషిని చెడుపనులు చెయ్య రాదని నిరోధిస్తుంది

సహనం, స్థయిర్యం :

ఆపదలు ఎదురైనపుడు సహనంగా స్థయిర్యంగా నిలువ గలుగాలి.

ప్రశ్చాత్తాపం - క్షమార్పణ :

క్షణికో ద్రేకాలకు లోనై మనిషి ఎద్దైన తప్పుచేస్తే వెంటనే జాగు చెయ్యక పశ్చాత్తాపంతో క్షమాబిక్షకై వేడుకోవాలి. ఈవేడుకోలు శ్వాస చెదిరి పోకముందే జరగాలి. మనస్పూర్తిగా అస్తగ్ఫిరుల్లాహ్ అనిదైవం మన్నింపుము అని అర్థం.

సత్కార్యాలు :

సత్కార్యాలు చేసేవారు సర్వాన్ని సాహనాన్ని గురించి పరస్పర అవగాహన కలిగినవారు. ఇస్లాం ధర్మం నైతిక మానవనీయ ఆర్థిక ఆధ్యాత్మిక సామాజిక కుటుంబిక రాజకీయరంగాలకు కూడ అత్యంత ప్రాముఖ్యతనిస్తుంది. ఇస్లాం అంటే సత్యవాక్కు (మంచి మాటలు) పలకడం మంచిని భోదించడం ఆకలి గొన్న వారికి అన్నం పెట్టడం.

విస్వాసం అంటే :

సహనం వహించడం, దానధర్మాలు చేయడం ధర్మం అంటె కేవలం నమాజు, రోజాలే కాదు అసత్యం, అసహనం, కాఠిన్యం, పిరికితనం, దురాశ, దుష్ట బుద్ధి తదితర దుర్గుణాలకు విధిగా దూరంగా ఉండాలి.

20. పద్యమాలికలు

- తల్లి దండ్రుల పయి దయలేని పుత్రుండు
  పుట్టనేమివాడు గిట్టనేమి
  యింట బుట్టి పెరిగి యిల్లలిబంటురా
  విశ్వదాభిరామ వినుర వేమ
- ఓర్పులేని భార్య యున్న ఫలం బేమి?
  బుద్ధిలేని బిడ్డ పుట్టిఏమి?
  సద్గుణంబు లేని చదువది యేలరా!
  విశ్వదాభిరమ వినుర వేమ
- అప్పిచ్చువాడు, వైద్యుడు
  నెప్పుడు నెడతెగక బాఱునేఱును, ద్వీజుడ్రున్
  జోప్పడి యూరనుండుము
  చోప్పడకున్నట్టి యూరు జొరకుము సుమతి.
- ఇమ్ముగ జదువని నోరును
  'అమ్మా' యని పిలిచియన్న మడుగని నోరున్,
  దమ్ముల మబ్బని నోరును
  గుమ్మరి మన్ను ద్రవ్వినట్టి గుంటర సుమతి.

- నవ్వకు మీ సభలోపల
  నవ్వకుమీ తల్లిదండ్రి వాథులతోడన్
  నవ్వకుమ పరసతులతో
  నవ్వకుమ విప్రవరుల నయమిది సుమతి
- కులము లోన నొకడు గణవంతుడుండిన
  కులము వెలమువాని గుణము చేత
  కులములోన నొకడు గుణ హీనుడుండిన
  కులము చెడును వానిగుణము చేత
- చిత్త శుద్ధి గలిగి చేసిన పుణ్యంబు
  కొంచెమైన నదియు కొదువ కాదు
  ఆత్మశుద్ధి లేని యాచారమదియేే
  చిత్త శుద్ధి లేని శివపూజ లేలరా
- అల్ప జాతి వాని కధికార మిచ్చిన
  దొడ్డవారినెల్ల దొలగ జేయు
  అల్పుడైనవాని కధిక భాగ్యము గల్ల
  దొడ్డవారి దిట్ట తోలగట్టు
- కోపమును ఘనత కొంచమై పోవును
  కోపమునను మిగుల గోడు గలుగు
  గోప మడచేనేని గోర్కెలు వీడేరు
  విశ్వదాభి రామ వినుర వేమ
- అన్ని దానములను నన్నదానమె గొప్ప
  కన్నతల్లికంటె ఘనము లేదు
  ఎన్నగురుని కన్న నెక్కుడు లేదయా
  విశ్వదాభి రామ వినురవేమ

- తనకోపమె తన శత్రువు
  తనశాంతమే తనకురక్ష తయచుట్టం బౌ
  తన సంతోషమె స్వర్గము
  తన దు:ఖమె నరకమండ్రు తథ్యము సుమతి.
- తనవారులేని చోటను
  జనమించుక లేని చోట జగడము చోటన్
  అనుమానమయిన చోటును
  మనుజున కట నిలువదగదు మహిలో సుమతి.
- మచ్చు కొక టైన చాలు నీమంచి తనము
  మాట యోచించి మాట్లాడి మమత జూపు
  పరుల పీడించ కెప్పుడు పాపమగును
  లలిత సుగుణ జాల తెలుగుబాల
- విషయ వాసన లన్నియు విడచిపెట్టి
  నేను నాదను బావంబు లెల్ల మరిచి
  బ్రహ్మమెరిగిన వాడే సద్బ్రాహ్మణుండు
  లలిత సుగుణ జాల తెలుగుబాల.
- తల్లి, తండ్రి, గురుడు దైవమ్ములందున
  తల్లి పూజ ముఖ్యమెల్లరకును
  సృష్టి కంతటికిని స్త్రీ ప్రధానము కదా
  కాలికాంబ హంస కాళికాంబ
- హీను డెన్ని విద్య లభ్యసించిన గాని
  ఘనుడుగాడు హీన జనుడెగాని
  విద్య లేనివాడు విద్యాధికుల చెంత
  నుండి నంత పండి తుడుకాడు !

- శుభముల నొందని చదువును
  నభినయమును రాగరసము నందని పాటల్
  గుభ గుభలు లేని కూటమి
  సభమెచ్చని మాట లెల్ల జప్పన సుమతి
- స్త్రీల యెడ వాదు-లాడకు
  బాలురతో జెలిమి చేసి భాషింపకుమి
  మేలైన గుణము విడువకు
  ఏలిన పతి నింద సేయ కెన్నడు సుమతి
- వినదగు నెవ్వరు చెప్పిన
  వినినంతనె వేగపడక వివరింప దగున
  గనికల్ల నిజము దెలిపిన
  మను జుండేపో నీతిపరుడు మహీలో సుమతి
- విద్య నేర్చిన వాని విలువ మెండుగ నుండు
  విద్యలేని వాని! విలువసున్న
  విద్యరాకున్నచో! వింతపశువు గాను
  ఎగతాలి జేసేరు ఎందు జనిన
- భుజ భలం బెంతున్న బుద్ధి బలమే మిన్న
  వేలిముద్రలు బెట్టి ఏమిఫలము
  తననీడలో తాను! తగవులాడే పులికి
  కుందేలు జూపదా, కోప మొకటి
- నిజము లాడారాదు నిందించు జగమెల్ల
  నిజములాడ రాదు నీచుతోను
  నిజమహత్మ కూడి నిజము లాడవలయురా
  విశ్వదాభి రామ వినుర వేమ

- కూలినాలిచేసి గుల్లాము పనిచేసి
  తెచ్చిపెట్ట యాలి మెచ్చ నేర్చు
  ఆలసత్య విభుని వేమూరు తిట్టును
  విశ్వదాభి రామ వినుర వేమ
- శిలను శిల్పముగాను జేయుశిల్పినివే
  విస్మరించగ రాదునీ! విధులనెపుడు
  అవని నెల్లను ఆదర్శ మలరుచుండ
  పరమగురుడవునీవేను పరమపురుష
- ఏ పూర్వ పుణ్యమో! ఎన్ని జన్మల ఫలం
  ఆచార్య నీజన్మ అత్భుతంబు
  ఎవరినోము ఫలమో! ఏదైవ కరుణనో
  ఆచార్య వృత్తిని అనుసరించ
- విష్ణువు బ్రహ్మము! ఈశ్వరండవునీవు
  ముల్లోకముల నేలు! మూర్తినీవు
  జగమున గురువులై! జనులలో పూజలు
  పొందేటి భాగ్యంబు! పొసగనీవే,
- చుట్టములు గాని వారలు
  చుట్టములమ నీకటంచు సొంపుదలర్చన్
  నెట్టుకొని యాశ్రయింతురు
  గట్టిగ ద్రవ్యంబు గలుగ గదరాసుమతి.
- కూరిమిగల దినములలో
  నేరము లెన్నడును గలుగ నేరవుమఱియా
  కూరిమి విరసం బైనను
  నేరములే తోచుండు నిక్కము సుమతి

- ఎప్పుడు దప్పులు వెదకెడు
  నప్పురుమని గొల్లగూడదదిమెట్లన్నన్
  సర్పంబుపడగ నీడను
  గప్పవసించు విధంబుగదరా సుమతి
- పుడమి నుపకారమును జేయపుణ్యమగును
  పరుల పీడించ నెంచుటే పాపమగును
  మంచి చెడ్డలు గమనించి మసలవలము
  లలిత సుగుణ జాల తెలుగుబాల
- అహము పెరిగిన మానవుడంతమొందు
  భక్తి కలిగిన వాడైన ముక్తి పొందు
  వాద భేదంబులన్నియు వదలవలయు
  లలిత సుగుణ జాల తెలుగు బాల
- పొంగి పోవుట గూడదు పొగడువేళ
  పొగరు బోతుతో నెప్పుడు పొత్తు వలదు
  జగడముల కెల్ల మూలము పొగరు సుమ్మి
  లలిత సుగుణ జాల తెలుగుబాల
- ధనము గూడ బెట్టి దానంబు చేయక
  తాను దినక లెస్స దాచుకొనును
  తేనే టీగ కూర్చి తెరువది కియ్యదా
  విశ్వదాభి రామ వినుర వేమ
- మాల వానినేల మహిలోన నిందింప
  ఒడల రక్త మాంస మొకటి గాదే
  వానిలోన వెలుగు వాని కులం బేది
  విశ్వదాభి రామ వినుర వేమ

- భక్తి యున్నచోట బరమేశ్వరుండుండు
  భక్తిలేని చోట పాపముండు
  భక్తికలుగువాడు పరమాత్ముడగునయా
  విశ్వదాభి రామ వినుర వేమ
- జాతి భేదము లెంచుటనీతి గాదు
  కలుగ కూడదు మదిలోన కులము సెగల
  వాదమును మాని సద్గురు భోధనరయు
  లలిత సుగుణ జాల తెలుగు బాల
- గర్భమందున జీవు డానిర్భవించు
  నంతనుండియే చావు వెంటాడు చుండు
  మరణమెప్పుడో దెలియదు మనజులకును
  మసలు చుండుము మంచిగా మహిలోనీవు
- కులకాంతతోడనెప్పుడు
  గలహింపకు వట్టి తప్పుఘటియింపకుమి
  కలకంఠి కంటి కన్నీ
  రొలకిన సిరయింటనుండ నొల్లదు సుమతి
- తల్లి కెదురు కొనుట, తండ్రి కెదురు కొనుట
  అన్న కెదురు కొనుట అరయమూడు
  పాతక ముల నెరిగి వర్తింపగావలె
  విశ్వదాభిరామ వినురవేమ!
- వెర్రివానికైన వేషదారికినైన
  రోగికైన పరమ యోగికైన
  స్త్రీల జూచినపుడు చిత్తంబురంజిల్లు
  విశ్వదాభిరామ వినురవేమ

- ఎఱ్ఱనాడు దాని ఏపార చూచిన
వేకిపుట్టి చాలవెర్రి పట్టు
పల్లుతెరిచి నగిన పట్టు పెన్భూతంబు
విశ్వదాభి రామ వినుర వేమ
- తనకు ప్రాప్తిలేక దాతలివ్వరటంచు
దోషబుద్ధి చేతదూరు టెల్ల
ముక్కవంకర జూచి ముకురంబుదూరుట
విశ్వదాభి రామ వినురవేమ
- చక్కదనములేల సంపత్కరములేల
విద్యలేల, భూమి విరివి యేల
పుత్రపదవి కన్న పుట్టునా పదవులు
విశ్వదాభిరామ వినుర వేమ
- పుత్రోత్సాహము తండ్రికి
పుత్రుడు జన్మించినపుడే పుట్టదుజనులా
పుత్రుని కనుగొని పొగడగ
పుత్రోత్సాహమును తండ్రిపొందుర సుమతి
- పీకము వనములోన విలసిల్ల పలికిన
భంగి ప్రాజ్ఞజనుల పలుకుగులుకు
కాకి కూతబోలు కర్మబద్ధులకూడ
విశ్వదాభి రామ వినురవేమ
- నోటిపుప్పికెల్ల నొప్పిలేకుండగా
ఆకు పోకనున్న మౌషదంబు
పెట్ట కుండె నేని పెనుకోతవేయదా
విశ్వదాభిరామ వినుర వేమ

- తమలము వేయని నోరును
రమనుల చను మొనలమీద రాయని మేనున్
కమలములు లేని కొలనును
హిమధాముడు లేనిరాత్రి హీనములు సుమతి
- తగిన కులజుడైన తన యెత్తు ధనమైన
పరపురుషుని నేలపట్టనెంచు
పరమసాధ్వీచూడ పరుల నంటరుసుమీ
విశ్వదాభి రామ వినుర వేమ
- గుణ హీనజనుని గుణమెంచగనేల
బుద్ధిలేని వాని పూజలేమి
మనసులేని వాని మంత్రంబు లేలయా
విశ్వదాభిరామ వినురవేమ
- తీపిలోన తీపితెలియంగా ప్రాణంబు
ప్రాణ వితతి కన్న పసిడి తీపి
పసిడి కన్నమిగుల పడతి మాటలు తీపి
విశ్వదాభి రామ వినురవేమ
- మంచి రుచుల గోరు మంచి స్త్రీల గోరు
మనుజు డెంత మనసు చూడ
ఇంచుకంత యైన ఏలని విడువడు
విశ్వదాభి రామ వినుర వేమ
- ఉత్తమోత్తముండు తత్వజ్ఞుడిల మీద
మహిమ జూపువాడు మధ్యముండు
వేషధారి యుదర పోషకుండధముండు
విశ్వదాభి రామ వినుర వేమ

- అను కూల్యముగల అంగన కలిగిన
సతికి పతికి పరమ సౌఖ్యమమరు
ప్రాతికూల్యమైన పరిహరింప సుఖంబు
విశ్వదాభి రామ వినుర వేమ
- దేవపూజసేయు దివ్య భోగముకల్గు
తత్వమెరిగెనేని దైవసమానుడే
ఏమిలేని నరున కేగతి తేదురా
విశ్వదాభి రామ వినురవేమ
- శాంతమానసమున చల్లనైశీతల
భాతినున్నవాడు పరమయోగి
అట్టివాడుముక్తి నతి వేగగైకొను
విశ్వదాభి రామ వినురవేమ
- ఎంత శాంతు లయ్యునెంత జితేంద్రియుడయ్యు
గడువివిక్తమయిన చోట
సతులగోష్ఠి జిత్తచలన మొందుదురెందుకు
గామీ శక్తి నోర్వగలరెజనులు
- మనసులోన నున్న మమతలన్నియుగోసి
దృఢము చేసి మనసు తేటపరచి
ఘటము నిల్పువాడు ఘనతర యోగిరా
విశ్వదాభి రామ వినుర వేమ
- అదిమి మనసు నిలిపి ఆనంద కేళిలో
బ్రహ్మయముడుముక్తి బడయగోరు
జివ్హారుచులచేత జీవుండు చెడునయా
విశ్వదాభి రామ వినురవేమ

- అనువుగాని చోట అధికుల మనరాదు
కొంచె ముండు టెల్ల కొదువకాదు
కొండ అద్దమందు కొంచెమై యుండదా
విశ్వదాభిరామ వినురవేమ
- అప్పులేని వాడే అధిక సంపన్నుడు
తప్పులేని వాడు ధరనులేడు
గొప్ప లేని బుద్ధి కొంచమై పోవురా
విశ్వదాభిరామ వినుర వేమ
- ఆలివంక వారలాత్మ బంధువులైరి
తల్లి వంకవారు తగిన పాటి
తండ్రి వంకవారు దాయాదులైరయా
విశ్వదాభిరామ వినుర వేమ
- ఆశకన్న దు:ఖ మతిశయంచిగ లేదు
చూపు నిలువకున్న సుఖము లేదు
మనసు నిలువకున్న మరియుక్తి లేదయా
విశ్వదాభిరామ వినుర వేమ
- ఇంటిలోని ధనము నీదినాది యనుచు
మంటిలోన దాచుమంకు జీవి
కొండబోరు వెంట గుల్లికాసైనను
విశ్వదాభిరామ వినుర వేమ
- ఇరుకు వచ్చు వేళ ఈశ్వరు నెంతురో
కరుణ గనునె వట్టి గాసి గాక
సుఖము వచ్చు వేళ చూడంగ వోల్లరు
విశ్వదాభి రామ వినుర వేమ

- ఇల్లు నాలి విడిచి ఇనుపకచ్చులుగట
పంటకంబునీటి వాంఛలుడిగి
ఒంటి నున్న యంత ఒదవునా తత్వంబు
విశ్వదాభిరామ వినుర వేమ

- ఎద్దుకైన గాని యేడాది తెలిపిన
మాట తెలసి నడచు మర్మ మెరిగి
మొప్పె తెలియలేడు ముప్పదేండ్లకు నైన
విశ్వదాభిరామ వినురవేమ

- ఏమిగొంచు వచ్చె ఏమి తాగొని పోవు
పుట్టు వేళనరుడు గిట్టువేళ
ధనము లెచటి కేగు తానేగునెచటికి
విశ్వదాభిరామ వినుర వేమ

- కుక్క గోవుగా కుందేలు పులిగాడు
దోమ గజముగాదు దొడ్డరైన
తోభి దాతగాడు లోకంబులోపల
విశ్వదాభిరామ వినుర వేమ

- కులము హెచ్చుతగ్గు గొడవలుపనిలేదు
సాను జాతమయ్యోసకల కులము
హెచ్చు తగ్గుమాట లెట్లారుంగగవచ్చు
విశ్వదాభిరామ వినుర వేమ

- చెమటకారునట్లు శ్రమపెట్టి దేహంబు
గడప చేసి కూడు కుడువ వలయు
తల్లిదండ్రి సొమ్ము తాదింట కారాదు
విశ్వదాభిరామ వినుర వేమ

- పందిపిల్ల లీను పదియునైదంటిని
కుంజరంబు ఈను కొదమ నొకటి
ఉత్తముడగు పురుషుడొక్కడు చాలడా
విశ్వదాభిరామ వినుర వేమ

- పట్టు పట్టరాదు పట్టి విడువరాదు
పట్టనేని బిగియ పట్టవలయు
పట్టివిడుట కన్న పడిచచ్చుట మేలు
విశ్వదాభిరామ వినుర వేమ

- పదుగురాడు మాట పాటిమైధరజెల్లు
ఒక్కడాడు మాట ఎక్కదెందు
ఊరకుండు నాని నూరెల్లనోపదు
విశ్వదాభిరామ వినురవేమ

- పనుల వన్నెవేరు పాలేక వర్ణమా
పుష్పజాతి వేరు పూజయొకటి
దర్శనములు వేరు దైవంబు ఒక్కటి
విశ్వదాభిరామ వినుర వేమ

- పిండములను జేసిపితరుల దలపోసి
కాకులకును బెట్టు గాడ్దెలారా
పియ్యదినెడు కాకి పతరు డెట్టాయెరా
విశ్వదాభిరామ వినుర వేమ

- మొదట నాన బెట్టి తుదలేదు పొమ్మన
పరమలోభుడైన పాపులకును
వారియుసురు దాకినగ చెడిపోవురా
విశ్వదాభిరామ వినుర వేమ

- సుగుణవంతురాలు సుదతియై యుండిన
  బుద్ధి మంతులగుచు పుత్రులొప్ప
  స్వర్గమేటి కయ్యసంసార కింకను
  విశ్వదాభిరామ వినుర వేమ
- రాతిబొమ్మకేల రంగైన వలువలు
  గుళ్ళు గోపురములు కుంభములను
  కూడుగుడ్డ తానుగోరునా దైవంబు
  విశ్వదాభిరామ వినుర వేమ
- మొండి వానికేల ముంజేతి కడియాలు
  తొత్తివాని కేల కర్రపండ్లు
  గాడిదలకు నేలగడ్డముల్మీసముల్
  విశ్వదాభిరామ వినుర వేమ
- చేటు వచ్చెనేని చెడనాడు దైవంబు
  మేలు వచ్చెనేని మెచ్చుతన్ను
  చేటుమేలు తలప చేసిన కర్మముల్
  విశ్వదాభిరామ వినుర వేమ
- కులముగలుగు వారు గోత్రంబ గలవారు
  విద్యచేత విర్రవీగువారు
  పసిడి గల్లువాని బానిస కొడుకులు
  విశ్వదాభిరామ వినుర వేమ
- జాతి గౌరవంబు నీతిపై నిలుచును
  నీతి లేకయున్న జాతి చెడును
  నీతి గల్గు జాతి నిజమైన జాతిరా
  వినుము భారతీయ వీరసుతుడా

- ఆ కొన్న కూడె యమృతము
  తాకొందక నిచ్చువాడే దాతధరిత్రిన్
  సోకోర్చువడే మనజుడు
  తేకువగలవాడే వంశతిలకుడు సమతి
- దనము వచ్చును పోవును ధరణి యందు
  నీతి దర్మములు నిలుచును నిజముగాను
  నీతి ధర్మాలు హృదయాన నింపు కొన్న
  సార్ధకంబు మానవ జన్మ భువిని.
- కౌసల్య వరశక్తి గర్భమౌటను కదా
  రాముడు దేవుడై రమణగాంచె
  సీతమహా సాధ్వి వెలగి పెంచుట కదా
  కవలు లవకుశులు ఘనులు అగుట
  జిజియా లలామ వెలగి పెంచుటకదా
  వీరశివాజియు పేరు గాంచే
  పుతిలి బాయి రంజిల్లి, పెంచుటకదా
  గాంధిమహత్ముడై ఘనతగాంచే
  ఈశ్వరాంభ సాధ్య ఎత్తిపెంచుటకదా
  సత్యనారాయణునకు విశ్వఖ్యాతి గలిగే
  ప్రాణికోటి ఈరీతి పరిమళించె
  ఆహరంబును బ్రోచెడి అమ్మకంటె
  ఆధరంబగు వ్యక్తులు యిఅవని గలదే
  అమ్మ ప్రథమాక్షరంబు అద్యక్షరంబు
- చేతులాడంగ శివుని పూజింపడేని
  నోరు గొవ్వంగ హరికీర్తి నుడవడేని
  తల్లిదండ్రులను దైవముగా తలపడేని
  కలుగ నేటికి తల్లుల కడుపు చేటు.

- విద్యనిగూడ గుప్తమగు విత్తము, రూపముపూదు షాళికిన్
విద్యయశస్సు భోగకరి, విద్యగురుండు విదేశ బంధుండున్
విద్యవిశిష్టదైవతము, విద్యకు సాటి దనంబు లేదిలన్,
విద్య నృపాల పూజితము, విద్య నెఋంగనివాడు మర్త్యుడే?
- సాధనంబు లేక సమకూడ దేదియు
బోధ లేని విద్య పొందదెపుడు
పాదుకొల్పి మదిని భావించి చూడరా
విశ్వదాభి రామ వినుర వేమ
గురువు తానయినను హరుని తాజూపును
బ్రహ్మలోక మితడు పాఱజూపు
శిష్యునరసితట్టి చీకటిబాపురా
విశ్వదాభిరామ వినుర వేమ
- మగని కాలమందు మగువ కష్టించిన
సుతుల కాలమందు సుఖము నొందు
గలిమి లేమి రెండు గల వెంతవారికి
విశ్వదాభిరామ వినుర వేమ
- ఇచ్చునదెవిద్య రణమున
జోచ్చునదేమగతనంబు సుకవీశ్వరులున్
మెచ్చునదే నేర్పు వాదుకు వచ్చునదే కీడు
వసుదను సుమతి
- తనువు ఎవరి సొమ్ము తనదని పోషించ
ధనము ఎవరి సొమ్ము దాచుకొనగా
ప్రాణమెవరి సొమ్ము పాయకుండగ నిల్వ
విశ్వదాభిరామ వినుర వేమ

21. ఆయుర్వేద మూలికలు

పసుపు-చిట్కాలు

- తాజా పసుపు కొమ్మ రసం కొద్దిగా కడుపులోకి తీసుకుంటె ప్రేగుల్లోని క్రిములు నశిస్తాయి.
- 10 గ్రాముల పసుపు 50 గ్రాముల పెరుగులో కలిపి ఆ మిశ్రమాన్ని రోజుకు రెండు సార్లు తీసుకుంటే కామెర్లు తగ్గుతాయి.
- కొద్దిగా నీళ్ళను తీసికొని వేడి చేయాలి వాటిలో పసుసు ఉప్పు కొద్దిగా వేసి పుక్కిలిస్తె ట్రాన్సిల్స్ తగ్గిపోతాయి.
- రెండు టీస్పూన్ల ఇంగువ, కొంచెం పసుసు ఒక కాగితంలో తీసికొని బాగా కలపండి తర్వాత ఆమిశ్రమంతోనే కాగితాన్ని చుట్ట చుట్టి కాల్చండి తద్వార వెలు వడీ పొగమై గ్రేయిన్ తలనొప్పిని తగ్గిస్తుంది, అస్మాను తగ్గిస్తుంది.
- పసుపులో కొద్దిగా నీళ్ళు కలిపి పేస్టలా చేసి ఆపేస్టులో కొద్దిగా నిమ్మ ఆకుల పసరు కలిపి పట్టిస్తే గజ్జి తామర లాంటి చర్మ వ్యాదులు తగ్గుతాయి.
- ఉల్లిపాయను కచ్చా పచ్చాగా నూరి అందులో ఓటీ స్పూన్ పసుపు వేసి వేడి చేసి పట్టీలావేస్తే వాపుతగ్గుతుంది.
- పసుపులో కొద్దిగా నెయ్యి వేసి తీసుకేంటే దగ్గునుంచి విముక్తి దొరుకుతుంది.
- పాలలో కొద్దిగా పంచదార చిటికెడు పసుపు వేసి మరగించి పుచ్చుకుంటె జలుబు ఉపశమిస్తుంది
- నెలసరి అయిన నాలుగవ రోజు కొంచెం పసుపు ముద్ద నోట్లో వేసుకోని నీరు తాగితే బహిష్టదోషాలు పోయి గర్భాశయం శుభ్రపడి ఆరోగ్యంగా ఉంటుంది.
- వేపాకు, పసుపు నూరి ఆటలమ్మ వచ్చిన పొక్కులకు రాస్తే మచ్చలుండవు
- తెలుకుట్టిన చోట పసుసు పొగ వేస్తె విషం హరిస్తుంది.
- సుద్ధకట్టు : ఒక చంచా పసుపు నీళ్ళతో కలిపి ముద్దగా చేసి నోటిలో వేసుకొని మింగినీళ్ళు త్రాగవలయును ఈవిదముగా ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ఆహరమునకు ముందుగా పుచ్చుకొనినచో 20 రోజులలో పూర్తిగా నయమగును.

గడ్డలు-జట్టలు :

పసుపు ఒక చంచా దానిలో నాల్గవ వంతు సున్నం కాక రాకు పసరుపోసి మెత్తగా నూరి గడ్డలపై జట్టలపై కట్టినచో తగ్గిపోవును కాకరాకు దొరకనిచో నిమ్మకాయ రసము వేసి నూరి ఉపయోగించుకొన వలయును.

జలుబు-తలనొప్పి :

వేడి నీళ్ళు ఒక గిన్నెలో బాగుగా మరిగించి అందులో పసుపును కొంచెం వేసి బాగుగా తిప్పి ఆవిరి వచ్చినపుడు గిన్నెను క్రింద ఉండే ఆవిరినీ ముఖమునకు పట్టినచో జలుబు-తలనొప్పి తగ్గిపోవును లేదా ఇంకొక విదముగా మండుచున్న మంచి నిప్పులను గంటెలోనికి తీసికొని ఆ గంటెను నేలపై నుంచి నిప్పులపై 2 లేక 3 చిటికెలు పసుపును నిప్పులపై వేసి పొగవచ్చు నపుడు దానిని పీలుస్తు శరీరంపై ముసుగు దరించ వలయును ఈ విదంగా ఉదయం సాయంత్రం చేసినచో జలుబు తలనొప్పి తగ్గును.

పచ్చ పసిరికలకు :

నమిలి చెక్క తెచ్చి దంచి దాని రసం తీసి మజ్జిగలో కలిపి తాపాలి పత్యం టమాట మిరుపపొడి మజ్జిగలో కలిపితినాలి.

ఖాళీ కడుపు తోనిమ్మరసం :

గ్లాసు గోరువెచ్చని నీళ్ళలో ఒక నిమ్మ చెక్క పిండుకొని తాగాలి. కనీసం గంటగ్యాప్ తర్వాత బ్రేక్‌ఫాస్టు చెయ్యాలి.

నిమ్మ నీరు తాగడం వల్ల ప్రయోజనాలు :

- కాలేయం శుభ్రపడుతుంది.
- నోటిలో లాలజలం బాగ ఊరుతుంది.
- మలబద్దకం తగ్గుతుంది. ఆహారం సులభంగా జీర్ణమవుతుంది.
- మెదడు, నాడి వ్యవస్థ, మానసిక ఆందోళన ఒత్తిడి మందకొడితనం, మతిమరుపు పోతుంది.
- రక్తపోటు అదుపులో ఉంటుంది, రికెట్స్ వ్యాది రాదు

- రోగనిరోధక శక్తి పెరిగి హరీర వ్యాదులను ఎదుర్కోంటుంది.
- శరీరంలో కష్టాన్ని తగ్గిస్తుంది.
- కీళ్ళనొప్పులు, గోట్సు తగ్గిస్తుంది.

రోగ నిరోధక శక్తిని పెంచుకోవడం :

మన శరీరంలో రోజు జరిగే జీవక్రియలలో విషాలు చేరుతూ ఉంటాయి. ఇవి నిరోదించు కోవడానికి మనం రోగ నిరోదక వ్యవస్థను మెరుగు పరచు కోవడానికి ఈ క్రింది విధముగా చేయండి.

1. నిద్ర లేవగానే ఒక కప్పు వేడినీటిలో ఒక నిమ్మకాయ పిండి, అల్లం రసాన్ని కలుపు కొని తాగండి
2. యోగా చేయండి యోగా చేయలేని వారు గాఢలగాశ్వాశ తీసుకొండి.
3. మసాజ్ చేయండి స్నానం చేయండి.
4. నిద్ర లేవగానే తీసికొనె ఆహారం నూనెపదార్థాలు ఎక్కువగా ఉన్న ఆహారం తీసు కోకండి, రాత్రి భోజనం మాత్రం నూనె పదార్థాలు లేకుండా చూసుకొండి వేయించిన పదార్థాల కంటె ఉడికించిన పదార్థాలు ఉండేలా చూసుకోండి కూరగాయలు ఎక్కువగా ఉండే ఆహారం తీసుకొండి మాంసాహారం తో పాటు ఆకు కూరలు ఎక్కువగా తీసుకొండి
5. మీరు రోజులో ఎక్కువగా నీళ్ళు తాగండి వెన్న నెయ్యి వాడకం పూర్తిగా తగ్గించండి పండ్ల రసాలకు బదులు తాజా పండ్లను తినండి.

ఆయువు పెరగాలంటే :

సాయంకాలపు ఎండ ఒంటికి చాల మంచిది హోమాలు చేస్తున్నప్పుడు దాని నుంచి వచ్చెపొగ ఒంటికి మంచిది స్వచ్ఛమైన నీటినే తాగాలి. రాత్రిపూట పెరుగు అన్నం బదులు పాలన్నం తింటె మంచిది రాత్రి పడుకునే ముందు గ్లాసుడుపాలు తాగాలి. పొద్దుట లేస్తూనే రాగి చెంబుడు నీరు తాగాలి భోజనం చివర కంచం నిండా మజ్జిగ పోసుకొని తాగాలి. రాత్రి తగినంత నిద్రపోవాలి ప్రాణభూమం, ద్యానం చేయాలి నీతిమంతులుగా శీలాన్ని రక్షించుకుంటు జీవిస్తే ప్రతి ఒక్కరు తప్పకుండ పూర్ణాయుష్కులవుతారు.

బాలింతకు పాలు పడాలంటే :

తల్లిపాలు శిశువులో రోగనిరోదక శక్తి చాల పటిష్టమవుతుంది ఒక సంత్సరం వయసు వచ్చే వరకు శిశువుకు తల్లిపాలు ఇవ్వాలి దీని వల్ల బిడ్డకు నిత్యవిరోచనం సాఫ్‌గా అవుతుంది ఆరవనెలలో అన్నం తినిపించాలి. ఫలరసాలను కూడ ప్రారంబించాలి తల్లి మరిగించి చల్లార్చిన నీరు. తాగాలి, రోజు రెండు లీటర్ల పాలు తాగాలి ఉల్లిపాయ, వెల్లుల్లి బెల్లం నువ్వులనూనె, నువ్వులు, తెలగపిండి, బొప్పాయి, కాయకూరలు, తాజా ఫలాలు మంచివి రాత్రిపూట చక్కని నిద్ర ఉండాలి. ఎల్లప్పుడు సంతోషంగా ఉల్లాసంగా ఉండాలి చింత, శోకం, భయం, నిరాశ వంటి మానసిక ఉ ద్వేగాలు ఉండరాదు.

సెక్స్-ఆరోగ్యప్రయోజనాలు :

- సెక్స్‌లో పాల్గొనె వారికి ప్రోస్టెటి గ్రంధి ఆరోగ్యంగా ఉంటుంది.
- సెక్స్‌లో సమయంలో గుండె స్పందన 135-150 చేరుతాయి ఇలా సెక్స్‌తో స్పందన పెరగడం వల్ల గుండె పోటురాదు
- సెక్స్ వ్యాయామానికి మరో ప్రత్యామ్నాయంగా చెప్పవచ్చు-వారానికి కనీసం మూడుసార్లు సెక్స్‌లో పాల్గోనడం వల్ల ఏడాదికి దాదాపు 120 కిలో మీటర్లు పరుగెత్తడంతో సమానం.
- సెక్స్ సమయంలో ప్రతికణానికి ఆక్సిజన్ సరఫరా పెరుగుతుంది దాంతో ప్రతి కణమంత చురుగ్గా ఉంటుంది.
- సెక్స్ వల్ల తలనోప్పి, కీళ్ళనోప్పులు తగ్గుతాయి.
- ఆరోగ్యకరమైన సెక్స్ తర్వాత తృప్తి ఒత్తిడిని తగ్గిస్తుంది. మనసు ఎంతో ప్రశాంతత చేకూరుతుంది
- సెక్స్ వల్ల దంపతుల మధ్య ప్రేమానురాగాలు పెరుగుతాయి మరిన్ని సార్లు సెక్స్‌లో పాల్గోనేలా ప్రేరేపిస్తుంది.
- సెక్స్ వల్ల మహిళల్లో స్రవించే చాలరకాల హార్మోన్ల మధ్యమంచి సమతోల్యత సాధ్యమవుతుంది.

- సెక్స్ పరంగా పురుషుల్లో సెక్స్ కోరికలు పెరగడం వల్ల కండరాలు ఎముకలు దృఢత్వానికి దోహదం చేస్తాయి.

ఆకలి కలిగించుటకు :

- పుదీన రసము ఒక భాగము నిమ్మ పండ్ల రసము 3 భాగములు కలిపి 1 భాగము చక్కెరకలిపి సేవించిన ఆకలి కలిగించును
- మధ్యము సేవించిన మత్తు తీరుటకు ముల్లంగి రసముతో పటికారుపు పొడి కలిపి ఇచ్చినను తీరును.
- సామాన్యపు కుక్క కాటుకు నూనె బెల్లం, జిల్లెడుపాలు, కలియ నూరి కరిచిన చోట వేయవలెను
- చెవుడుకు మారెడు పండు, ఆవు పంచికములో నూరి కొంచెం నీళ్ళు మేకపాలు కాచి చెవిలో వేసిన చెవుడు నివారణమగును.
- చెవిపోట్లకు గవ్వను కాల్చి పొడి చేసి కొంచెం చెవిలో వేసి నిమ్మపండ్ల రసము పోసిన పోట్లు మానును.
- చిన్నపిల్లల కామెర్లకు దాల్చిని చెక్క లవంగాలు ఏలకులు ఇవి సమంగా గ్రహించి చూర్ణం చేసిపూటకు రెండుసార్లు తేనెలో ఇచ్చిన 5 దినములలో నివర్తమగును
- రక్తపుష్టికి కుంకుమ పువ్వును తేనేలో కలిపి మండలము దినము సేవించిన రక్తపుష్టి కలుగును
- ఆనెలకు మందు యాంత్రిం కూడ్ 30 ఆరువారాల పాటు వారానికొక రోజు
- మూర్చలకు కుంకుడు కాయ నావింటాకు కలిపినూరి ఆరసము చెవిలోను ముక్కులోను పిండి లోపలికి కూడ ఇచ్చిన మూర్ఛవిడిపోవును.
- మచ్చలు పుండ్లు మానుటకు చిట్టి ఆమదముగింజలు వేయించి తులసి ఆకురసము తో నూరి రాచేది శెనాకు పాదపత్రి అకు ఈ పండ్లు సమం యాలకులు, ఇవినూరి నీటిలో నియవెలను

22. జానపద మాలికలు

- ఆకాసన బొమ్మేటి కాకమ్మ
  కాకి గీకమ్మ నాకింత ఆకమ్మా
  ఆకైతె దొరికెనోయి చిన్నవాడ నీకు
  సున్న మేడ దెత్తునోయి సిన్నవాడ
  నెలకొక్కసారి పున్నమమ్మ
  పున్నం గిన్నమమ్మ నాకింత సున్నమమ్మ
  సున్నమైతె దొర్కెగాని చిన్నవాడ
  నీకు కాసేడ దెత్తునోయి చిన్నవాడ
  నల్లమట్టి గుంతల్ల నానమ్మా
  నాను గినమ్మ నాకింత సున్నవమ్మ

- అరటి యాకు_వోలే మేం బెంచీనాము
  అత్తగారి చేతుల్లా పెట్టే యాల్లాయె
  మొగిలీయా పూవోలెమెం బెంచీనాము
  మోగని చేతుల్లాను పెట్టె యాల్లాయే

- అంతా మంచిదే కాని
  అంతాసరే కాని
  కోప్పు నిండాపూలు
  ఎక్కడి వెబామా
  ఎక్కడి వెలేమా!
  కారాడనికి నేనూ
  కట్టెల కనిపోతే
  గాలాచ్చి దూలోచ్చి

గంపంత మొగులమె
కొమ్మనున్న పూలు
కొప్పెక్కె మొగడా
నాతోడు మొగడా!
అంతమంచిదె కాని
అంతసరే కాని
చెంపమీద గాటు
యెక్కడిదె భామా
యెక్కదదె లేమా!
కొమటోల్లాయింటీకి
కొబెర కనిపోతే
తక్కెట్ల బాటొచ్చి
తగిలింది మొగడా
నాతోడు మొగడా
అంతనుంచిదెకాని
అంతసరి కాని
గంప కిందున్నోడు
యెవ్వాడే భామా
యెవ్వాడే లేమా !
పొరుగింటి పొరగాడు
పెట్టను బట్టోచ్చి

కొళ్ళా గంపాకింద

కూ కుండెమొగడా

నాతేడు మొగడా!

- ఆకాశ మందునా ఉయ్యాలో

అల్లెను మేఘములు ఉయ్యాలో

మేఘాల నడుమ ఉయ్యాలో

మేలైన కాంతిలో ఉయ్యాలో

అందున గౌరమ్మ ఉయ్యాలో

ఆనంద మొప్పగా ఉయ్యాలో

కంటికి నింపుగా ఉయ్యాలో

కనిపించు చుండెను ఉయ్యాలో

గౌరమ్మ వెనుకను ఉయ్యాలో

గౌరీశ్వరుండు ఉయ్యాలో

పులితోలును గట్టి ఉయ్యాలో

పూనిక తో సీపట్టి ఉయ్యాలో

కొండ జంగమయ్య ఉయ్యాలో "ఆకాశ"

- ఏమిసేతు ఏమిసేతరో

నేనేమి సేతూ

అట్లనన్న సావు రాదర్రో

నేనేమి సేతూ "ఏమిసేతు"

కోమటోళ్లాయింటికోదూనా

నేనేమి సేతూ

కొబ్బెరా బెల్లము దెత్తూనా

నేనేమి సేతూ

రోట్లేసి దంచుకుందునా

నేనేమి సేతూ

మూడుముద్దలు కట్టుకుందునా "ఏమిసేతు"

ఈ సమానిమింగి సూతూనా

నేనేమి సేతూ

అట్లనన్న సావురాదర్రో

నేనేమి సేతూ

ఏమిసేతు ఏమి సేతర్రో

నేనేమి సేతూ

అట్లనన్న సావురాదర్రో

నేనేమి సేతూ

కుమ్మరోల్లా యింటి కోదునా

నేనేమి సేతూ

మొర్రి పల్లెం తెచ్చుకుందునా

నేనేమి సేతూ

దాన్నిండా నీల్లు పోతునా

నేనేమి సేతూ

బాయాని దుంకిసూతునా

నేనేమి సేతూ

అట్లనన్నా సావురాదర్రో

నేనేమి సేతూ "ఏమిసేతు"

- ఉంగురాల జుట్టు ఈద హాళి

చెమ్మకేళిర హాళి

రంగు పోసి పోతాను హాళి

చెమ్మకేళిర హాళి

బొంచురాల బండ్లా మీద హాళి

చెమ్మ కేళిర హాళి

ఉంగురాల కురులు గప్పె హాళి

చెమ్మకేళిర హాళి

ఉంగురాల కురుల మీద హాళి

చెమ్మకేళిర హాళి

రంగుబోసి పోతాను హాళి

చెమ్మకేళిర హాళి

- రారనాయింటికి

ఒంటిగనిదుర

రాదురా రా కంటికి

వస్తె నేమి వస్తనాను

రాకుంటె రానాను

కల్లనిజము రెండు జెప్పితే

నిమ్మలంగా నిద్రపోతా

రా రా నాయింటికి "రా రా నాయింటికి"

నల్ల నల్లా గుండనాని

ఒల్ల దేమోనీమనసు

నల్ల ర్యాగడి దున్ని సూడ

తెల్ల జొన్నలు పండవేమో!

పొట్టిది పొట్టి దాని

పొంగదేమోని మనసూ

పొట్టి దాని గట్టితనము

పట్టెమంచం మెక్కి సూడు

రా రా నాయింటికి

- కల్లుముంతా కన్నమ్మ నిన్ను

మరువజాలనే తల్లి "కల్లుముంతా"

కల్లు కొయ్యేటపుడు మనం

కలిసి పోతిమీ

తిరిగి వచ్చెటపుడు మనం

కాలెపడ్తిమీ "కల్లుముంతా"

సేసుకున్నా పెండ్లాన్ని

సీకుల కమ్మితి

కాల్యకింది ఎకురం భూమి

కల్లు కమ్మితి "కల్లుముంతా"

ఉడుకుడుకూ పకోడీలు

ఉడుకు తున్నాయా
అండ్ల యేసిన పప్పు గడ్డ
లెగురుతున్నాయా "కల్లుముంతా"

- పన్నెండు పరగణాలు వానదేవుడా
పంటల్లి పండాలి వానదేవుడా
పన్నెండు దాన్యాలు వానదేవుడా
పంట చేలుపండాలి వానదేవుడా
మాకడుపు నిండాలి వానదేవుడా
పేద సాదబతకాలి వానదేవుడా
కూలినాలి దొరకాలి వానదేవుడా
పారిపోయిన మాబావ వానదేవుడా
పరుగెత్తుక రావాలి వానదేవుడా
ఊరెళ్ళిన మాబావ వానదేవుడా
ఉరుకురికి రావాలి వానదేవుడా
తల్లిలేని పిల్లలు వానదేవుడా
తల్లడిల్లుతున్నారు వానదేవుడా
చెటంతమబ్బుపట్టి వానదేవుడా
చెరువంత నిండాలి వానదేవుడా
తూరుపున మొయివేసి వానదేవుడా
తుళ్ళి తుళ్ళి కురువాలి వానదేవుడా
వానాలుకురు వాలి వానదేవుడా
వరిచేలు పండాలి వానదేవుడా
అక్కలపెళ్ళిళ్ళు వానదేవుడా
చక్కంగ చేస్తాము వానదేవుడా

కురువాలి కురువాలి వానదేవుడా
కుంభవృష్టి కురువాలి వానదేవుడా
ఇంటింటికి బియ్యం వానదేవుడా
దేశమంత దొరకాలి వానదేవుడా

- సందె వేళ సుక్క ఓ చందమామ
తల్లిగావలెమాకు ఓ చందమామ
చల్లని సెందురుడు ఓ చందమామ
తండ్రిగావలె మాకు ఓ చందమామ
ఆదినారాయణుడు ఓ చందమామ
అన్నగా వలె మాకు ఓ చందమామ
వర పుత్రి జానకి ఓ చందమామ
వదిన గావలె మాకు ఓ చందమామ
దక్షిణపు సుక్క ఓ చందమామ
అక్కగావలె మాకు ఓ చందమామ
బంగారి సూర్యుడు ఓ చందమామ
బావగావలె మాకు ఓ చందమామ
మాపటీలి సుక్క ఓ చందమామ
మరిదిగావలె మాకు ఓ చందమామ
పల్లెల్ల శ్రీలక్ష్మి ఓ చందమామ
పల్లెగావలె మాకు ఓ చందమామ

- పుంగిరి పూత-గైకోనాత
పుంగిరి పుంగిరి పుల్లక్కా రాయికంటి ఎల్లక్కా

పుంగిరి పుంగిరి మల్లన్న రాగిచెట్టు రంగన్నా

తప్పుడు తప్పుడు తాలాలు

తంగెడు చెట్టుకు దూలాలు

బిర్యాని బియ్యం-కల్వకుర్తిదయ్యం

చెట్టు కొట్టంగ-పాలు కారంగ

గూట్లముక్కు పుల్ల -పెట్టు కొశెల్లా

23. సామెతలు

- ఉంటె ఉగాది, లేకుంటే ఏకాశి
- ఉంటె ఉట్లపండుగ లేకుంటె లోట్ల పండుగ
- కులం బోయినా సుఖమైనా దక్కాలి
- పగటి మాటలు పనికి చేటు - రాత్రిమాటలు నిదుర చేటు
- మందిన్నముకొని మనుంబోతే-మల్లోచ్చెటల్లకు ఇల్లాగ మయితది
- కలిసొచ్చె కాలానికి-నడిసొచ్చె పిల్లలు పుడ్తరు
- తంతె బూరెల బుట్ల పడ్డాడు
- తిరిగి ఆడది, తిరగక మొగోడు చెడ్డరంటా
- చేసిన పాపం గోశిల పెట్కోని-కాశికొయినా తీరదు
- ఈతకట్టె ఇంగలం ఇంటికి రాదు-ఈడుదోని పెండ్లం చేతికిరాదు
- కలుపు తీయని మడి-దేవుడులేని గుడి
- కడుపులో కత్తెర్లు-నోట్ల చక్కెర్లు
- నమ్మినాన బోస్తే-పుచ్చి బుర్రలైనట్లు
- లక్షా భక్ష్యాలు తినేటోనికి ఒక భక్ష్యంలక్ష్యామా

"వంశ వృక్షం"

కీ॥ శే॥ శ్రీ మగ్దూం అలి	తాతగారు (ఉరుకొండపేట)
కీ॥ శే॥ శ్రీమతి ఖాజాబి	నాయినమ్మ గారు (నసర్లబాద్)
కీ॥ శే॥ శ్రీ అబ్దుల్ శకుర్	ఉపాధ్యాయులు (పోల్కంపల్లి) జన్మతేది 10-7-1916 తండ్రి గారు
కీ॥ శే॥ శ్రీమతి సలిమాబి	తల్లిగారు గ్రామం కావేరమ్మ పేట (జడ్చర్ల)
శ్రీమతి జహంగీర్ బి.	అక్కగారు (ఉరుకొండ పేట)
శ్రీమతి పుతిలిబేగం	అక్కగారు (బోయిన్ పల్లి)
శ్రీ అబ్దుల్ కరీం	ఉపాధ్యాయుడు - కల్వకుర్తి
శ్రీ మహమ్మద్ యుసుఫ్	పోలీస్ - హైద్రాబాద్
శ్రీ మగ్దూం అలి	పోలిస్ ఎస్-ఐ - హైద్రాబాద్
శ్రీమతి రాబియాబేగం	సోదరి - కల్వకుర్తి
శ్రీమతి జాహేదాబేగం	సోదరి - వెల్దండ
శ్రీ అబ్దుల్ రజ్జాక్	సోదరుడు పోలీస్.- హైద్రాబాద్

గ్రామం పోల్కంపల్లి దుర్గమాత గుడికి పడమర ప్రక్కన ఇల్లు ఉంది. మండలం వంగూర్ జిల్లా మహబూబ్‌నగర్

శ్రీ అబ్దుల్ కరీం గారి సంతానం పుట్టిన తేది 20-06-1954

శ్రీమతి. దౌలత్‌బి	భార్య (కొండారెడ్డి పల్లి)
శ్రీమతి సాజిదా బేగం	కూతురు భర్త వాజిద్ మొహియోద్దీన్ వనపర్తి
శ్రీమతి ఆయెషబేగం	కూతురు భర్త నసీర్ అహ్మద్ లింగసానిపల్లి
అబ్దుల్ హమీద్ సమర్‌ఖంధీ కుమారుడు	
ఖుతీజ బేగం	కూతురు.